# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

మే - 2015

సంపుటి- 41 సంచిక : 05



**సంపాదక వర్గం**

కె.జోజయ్య, ప్రధాన సంపాదకులు
పి.బాబురెడ్డి
ఐ.వెంకటేశ్వరరావు
సిహెచ్.సుభాష్‌చంద్రబోస్
ఎన్.కుమార్ రాజా
టిఎస్‌ఎల్‌ఎన్ మల్లేశ్వరరావు
సిహెచ్.శ్రీహరి


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| ప్రశ్నించలేని తత్వం - ప్రజాస్వామ్యానికి... | -05 |
| ఏది మంచి బడి | -07 |
| కామన్ స్కూల్ విధానం ముఖ్యం | -09 |
| ఉద్యోగ నియామక ప్రక్రియ ..... | -11 |
| సైన్స్ ఎదుర్కొంటున్న సవాళ్ళు | -13 |
| ఏదీ "రక్షణ" | -15 |
| నవ్యాంధ్ర నిర్మాణంలో ప్రభుత్వరంగ.... | -16 |
| రివైజ్డ్ పే స్కేల్స్-2015 | -17 |
| విద్యారంగ తాజా పరిణామాలు | -18 |
| ఏవిఎస్ వర్ధంతి సభలు | -20 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -23 |
| ప్రశ్నోత్తరాలు | -19 |
| ఉద్యమ వార్తలు | |
| నిరసనలు - ధర్నాలు | -25 |
| సదస్సులు - సమావేశాలు | -28 |
| అంబేద్కర్ జయంతి ఉత్సవాలు | -32 |
| ఫ్యాప్టో నిరసనలు - ధర్నాలు | -34 |
| రాము సూర్యారావు అభినందన సభ | -36 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -38 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1000-00 |
| 5 సం॥ చందా | : | ₹ 550-00 |
| సం॥ చందా | : | ₹ 120-00 |
| విడిప్రతి | : | ₹ 10-00 |

SBI Online
A/c No. 30206957939



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2573763

Website : www.aputf.org.

E-mail:ikyopadhyaya1975@gmail.com


# ఊరంతా ఒకదారి...

చదువు కోసం, మంచి చదువుకోసం ఇప్పుడిప్పుడే మన అధోజగత్సహోదరులు తపన పడుతున్న వేళ ప్రభుత్వాలు ఏంచెయ్యాలి? దీన్నొక మహత్తర మానవ పెట్టుబడుల అవకాశంగా భావించి, వారి జ్ఞాన దాహార్తిని తీర్చేందుకు పెద్దఎత్తున నిధులిచ్చి, అధునాతన విద్యా ద్వారాలు వారికోసం తెరవాలి.

గత పదేళ్ళలో అరకొరగానైనా అందిన కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులతో అంతోఇంతో నిలదొక్కుకొంటున్న రాష్ట్రాల విద్యావ్యవస్థల్ని ఇప్పుడేం చెయ్యాలి? మరింత బలోపేతం చేసేందుకు దీర్ఘకాలిక వ్యూహంతో మరిన్ని నిధులివ్వాలి.

పెట్టుబడులకోసం, నైపుణ్యాలకోసం, సాంకేతిక పరిజ్ఞానం కోసం మన పాలకులు తిరుగుతున్న దేశదేశాల నుంచి నేర్చుకోవల్సింది ఏమిటి? ప్రణాళికా బద్ధంగా ప్రభుత్వరంగంలో నాణ్యమైన విద్యనందరికీ అందించి మానవ వనరుల్ని పెంచుకొన్నందు వల్లనే వాటికీ అభివృద్ధి సాధ్యమైందనీ, దాన్ని మనమూ అనుసరించాలని. మన వేదాల్లో పురాణాల్లో సమస్త విజ్ఞానం దాగివుందని తాము జగద్గురువులమనీ డంబాలుపలికే పాలకప్రభుత్వాలకూ వారి వందిమాగధ కుహనా మేధావులకూ ఇప్పుడీ దేశంలో ఎదురౌతున్న సమస్య ఏది అన్పించాలి? కోట్లాదిమంది నిరక్షరకుక్షులూ, నిరర్థక విద్యావంతులూ వున్న మన దేశంలో మంచి విద్యకోసం బలమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్మించుకోలేక పోయామనేది కాదూ!

ధగధగ మెరుపులతో ప్రచార్భాటాలతో సింహాసనమెక్కిన కేంద్ర బిజెపి ప్రభుత్వం మరేంచేసింది? విద్యా బడ్జెట్‌ను రూ.82771 కోట్ల నుంచి రూ.69074 కోట్లకు తగ్గించింది. ప్రణాళికా కేటాయింపుకు 24.68% కోతపెట్టింది. సర్వశిక్షాభియాన్‌కు 22.14%, మధ్యాహ్న భోజనానికి 16.4%, ఆర్‌ఎంఎస్‌ఏకి 28.7%, 'రూసా'కు ఎకాఎకిన 48% వాత పెట్టింది. సర్వశిక్షాభియాన్ కోసం మానవ వనరులశాఖ అడిగిన దాంట్లో సగానికి సగం ఇస్తే గొప్ప అన్పించింది. ఒక ఐఐటికి 7 యేళ్ళలో రూ.2200కోట్లు అవసరమైతే, గతంలో ఇలా వెచ్చిస్తే ఇప్పుడు 1000 కోట్లతో సర్దుకొమ్మంది.

1999-2010 మధ్య ప్రపంచ జిడిపిలో విద్యకు చేసిన కెటాయింపులు 4.5% నుంచి 4.8%లకు పెరిగితే మనం ఇలా "ఊరంతా ఒకదారి ఉలిపికట్టెదో దారి' అన్న చందాన వున్నామన్న మాట.

రాష్ట్రాల పన్నులవాటా 32% నుంచి 42%కి పెంచాము అనేదిగదా కేంద్రం తర్కం. పెంచగా వచ్చిన నిధులు విద్యకే కేటాయిస్తారని, కేంద్రం తగ్గించిన నిధుల్ని రాష్ట్రాలు దీంతో పూడ్చుకొంటాయని ఎవ్వరైనా హామీ ఇవ్వగలరా? మనలాంటి ఆర్థిక సంక్షోభంలో విలవిలాడుతున్న రాష్ట్రమైతే ఈ నిధుల్ని విద్య కోసం వాడుకొంటుందనుకోడంకన్నా పిచ్చి భ్రమ మరొకటి వుంటుందా?

చిన్ని శ్రీలంక సాధించింది మనం సాధించలేమా? కేరళలో 92% విద్యార్థులు సెకండరీ విద్యను పూర్తి చేస్తున్నప్పుడు దేశంలో 8వ తరగతిలోపునే 30% బడి మానెయ్యాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది. ఫిన్లాండ్‌లాంటి దేశం పాఠశాల విద్యలో ప్రపంచాన్ని విస్మయపరుస్తున్నప్పుడు, అడవులూ, కొండల్లోని గిరిజనులకు 90% విద్య త్రిపుర అందించగల్గినప్పుడు మనమెందుకిలా దిగాలుపడుతున్నాం?

టీచర్ల గైర్హాజర్లు, యూనియన్ల గొంతెమ్మ కోర్కెలూ, ప్రభుత్వ బడుల నిర్వహణా తీరు తెన్నులూ ఇవిగాదు అసలు సమస్యలు. అసలు సమస్య మనకు దార్శనికత లేకపోవడం, దృక్పథం లేకపోవడం, పెద్దపెద్ద మాటలు కట్టిపెట్టి చిన్నచిన్న దేశాలనుంచీ రాష్ట్రాలనుంచీ అయినా కేంద్రం కొంచెం నేర్చుకొంటే మంచిది. దీనికి సిద్ధమైతే సాక్షర సమాజం, జ్ఞాన సమాజం అసాధ్యాలేమీగాదు, అసంభవాలు అంతకన్నా ఏమీకావు. ☯

# జాతీయం అంతర్జాతీయం

## "అందరికీ విద్య" లక్ష్య సాధనలో వెనకడుగు - ఐక్యరాజ్య సమితి

సార్వజనీన ప్రాథమిక విద్యా లక్ష్యాన్ని 2015నాటికి సాధించేందుకు అంతర్జాతీయ సమాజం నిర్ణయం చేసినప్పటికీ విద్యారంగానికి కేటాయించే నిధులు మాత్రం గత 10 యేళ్ళలో బాగా తగ్గిపోయాయని "ఎ వరల్డ్ ఎట్ స్కూల్' నివేదిక పేర్కొంది. ఇందులో అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్‌లాంటి దేశాలున్నాయి. ఒక నార్వే మాత్రమే విద్యకు అధిక మొత్తంలో నిధులు కేటాయించే దేశంగా వుంది. స్కూల్‌కు వెళ్ళని పిల్లల సంఖ్య ఎక్కువగా వున్న దేశాలకు ఎక్కువ మొత్తంలో నిధులు అందేలా చూడాల్సిన బాధ్యత అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకు వుందని నివేదిక ప్రముఖంగా ప్రస్తావించింది.

## నాణ్యమైన విద్యకై బెల్జియం ఉపాధ్యాయుల పోరాటం

ప్రపంచీకరణ విధానాల వల్ల పెరిగిన అప్పులభారంతో దిక్కు తోచని స్థితిలో వున్న బెల్జియం విద్యారంగ నిధుల్ని, పాఠశాలల సంఖ్యని తగ్గించపూనుకొంది. ఒక్క ఫ్లెమింగ్ ప్రాంతంలోనే 2800 ప్రాథమిక పాఠశాలల్ని రానున్న సెప్టెంబర్‌లో మూసివేయనున్న నేపథ్యంలో ఉపాధ్యాయులతో బ్రసెల్స్‌లో పెద్ద ర్యాలీ జరిగింది.

## విద్య ప్రజలహక్కు - అంగట్లో సరుకు కాదు
## బ్రిటన్ ఉపాధ్యాయ సంఘాల నిరసన

విద్యారంగాన్ని వ్యాపారీకరణ చేసేందుకు బహుళజాతి ప్రచురణల కంపెనీ పీర్సన్ పిఎల్‌సి చేస్తున్న ప్రయత్నాలపై బ్రిటన్‌లో ఉపాధ్యాయ సంఘాల, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో నిరసన వెల్లు వెత్తింది. "విద్య ఒక హక్కు - అది అంగట్లో అమ్మే సరుకు కాదు", "బాలల విద్యను సొమ్ము చేసుకోవడాన్ని నిలిపివేయండి" అంటూ నినాదాలు చేశారు. ముందు తక్కువ ఫీజులంటూ ప్రైవేట్ విద్యను ప్రోత్సహించి అంతిమంగా కొనుక్కొనే వారికే విద్య అనే తీరులో వ్యవహరిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య మానవులకు, సమాజానికే గాని లాభార్జనకు కాదని నినదించారు.

## కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల పర్మినెంట్‌కై
## దక్షిణాఫ్రికాలో ఆందోళన

అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు విద్యాశాఖ దోపిడీకి గురౌతున్నారని ఏప్రిల్ 2015నాటికి వీరిని పర్మినెంట్ చేయ కుంటే పాఠశాలల పునఃప్రారంభం తరువాత తీవ్ర పోరాటాలుంటాయని సౌతాఫ్రికన్ డెమోక్రటిక్ టీచర్స్ అసోసియేషన్ (ఎస్ఏడిటియు) హెచ్చ రించింది. వీరికి సౌతాఫ్రికన్ ట్రేడ్ యూనియన్ మద్దతు తెలిపింది. మూడు నెలలకంటే ఎక్కువ కాలం తాత్కాలిక ఉద్యోగులుగా కొనసాగించరాదన్న దేశ అధ్యక్షుడి నిర్ణయాన్ని అమలు పర్చాలని డిమాండ్ చేశారు.

## పెన్షన్ వయోపరిమితి పెంపు ప్రతిపాదన విరమించుకోండి

ప్రభుత్వ పెన్షన్ కోసం కనీస వయోపరిమితిని పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రష్యన్ కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. ఆర్థిక సంక్షోభాన్ని సాకుగా చూపి పింఛన్లు వంటి సంక్షేమ పథకాలని కోత పెట్టడం యూరోపియన్ దేశాల్లో సర్వసాధారణమై పోయింది. ఇప్పుడు రష్యాకూడా అదే బాటపట్టింది.

## "సామాజిక ప్రగతి సూచిక"లో అడుగున భారత్

ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుద్ధ్యం, వ్యక్తిగత భద్రత, ఉపాధి అవకాశాలు, స్వేచ్ఛ, పరమత సహనం వంటి అంశాల ఆధారంగా 133 దేశాల్లో నిర్వహించిన సామాజిక సర్వేలో భారత్ 101 స్థానంలో నిలిచింది. బంగ్లాదేశ్, నేపాల్‌కంటే వెనుకబడి వుండడం విషాదకరం. సోషల్ ప్రోగ్రెసివ్ ఇండెక్స్ (ఎస్‌పిఐ) ఇటీవల విడుదల చేసిన ఈ రిపోర్టులో నార్వే ఒకటవ స్థానంలో, అమెరికా 16వ స్థానంలో నిలిచాయి. 2013 నుండి ఎస్‌పిఐ 52 అంశాలపై సర్వే నిర్వహిస్తోంది.

## పిఎఫ్ మొత్తాన్ని షేర్‌మార్కెట్‌కు తరలింపు

బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఇపిఎఫ్ మొత్తాల్ని దారిమళ్ళించే ప్రతిపాదన చేసిన తరువాత ప్రభుత్వం 2015 మార్చి 2న ఒక నోటిఫికేషన్ విడుదలచేస్తూ ఇపిఎఫ్ మొత్తంలో 15% షేర్ మార్కెట్‌కు, 5% రియల్ ఎస్టేట్ సంస్థలకు మళ్ళించనుంది. 2015 ఏప్రిల్ 1 నుండి ఈ దుర్మార్గం అమలౌతుంది. సుమారుగా 6000 కోట్ల మేరకు నిధులు దారిమళ్ళబోతున్నాయి. ప్రావిడెంట్ ఫండ్ పథకం నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఏర్పడింది.

## హర్యానా పాఠ్యపుస్తకాల్లో భగవద్గీత శ్లోకాలు

హర్యానా ప్రభుత్వ విద్యాసలహా మండలి చైర్మన్ దీనానాథ్ భాద్రా ఆ రాష్ట్ర ఎస్‌సిఇఆర్‌టికు పాఠ్య పుస్తకాల్లో భగవద్గీత శ్లోకాలు వుండాలనే సూచన చేశారు. రాబోవు విద్యా సంవత్సరం నుండి వీటిని పొందు పర్చనున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఎటువంటి వ్యతిరేకత లేదని రాష్ట్ర విద్యా మంత్రి రామ్‌బిలాస్ శర్మ ప్రకటించడం విశేషం.

## ప్రభుత్వరంగ సంస్థలపై,ఉద్యోగుల హక్కులపై దాడి-పోరాటాలు

**బిఎస్ఎన్ఎల్ సమ్మె :** దేశవ్యాప్తంగా వున్న 2.25లక్షల బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు "సేవ్ బిఎస్ఎన్ఎల్" అంటూ దేశవ్యాప్త సమ్మె 2015 ఏప్రిల్ 21,22 తేదీలలో సమ్మె చేశారు. 25లక్షలమందితో సంతకాల సేకరణ చేశారు. 2005-06 వరకు లాభాలతో వున్న బిఎస్ఎన్ఎల్‌ను ప్రభుత్వ విధానాలే నష్టాలబాట పట్టేటట్లు చేశాయని తెలిపారు.

**రవాణ సమ్మె :** కేంద్ర ప్రభుత్వం చట్టం చేయబోతున్న రోడ్డు రవాణా భద్రతా బిల్లును వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు ఏప్రిల్ 30న దేశవ్యాప్త సమ్మె చేశారు. రవాణారంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించడం, లైసెన్స్‌ల జారీని ప్రైవేట్ కన్సల్టెంట్లకు కట్టబెట్టడం, ఆర్‌టిసిని నిర్వీర్యం చేయడం వంటి అనేక ప్రమాదకర అంశాలు బిల్లులో వున్నాయని దీన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

## ఇండియన్ హిస్టారికల్ రివ్యూ పత్రిక ఎడిటర్ రాజీనామా

జాతీయ చరిత్ర పరిశోధనా మండలి (ఐసిహెచ్ఆర్)లో కొత్త కేంద్ర ప్రభుత్వం వచ్చిన తరువాత జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఇండియన్ హిస్టారికల్ రివ్యూ (ఐహెచ్ఆర్) పత్రిక సంపాదకులు ప్రొ॥ సవ్యసాచి భట్టాచార్య రాజీనామా చేశారు. సంఘ పరివార్ సంస్థకు చెందిన ప్రొ॥ సుదర్శనరావు ఐసిహెచ్ఆర్ చైర్మన్ కావడం, రాజకీయ జోక్యంతో సభ్యులను చొప్పించడం ఈ మధ్యకాలంలో జరిగింది. తనకు చైర్మన్‌తో విభేదాలు ఏమీ లేవని, కానీ చరిత్ర రచన మతతత్వ మలుపు తీసుకోవడం తనను బాధించిందని అందుకే రాజీనామా చేశానని ప్రొ॥ సవ్యసాచి తెలిపారు.

# ప్రశ్నించలేని తత్వం-ప్రజాస్వామ్యానికి ముప్పు

**-ఎంవిఎస్ శర్మ, పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్**

యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకట స్వామి 14వ వర్ధంతి సందర్భంగా ఏప్రిల్ 26న అనంతపురం పట్టణంలో లలిత కళాపరిషత్‌నందు రాష్ట్రస్థాయి స్మారకోపన్యాసం సభ యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభంలో అమరజీవి అప్పారి చిత్ర పటానికి స్థానిక ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్ పూలమాల వేసి నివాళులర్పించగా, అనంతరం సభలో పాల్గొన్న వారంతా ఘనంగా నివాళులర్పించారు.

రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శిగా ఏపిఎస్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అన్ని యాజమాన్యాలలో, అన్ని కేడర్లలో యుటియఫ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఏపిఎస్ స్ఫూర్తితో పనిచేసి మన హక్కుల్ని కాపాడు కోవాలని, అవినీతికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేయాలని అన్నారు.

ఈ సందర్భంగా **"విద్యారంగ సంక్షోభం - పరిష్కారాలు"**అనే అంశంపై పిడిఎఫ్ ఫ్లోర్‌లీడర్ ఎంవిఎస్ శర్మ స్మారకోపన్యాసం చేశారు. "విద్య పట్ల కేంద్రప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొంటోందని, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వదిలించుకొని కార్పొరేట్ రంగానికి అప్పజెప్పే పథకాలు సిద్ధం చేస్తోందని, ఈ మార్పు విద్యారంగంలో పెద్ద సంక్షోభానికి దారితీస్తుంది. ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని" పిలుపునిచ్చారు.

"ప్రపంచబ్యాంక్ సూచనల మేరకు 20 సం॥ల క్రితమే సెకండరీ విద్యలో సంస్కరణలు తెచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన చదువు లేదని జిల్లాకొక మంచి పాఠశాల ఏర్పాటు చేస్తామంటూ ప్రతి జిల్లాలో నవోదయ పాఠశాల ప్రారంభించడం ద్వారా ప్రభుత్వ విద్యలో రెండు రకాల వ్యవస్థలకు తెరలేపారు. విదేశీ నిధులతో అందరికీ చదువు అంటూ అక్షరాస్యతా కార్యక్రమం చేపట్టారు. ఫలితంగా ప్రజల్లో చదువు కావాలనే డిమాండ్ పెరిగింది. చదువుకు మార్కెట్ మొదలైంది. మంచి చదువు అంటే ఇంగ్లీషు మీడియం అని, అదే మంచి ఉద్యోగానికి మార్గం అని మార్కెట్ శక్తులు ప్రచారం చేశాయి. అటువంటి చదువు "ఇదిగో మావద్ద వుందంటూ" కార్పొరేట్ సంస్థలు ఊదరగొట్టాయి. కార్పొరేట్‌లో చదివితేనే మన పిల్లలకు భవిష్యత్ అనే భ్రమలో తల్లిదండ్రులు లక్షల రూపాయలు అప్పుచేసి అయినా ఖర్చుపెట్టడం మొదలెట్టారు. ఇది ఎంతగా సామాన్యుడిని దివాలాతీయించిందంటే **40% రైతుల ఆత్మ హత్యలకు చదువుకు చేసిన అప్పులే కారణం."** అని అన్నారు.

"రెండు దశాబ్దాల నిర్వాకం తర్వాత అదే ప్రపంచబ్యాంకు సర్వేలో కార్పొరేట్ విద్య నాశిరకం అని తేల్చారు. **ఇంగ్లీషుమీడియంలో చదివి ఇంగ్లీషు మాట్లాడాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ మరల నేర్చుకొనే పరిస్థితి మనం చూస్తున్నాం.** సంవత్సరానికి 8.5లక్షలమంది ఇంజనీర్లు తయారవుతుంటే 15% మంది మాత్రమే ఉద్యోగాలకి పనికి వస్తున్నారు. ఇప్పుడు ఇంజనీరింగ్ చాలదు పై చదువులు చదవాలంటున్నారు. మరోవైపు మన యూనివర్శిటీలలో పరిశోధనలు లేవు. గత 20 సం॥లలో తయారైన శాస్త్రవేత్తలు ఎందరున్నారు.? విద్యార్థుల్లో సృజనాత్మకత లేకుండా చేశారు. **కార్పొరేట్ విద్యా విధానం ప్రశ్నించే శక్తిని చంపేసింది.** ప్రశ్నకి సమాధానం రాయడంపోయి, ఉన్న సమాధానాల్లో ఆప్షన్ ఎంచుకునే పద్ధతి వచ్చింది. నాణ్యతను పణంగా పెట్టి వ్యాపారం చేశారు. **అన్‌క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్న స్కూల్ మూసి వేయాలని విద్యాహక్కు చట్టం చెప్పింది. ఆ పని ప్రభుత్వం చేయలేదు.** ఎందుకంటే ప్రభుత్వంలో ఉండేది కార్పొరేట్‌లే కాబట్టి. ఇప్పుడు బడ్జెట్ తగ్గించారు, బాధ్యత నుండి తప్పుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరుతో కార్పొరేట్ సంస్థల్ని ప్రోత్సహిస్తున్నారు."

"కార్పొరేట్ విద్య నష్టం అని తెలినా అదే మంచిదని అంటున్నారని ఇప్పటికీ ఐఐటి లాంటి ఉన్నతమైన ప్రమాణాలు గల సంస్థలు ప్రభుత్వరంగంలోనివే. పాలకులు నిత్యం ఆదర్శంగా చెప్పే అమెరికా, జపాన్, చైనా, సింగపూర్‌లాంటి దేశాల్లో విద్య ప్రభుత్వ ఆధీనంలోనే ఉంది. కానీ మన పాలకులు మాత్రం విద్యని కార్పొరేటీకరణ చేస్తామంటున్నారు."

"ప్రభుత్వ విద్య లేకుండా చేయడమంటే ప్రశ్నించే తత్వం లేకుండా చేయడమే. అంటే ప్రజాస్వామ్యం లేకుండా చేయడమే. అందుకే ఎన్నికల్లో ఓట్లు కొంటున్నారు. చివరకు టీచర్ల ఎన్నికల్లో సైతం ఓట్లు కొనుగోలు చేస్తున్నారు. **ప్రశ్నించకపోతే - ప్రజాస్వామ్యం ఉండదు. ఉపాధ్యాయుల్లో కూడ ప్రశ్నించే తత్వంపోతే మరింత ప్రమాదంలోకి పోతారు. చివరికి సమస్యల పట్ల కూడ ప్రశ్నించే శక్తి కోల్పోతారు. ఇటీవల ఉపాధ్యాయ ఉద్యమంలో ఈ ధోరణులు వస్తున్నాయి."**అప్రమత్తంగా ఉండాలన్నారు.

"ప్రభుత్వ విద్యలో నాణ్యతలేదు. ఎలా తేవాలి అని ప్రభుత్వం ఇప్పుడు టీచర్లను అడుగుతోంది. నాణ్యత గురించి చెప్పాల్సిన ఎస్‌సిఇఆర్‌టి, ఎన్‌సిఇఆర్‌టి, డైట్, బిఇడిల గురించి ఎవరూ పట్టించుకోలేదు. టీచర్లను తయారుచేసే కాలేజీలు సైతం ప్రైవేట్ రంగంలోనే పెరిగిపోయాయి. ఫలితంగా నాసిరకం ట్రైనింగ్‌లతో టీచర్లుగా బయటికి వస్తున్నారని అన్నారు."

"విద్యాహక్కు చట్టం వచ్చి 6 సం॥లు అవుతున్నా ఆచరణలో అమలు కాలేదు. విద్య అనేది అందరిహక్కు. ఆర్‌టిఇ చెప్పిన విద్యలో ఈక్వాలిటీ లేదు. డబ్బులున్నవారికి, డబ్బులేనివారికి అందరికీ ఒకేచదువు వుండాలి. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలి. మాతృభాష తర్వాత ఇతర భాషలు నేర్పాలి. కార్పొరేట్, ప్రభుత్వ రంగంలో ఒకే చదువు ఉండాలి. రీయింబర్స్‌మెంట్ ఖర్చు - ప్రభుత్వ స్కూల్స్‌లో పెట్టాలి. అందుకే మన డిమాండ్ అందరికి సమానమైన విద్య అందించే "కామన్ స్కూల్ వ్యవస్థ" ఉండాలి" అని పిలుపునిచ్చారు.

**"విద్యారంగ సంక్షోభానికి నిజమైన పరిష్కారం ఉపాధ్యాయ ఉద్యమం కామన్ స్కూల్ వ్యవస్థ గురించి పోరాడడమే. యుటియఫ్ ప్రజలతో కలిసి ఉద్యమించాలి. ఏపిఎస్ ఎప్పుడు విలువలు, విధానాల**



పట్ల రాజీపడే వారు కాదు. మనం కూడా ప్రమాదకరమైన కార్పొరేటీకరణ విధానాల పట్ల రాజీలేని పోరాటాలు చేయాలి" అని దిశానిర్దేశం చేశారు.

ప్రముఖ కథారచయిత శింగమనేని నారాయణ మాట్లాడుతూ "సామ్రాజ్యవాదం – ప్రపంచీకరణ, సంస్కరణలు మన సంస్కృతిని, విద్యారంగాన్ని ప్రభావితం చేయడం ప్రారంభించాయి. మాతృభాషను లేకుండా చేస్తున్నాయి. మొత్తం విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టేశాయి. ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, వామపక్షాలు ఐక్యంగా పోరాడాలని" అన్నారు.

కృష్ణా-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థకు ప్రమాదకరంగా మారాయన్నారు.

ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వరంగాన్ని కాపాడుకొంటేనే అందరికీ విద్య అందు తుందని అన్నారు. అందుకోసం ఉద్యమించాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నర్సింహుడు మాట్లాడుతూ ఏవిఎస్ స్మారకోపన్యాసం ఏర్పాటు చేసిన అనంతపురం జిల్లా కమిటీకి, కార్యకర్తలకి అభినందనలు చెప్పారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ అప్పారి వెంకట స్వామిగారు సంఘాన్ని విలువలతో, నిబద్ధతతో, నిజాయితీతో నడి పారని, వారిని నేడు కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలని, సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడటమే విద్యారంగ సంక్షోభానికి పరిష్కారమని అన్నారు.

ఈ సభలో వందలాదిమంది అనంతపురం జిల్లా ఉపాధ్యాయుల తోపాటు కడప, కర్నూలు, చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతపురం జిల్లా ప్రధానకార్యదర్శి కోటేశ్వరప్ప వందన సమర్పణతో సభ ముగిసింది. ☯

**కవిత** **నిజంగానే?** **– శ్రీశ్రీ**

నిజంగానే నిఖిలలోకం
నిండుహర్షం వహిస్తుందా?
మానవాళికి నిజంగానే
మంచికాలం రహిస్తుందా?
నిజంగానే, నిజంగానే
నిఖిలలోకం హసిస్తుందా?
దారుణ ద్వేషాగ్ని పెంచే
దానవత్వం నశిస్తుందా?
బానిసల సంకెళ్ళు బిగిసే
పాడుకాలం లయిస్తుందా?
సాధుసత్వపు సోదరత్వపు
స్వాదుతత్త్వం జయిస్తుందా?
జడలు విచ్చిన, సుడులు రెచ్చిన
కడలి నృత్యం శమిస్తుందా?
నడుమ తడబడి, సడలి, ముడుగక
పడవ తీరం క్రమిస్తుందా?
నిజంగానే, నిజంగానే (మహాప్రస్థానం నుండి)

# అసాధారణ పర్వతారోహితునికి అశ్రునివాళి!







ప్రపంచం ఒక సాహస నాయకుడ్ని కోల్పోయింది. దక్షిణ అమెరికాలో ఆండీస్ పర్వతాల్ని జయించే క్రమంలో మల్లి మస్తాన్ బాబు అసువులు బాశారు. పర్వతాలు తన ఇష్టమైన బిడ్డను ఒడిలోకి తీసుకొన్నాయి శాశ్వతంగా.

మస్తాన్‌బాబుకి 40యేళ్ళే అయినా తరతరాలకు స్ఫూర్తిదాయక మైన ఎన్నో విజయాలు అందించి వెళ్ళాడు. ఎన్నో గొప్ప విజయాలు సాధించినా క్రికెట్ మత్తులో వున్న సగటు భారతీయునికి మస్తాన్ బాబు ఎవరో బహుశ తెలిసుండకపోవచ్చు. "టీవీలో ఎప్పుడూ రాలేదు కాబట్టి మాకెలా తెలుస్తుంది" అని అనవచ్చు. తప్పు వారిదికాదు.

మస్తాన్‌బాబు 2006లో జనవరి 19 నుండి జులై 10లోపు 172 రోజుల్లో పెద్దపెద్ద శిఖరాల్ని శీఘ్రంగా ఎక్కి రికార్డు సృష్టించాడు. అవి దక్షిణ అమెరికాలోని అకోన్‌గాగువా (6962 మీ), ఉత్తర అమెరికాలోని దినాలి (6194 మీ), యూరప్‌లోని ఎల్‌బ్రస్ (5642 మీ), ఆఫ్రికాలోని కిలిమాంజారో (5895 మీ), ఆస్ట్రేలియాలోని కోసిజ్‌కో (2228 మీ), ఆసియాలోని ఎవరెస్ట్ (8850 మీ), అంటార్కిటికాలోని విన్సన్ మాసిఫ్ (4897 మీ). ఇవికాక పెరూలో హస్కారన్ (6768 మీ), బొలీవియాలో సజామా (6542 మీ), ఈక్వెడార్‌లో చింబోరాజో (6310 మీ),చిలీలో సలాడో (6800 మీ) పర్వతాల్ని అధిరోహించాడు. మహాపర్వతాలు అతనికి తలలు వంచాయి. మస్తాన్‌బాబు లోకంచుట్టిన వీరుడు, మేరునగాల్ని అధిరోహించిన మగధీరుడు.

మస్తాన్‌బాబు నెల్లూరు జిల్లాలో గాంధీ జనసంఘం గ్రామంలో పేద గిరిజన కుటుంబంలో పుట్టాడు. తనకు దగ్గర్లోవున్న సంగం కొండను చూస్తూ పెరిగాడు. అందరూ ఎక్కగలిగే ఆ కొండను ఎక్కిన మస్తాన్‌బాబు ప్రపంచంలో మహాపర్వతాల్ని అవలీలగా ఎక్కుతాడని ఎవరూహించారు? చిన్నప్పటి ఆసక్తి అతనిలో లక్ష్యంగా ఘనీభవించింది. దీనిముందు ఐఐటి చదువు, ఐఐఎం నైపుణ్యాలు, గొప్ప ఉద్యోగాలు తృణప్రాయంగా తోచాయి. **తన లక్ష్యం వెంట తుదిశ్వాస వరకూ నడుస్తూనే వున్నాడు. ప్రపంచంలో అత్యంత ఎత్తైన శిఖరాలపై జాతీయ పతాకాన్ని నిలిపిన భరతమాత ముద్దుబిడ్డ మస్తాన్‌బాబు ఒక నిజమైన హీరో! నేటితరం పాఠాలుగా చదువు కోవల్సిన జీవితం అతనిది.**

# ఏది మంచి బడి

సివి కృష్ణయ్య, జనవిజ్ఞాన వేదిక

బడులకు వేసవి సెలవులు ఇచ్చారు. పిల్లలకు రెక్కలు వచ్చాయి. త్వరలోనే సెలవులు ముగిసిపోతాయి. తిరిగి బడులు ప్రారంభమవుతాయి. పిల్లలకు రెక్కలు గూడా ఊడిపోతాయి.

పిల్లల రెక్కలు ఊడగొట్టే ఇలాంటి బడులకోసం తల్లిదండ్రుల అన్వేషణ ప్రారంభమవుతుంది. రెక్కలు ఊడగొట్టడంగాదు, కాళ్లుగూడా విరగ్గొట్టి నడవకుండా చేసే బడులకోసం గాలిస్తారు. ఆ స్కూళ్ల ఫీజుల కోసం కష్టించి పనిచేసి తమ నడుములు గూడా విరగ్గొట్టుకొంటారు. వారి దృష్టిలో అవి మంచి స్కూళ్లు.

కొద్దిమంది తల్లిదండ్రులు మాత్రం పిల్లల్ని భయపెట్టని స్కూళ్ల కోసం ప్రయత్నిస్తారు. పిల్లల స్వేచ్ఛకు, ఇష్టాయిష్టాలకు విలువనిచ్చే బడులు కావాలంటారు. వీరి దృష్టిలో ఇలాంటివే మంచిబడులు.

నిజానికి ఏది మంచిబడి? ఎలా తెలుసుకోవాలి? ముందుగా బడి అంటే ఏమిటో తెలుసుకొంటే మంచిబడి గురించి ఆలోచించవచ్చు.

సమాజం బడిని ఒక లక్ష్యం కోసం ఏర్పాటుచేసుకొన్నది. మానవ సమాజం వేల సంవత్సరాలనుండి ఎంతో విజ్ఞానం సంపాదించింది, ఎన్నో అనుభవాలు పొందింది. ఇది విలువైన సంపద. దీన్ని దాచిపెట్టడం సాధ్యంగాదు. దీన్ని తరం నుండి తరానికి అందిస్తూ కాపాడుకోవాలి. అందుకే బడిని ఏర్పాటు చేసుకొన్నారు.

“ఇంతకాలం **మానవ సమాజం సంపాదించిన విజ్ఞానాన్ని, అనుభవాలను, సాహిత్యాన్ని, సాంప్రదాయాల్ని, సకల కళలను ఒకతరం నుండి మరో తరానికి అందించేదే బడి” బడి కేవలం నాలుగు అక్షరం ముక్కల్ని మాత్రమే నేర్పేది గాదు. విద్యార్థి బడిద్వారా సంపూర్ణ మానసిక వికాసం పొందాలి. ఒక మంచి పౌరుడిగా బయటకు రావాలి.**

ఈ పని ఏ బడి చేస్తే అది మంచిబడి. పైన చెప్పుకొన్న లక్ష్యాలకు భవనాలతో, గదులతో, గదుల గోడలతో ఎలాంటి సంబంధంలేదు. అంతేగాదు డబ్బుతో, వ్యాపారంతో కూడా సంబంధం లేదు. ఇవి కేవలం లక్ష్యాలు, ఆశయాలు. ఇవి మంచి సమాజానికి, దాని భవిష్యత్తుకు అవసరం. బడికి సంబంధించిన అసలు లక్ష్యాలు ఎక్కడికో ఎగిరివెళ్లి పోయాయి. భారీ భవనాలు, గదులు, డబ్బులు, వ్యాపారం ముందు కొచ్చాయి. వీటిని పక్కనబెట్టి బడికి ఉండాల్సిన లక్ష్యాలను మాత్రమే చూడండి. మంచిబడులు కనిపిస్తాయి. మంచి బడులకు హంగులు ఆర్భాటాలు ఉండకపోవచ్చు. ఎలాంటి ప్రచారాలు చేసుకోకపోవచ్చు.

మంచి ఆలోచనలు, ఆశయాలు ఉన్న విద్యావంతులు నడుపుతున్న ప్రైవేట్ స్కూళ్లు, సంస్థలు చాలా ఉన్నాయి. అలాంటి వారు విద్యతో వ్యాపారం చేయడం లేదు. అన్నిటికీమించి మంచి టీచర్లున్న ప్రభుత్వ స్కూళ్ళు చాలా ఉన్నాయి. మంచి టీచర్లుంటేనే మంచి స్కూళ్ళు ఉంటాయి. మంచి స్కూలుకు ఉండాల్సిన రెండవ లక్ష్యం అది విద్యను వ్యాపారవస్తువుగా చూడదు.

సకల సౌకర్యాలతో అత్యధిక ఫీజులతో వ్యాపారం చేసేది ఎన్నటికీ బడిగాదు. వారు బోధించే విజ్ఞానం అంతా మానవ సమాజానికి సంబంధించింది. అందులో వారి సొంతం ఏదీలేదు. వ్యాపారం, ప్రచార ఆర్భాటాలు మనల్ని వెర్రివాళ్లను చేశాయి. కార్పొరేట్ స్కూళ్లను, వాటి ఫీజుల్ని, వారి దగ్గరున్న వేలాదిమంది పిల్లల్ని చూసి అవే గొప్ప స్కూళ్ళనే భ్రమలో పడిపోయాం. అందుకే ప్రభుత్వం కూడా ఇప్పుడు అలాంటి స్కూళ్ళ ఏర్పాటుకోసం ప్రయత్నిస్తున్నది మనల్ని సంతృప్తి పరచడానికి.

గతంలో బడిని ప్రజలకు దగ్గర చేయాలని, చిన్నచిన్న ముక్కలుగా విభజించి పిల్లల్ని, టీచర్లని ఒంటరులను చేశాము. దిక్కులేని బడులుగా మార్చాం. ఇప్పుడు పెద్ద స్కూళ్లవైపు ప్రయాణం చేస్తున్నాం. మంచిదే. అయితే సంస్కరించాల్సిన చదువుల్ని, పిల్లల్ని, టీచర్లని గూడా గమనంలో ఉంచుకోవాలి.

అన్నిరకాల వసతులు ఉండడం అవసరమేగాని అది మాత్రమే బడి లక్ష్యంగాదు. పిల్లల్ని ప్రేమించి గౌరవించే టీచర్లు ముఖ్యం. అర్థవంత మైన చదువులు, శాస్త్రీయమైన బోధనా పద్ధతులు ముఖ్యం, పుస్తకాల్లో ఉండే విషయాలు పిల్లలకు అర్థమయ్యేయా లేదా అనేదాంతో సంబంధం లేకుండా బట్టీ పట్టించడానికి పెద్ద స్కూళ్ళు, మంచి బడులు, అవసరం లేదు. చేతగాని వాళ్ళే ఈ పనిచేసేది.

మంచి టీచర్లు చట్టాలవల్ల, నిర్బంధాల వల్ల తయారుగారు. అలవిమాలిన అదనపు పనులు, సిలబస్ భూతం, పరీక్షలు, మార్కు లు, పై నుండి అదిలింపులు, బెదిరింపులతో మంచి టీచర్లుకూడా మారిపోతారు. పారిపోతారు.

పిల్లల్ని ప్రేమించడం, ప్రజాస్వామ్యాన్ని, దేశ లౌకితత్వాన్ని గౌరవించడం, నిరంతరం విద్యార్థిగా ఉండడం కేవలం శిక్షణవల్ల సాధ్యంగాదు. పాలకులకు చిత్తశుద్ధి ముఖ్యం. దీన్ని సమాజం కూడ అవసరంగా భావించాలి.

ప్రస్తుతం ఉన్న బడీ, బడిలో చదువులూ – పిల్లలకు టీచర్లకూ భారంగా ఉన్నమాట నిజం. వాళ్ళు బడికి రాకతప్పదుగాబట్టి వస్తున్నారు. బడిలో బాధగా ఇంట్లో ఆనందంగా ఉంటున్నారు. **బడిలో ఉండాల్సినదేదో అది బడిలో లేదు. అది కావాలి. బడిలో ఉండకూడనిది ఏదో అది బడిలో ఉంది. దాన్ని తొలగించాలి.**

అయితే సమాజంలో మంచిబడులు ఏర్పడేదాకా మనం వున్న బడులలో మంచివాటిని ఎన్నికచేసుకోకతప్పదు. వాటికి కనీసం కొన్ని అర్హతలుండాలి.

1. ఎదిగే పిల్లలు ఉత్సాహంగా, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి. ఇందుకు ఆటలు ఎంతో ముఖ్యం. ఆ బడిలో ఆట స్థలం ఉండాలి. ఆట స్థలం ఉంటే చాలదు. ప్రతిరోజు ఒకగంట పిల్లల్ని ఆడించాలి.
2. బుద్ధిని వికసింపజేసేవి పుస్తకాలు. మనల్ని మరో లోకానికి తీసుకెళ్ళేవి పుస్తకాలు. ఇలాంటి పుస్తకాలతో నిండిన గ్రంథాలయం తప్పకుండా బడిలో ఉండి తీరాలి. గ్రంథాలయం ఉండడం కాదు. ఆ బడి పిల్లలకు పుస్తకాలు చదివే అలవాటు చేయాలి.
3. ఆ స్కూల్లో పిల్లల్ని ప్రేమించే టీచర్లుండాలి. ముఖ్యంగా ప్రజాస్వామ్యం ఉండాలి.

4. ఆ పాఠశాలకు (టీచర్లకు) తల్లిదండ్రులతోను సమాజంతోను వినియోగదారుల సంబంధాలుగాక మానవ సంబంధాలుండాలి. వ్యాపార సంబంధాలు అన్నిటినీ కలుషితం చేస్తాయి.

ఇవి ఒక మంచి బడికి ఉండాల్సిన కనీస అవసరాలు. ఇవికూడా ఉన్న బడులు ఎక్కడా లేవా? అయితే మనం తక్షణం మంచిబడుల నిర్మాణానికి నడుంకట్టక తప్పదు.

ఎందుకంటే బాల్యంలోని భయాలు, వత్తిళ్లు, అర్థంలేని చదువులే సమాజంలోని అనేక రుగ్మతలకు కారణం. మంచి బడులు లేకుండా మంచి సమాజం నిర్మించలేం.

ప్రభుత్వ టీచర్లు, తల్లిదండ్రులు పూనుకొంటే ఇలాంటి మంచి స్కూళ్లు వేలల్లో తయారవుతాయి. ఆటస్థలం, గ్రంధాలయం, మంచి టీచర్లున్న ప్రభుత్వ స్కూళ్లు ఎన్నో ఉన్నాయి. **ఒక్కసారి ప్రభుత్వ పాఠశాలలను సానుకూల దృక్పథంతో చూడండి. చిన్నచిన్న మార్పులతో అద్భుతమైన పాఠశాలలుగా మార్చుకోవచ్చు. కార్పోరేట్ స్కూళ్లకు సవాళ్ళను విసరవచ్చు** – ప్రభుత్వ స్కూళ్లకు మంచి రోజులు వస్తాయి. ప్రజలకు ఆర్థిక భారంతప్పుతుంది. ఒక్కసారి పాతిక సంవత్సరాల వెనక్కి వెళ్ళిచూద్దాం. అప్పుడు అందరం ప్రభుత్వ స్కూళ్ళలో చదువు కొన్నవాళ్ళమే. తెలుగు మీడియంలో చదువుకున్న వాళ్ళమే. పనికి రాకుండా పోయామా? మీడియం సమస్యేగాదు. అవసరం అనుకొంటే ఇంగ్లీషు మీడియం కూడా పెట్టుకోవచ్చు. అసలు సమస్య ఏమిటంటే సమాజంలో ప్రజల మధ్యదూరం పెరగడం. ఎంతైనా ఖర్చుపెట్టగల ధనిక వర్గం ఒకటి ఏర్పడడం. వారి భావాలకు వారి అవసరాల కనుగుణంగా మొత్తం వ్యాపార సంస్కృతి వ్యాపించడం. అందరూ చదివే స్కూళ్లో మేమెందుకు చదవాలనుకోవడం. ప్రభుత్వ స్కూలు బాగులేకుంటే దాని బాగు చేసుకోవాలిగాని దాన్ని దిక్కులేని దాన్ని చేయడం న్యాయంగాదు. ప్రపంచంలో ఎక్కడా లేని ప్రైవేట్ స్కూళ్ళ జాడ్యం ఆంధ్ర రాష్ట్రంలోనే ఎందుకు వ్యాపించింది.? ఇది సమాజానికి మంచిదిగాదు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొనాలి. కామన్ స్కూల్‌వైపు అడుగులు వేయాలి.

ఇప్పటికే కొంతమంది టీచర్లు ఆ పని ప్రారంభించారు. పిల్లలు లేక బక్కచిక్కిపోయిన ప్రభుత్వ పాఠశాలలను బాగుచేసుకున్నారు. ప్రైవేట్ కాన్వెంట్లను మూతబడేటట్లు చేశారు. ఊరందరి పిల్లల్ని ఒకే స్కూల్లో చదువుకొనేటట్లు చేశారు. తల్లిదండ్రుల అభిమానాన్ని పొందారు. అలాంటి టీచర్లను, స్కూళ్లను ఆదర్శంగా తీసుకొందాం.

**విజయగాధలు పంపండి**

ప్రభుత్వ టీచర్లు ఎందరో పాఠశాలలకు అంకితమై పనిచేస్తున్నారు. తమ స్కూళ్లను బాగు చేసుకొన్నారు. ప్రైవేట్ కాన్వెంట్‌ల కంటే మిన్నగా చదువులు చెబుతున్నారు. ఇలాంటి టీచర్ల, పాఠశాలల విజయగాధలు తెలపండి. ఫోటోలు కూడా పంపండి. పత్రికలో ప్రచురిస్తాం. అవసరమనకుంటే మేము వస్తాము.

–సంపాదకవర్గం




**పోటీ చదువులకు ప్రత్యామ్నాయం**

# వికాస విద్యావనం

**సమగ్ర జీవనంలోనే సమగ్ర వికాసం సాధ్యం**

నేర్చుకోవడాన్ని నేర్చుకోవడం (Learning to Learn) చదువుల లక్ష్యం కావాలి

మారుతున్న ప్రపంచంలో ఇమిడి పోగల సామర్థ్యాన్ని (Adopt to change) చదువులు ఇవ్వగలగాలి

పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడే స్కూల్ వాతావరణం కల్పించడంలో

వికాస విద్యావనం గడిచిన మూడు దశాబ్దాలుగా కృషి చేస్తోంది

**1997 నుండి అవగాహన ప్రాధాన్యతగల, నిబద్ధతతో ICSE కౌన్సిల్ పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేస్తోంది.**

**నేటి ఇంటర్మీడియేట్ విద్యకు ప్రత్యామ్నాయంగా వికాస విద్యావనం తరగతులను ప్రారంభించింది.**

**సమగ్ర జీవనంలో భాగంగా ICSE/ISC Subjectsతోపాటుగా ఆటలు, లలిత కళలు, వృత్తి విద్యలు, తోటపని, కమ్యూనిటీ వర్క్, విరామం తగు పాళ్ళలో కలిసి ఉంటాయి.**

ISCలో **ఇంగ్లీషు, కంప్యూటర్ సైన్సులతో పాటుగా** PEC, MEC, MPC, BiPC **గ్రూపులుంటాయి**

**ప్రవేశ వివరాలకు :** e-mail:office@vikasa.org; web : vikasa.org. Ph.No.08656-298222

**అడ్రసు :** అక్కినేని సుదర్శనపురం, అడవినెక్కలం, ఆగిరిపల్లి(మం), కృష్ణాజిల్లా – 521 212



# కామన్ స్కూల్ విధానం ముఖ్యం

**- చుక్కారామయ్య**

**దే**శ అభివృద్ధి సమర్థమైన, నైపుణ్యం గల మానవ వనరుల తోనే సాధ్యం. విద్య ఖరీదైన సరుకుగా మారడంతో మన దేశంలో నైపుణ్యతగల మానవ వనరుల కొరత స్పష్టంగా కన్పిస్తోంది. దేశంలోకి సరళీకృత ఆర్థిక సంస్కరణలు ప్రవేశించిన తర్వాత విద్యా లక్ష్యమే పూర్తిగా మారిపోయింది. ఆర్థిక వ్యవస్థ పటిష్టత పేరుతో తీసుకొచ్చిన ఈ సంస్కరణలు కార్పొరేట్ వర్గాలకు వరంగా మారాయి. అనేక ప్రభుత్వ రంగాల్ని విచ్ఛిన్నం చేసి పీడితప్రజల పాలిట శాపంగా పరిణమించాయి. ప్రజా సంక్షేమమే ధ్యేయమంటూ తరతరాలుగా అధికార పీఠాలను దక్కించుకొంటోన్న పాలకవర్గాలు పీడిత ప్రజల్ని మరింత సంక్షోభంలోకి నెట్టే దిశగానే వ్యవహరిస్తున్నాయి. ఏదో ఒక పథకం పేరు చెప్పి వారిని మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తూ వాస్తవి కతకు దూరంగా పనిచేస్తున్నాయి. 1991లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్థిక సరళీకృత విధానాల ప్రభావం కీలకరంగాలైన విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల పైనే తీవ్ర ప్రభావం చూపింది. ఫలితంగా సంక్షేమ రంగాలన్నీ చాపకింద నీరులా కార్పొరేట్ శక్తుల ఆధీనంలోకి జారుకున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ, ఆర్థిక, సామాజిక దృక్పథాల్లో వచ్చిన ఈ మార్పు మార్కెట్ శక్తులకు వెయ్యి ఏనుగుల బలం సమకూర్చింది. దాంతో సంక్షేమ రంగాల మౌలిక స్వరూప స్వభావాలే మారిపోయాయి. **"ఒకప్పుడు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రభుత్వరంగంలోనే ఎక్కువగా వుండేవి. విద్యార్థులంతా ప్రభుత్వ విద్యా సంస్థలోనే చదివేవారు."** ఎప్పుడైతే విద్యారంగంలోకి మార్కెట్ శక్తులు ప్రవేశించాయో సామాజిక సంక్షేమం స్థానంలో పెట్టుబడి లాభనష్టాల భావన వచ్చి చేరింది. కోర్సుల్లో స్పెషలైజేషన్ పేరుతో యంత్రంలో భాగాలను విడదీసినట్లు చదువును విభజించారు. దీంతో "విభజించు-పాలించు" అనే రాజకీయ సిద్ధాంతమే ఆర్థిక సిద్ధాంతంగా మారింది.

అప్పటివరకు రాష్ట్ర, దేశానికి మాత్రమే పరిమితమై వున్న ఉపాధి అవకాశాల పరిధి క్రమంగా విదేశాలకు విస్తరించింది. దీంతో నైపుణ్యం గల ఎంతోమందికి విదేశాల్లో ఉద్యోగాలు లభించాయి. అయితే దాన్ని ఓ అవకాశంగా భావించిన కార్పొరేట్ శక్తులు అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా విద్యను అందిస్తామంటూ ప్రచార, ప్రసార సాధనాల ద్వారా వూదరగొట్టి మధ్యతరగతి ప్రజల్లో ఆశల్ని రేకెత్తించాయి. ఈ నేపథ్యం లోనే ప్రభుత్వ విద్యా సంస్థలనుంచి విద్యార్థులు భారీ సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలల్లో చేరారు. తల్లిదండ్రులు కూడా కార్పొరేట్ విద్యా సంస్థల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని నమ్మి చివరకు తమ ఆస్తిపాస్తులను అమ్ముకొని పిల్లల్ని వాటిల్లో చేర్పించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్మెంట్ పడిపోతూ వచ్చింది. కానీ వచ్చిన ప్రభుత్వాలేవీ ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్మెంట్ పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేసిన సందర్భాలైతే ఏమీ లేవు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో విద్యారంగ సంస్కరణల పేరుతో ఏర్పాటు కానున్న క్లస్టర్ స్కూళ్ళ ఏర్పాటు, ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల నిర్వహణ కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలనే ఆలోచనలు కార్యరూపం దాలిస్తే మొత్తం ప్రభుత్వ విద్యావ్యవస్థ పునాదులు కదల నున్నాయి. ప్రభుత్వ విద్యావ్యవస్థ పటిష్టతకు విద్యార్హతలు కల్గిన ఉపాధ్యాయుల్ని నియమిస్తున్నాం కదా అని ప్రభుత్వం అనవచ్చు. కానీ అది ఒక్కటే సరిపోదు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు సమకూర్చాలి. నాణ్యమైన విద్య అందరికీ అందేలా "కామన్ స్కూల్" విధానం తీసుకొచ్చి విద్యలో ఏకీకృతను సాధించాలి. కార్పొరేట్ విద్య ఇంతగా వేళ్లూనుకోవడానికి ఆయా ప్రభుత్వాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వాటికి అందించే ప్రోత్సాహకాలే కారణం. వాళ్లు యిచ్చిన రాయితీలను ఉపయోగించుకొని కార్పొరేట్లు విద్యా వ్యాపార వేత్తలుగా రూపొందుతున్నారు. ఈ దుస్థితి రూపుమాపాలంటే సంక్షేమ రంగాలైన విద్య, వైద్య రంగాల్ని ప్రభుత్వం ఆధీనంలోకి తేవాలి.

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కొరత అనే సాకు చూపి రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల్ని మూసివేయడంకంటే ఆ పరిస్థితుల నివారణకు తగిన చర్యలు చేపట్టాలి.** ఇటు ప్రభుత్వ విద్యను అటు ప్రైవేట్ విద్యను ప్రోత్సహిస్తామంటే కుదరదు. రెండూ ఏక కాలంలో జరిగే పనులు కావు. సమత్వం, ప్రతిభను ఏకకాలంలో సాధించాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో కామన్ స్కూల్ విధానాన్ని అమలు పరచడమే తగిన పరిష్కారం అవుతుంది.

## ముఖ్యగమనిక

**ఐక్యఉపాధ్యాయ** పత్రిక విజయవాడ కేంద్రంగా నడుప బడుతుంది. పత్రికకి పంపే వ్యాసాలు, ఉద్యమ వార్తలు, కథలు-కవితలు-గేయాలు, ప్రశ్నలు అన్ని రకాల వార్తలు **ఎడిటర్ ఐక్యఉపాధ్యాయ, యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ- 520002 అడ్రసుకు పంపాలి, లేదా** **E-Mails : ikyopadhyaya1975@gmail.com**కి పంపాలి.

పత్రిక చందాలుకూడ విజయవాడకి పంపవలెను. ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించాలి. పత్రికల సంఖ్య పెంచాలి. ప్రతి పాఠశాలకు పత్రిక వెళ్ళేలా చూడాలి. అడ్వర్టైజ్ మెంట్‌లు సేకరించి పంపాలి. కనీసం పది పత్రికల చందాలు మాత్రమే ఆన్‌లైన్‌లో స్వీకరించబడును. పదిలోపు చందాలను డిడి / ఇఎంఓ (పోస్టల్) ద్వారా పంపాలి.

**గమనిక : యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను విధిగా ఎప్పటికప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ'కు మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా / మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి. ప్రతినెల 28వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మాత్రమే మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.**

# ఇండో అమెరికన్ డెంటల్ హాస్పిటల్ ప్రై.లి.

డోర్ నం.33-4-25, వేముల శ్యామలాదేవి, పుష్పా హొటల్ రోడ్, సీతారామపురం సిగ్నల్ దగ్గర,
విజయవాడ - 520 002, ఫోన్ నం: 0866-2440059, హెల్ప్‌లైన్ : 73826 16933
E-mail : indoamericandentalhospital@gmail.com

## Approved by the Govt. of AP






## ఎంప్లాయీ హెల్త్‌స్కీమ్(EHS)

ఎంప్లాయి హెల్త్‌స్కీమ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అన్ని దంత సమస్యలకు నగదు రహిత (Cash Less) వైద్య సదుపాయముల కదలదు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు

రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆరోగ్య సంరక్షణ పథకం (ఇహెచ్ఎస్ కార్డ్) ద్వారా సర్వీసులో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు (రిటైర్డ్) మరియు వారిపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులకు అన్ని రకముల దంత వైద్య చికిత్సలు నగదు రహితం (Cash Less)గా చేయబడును

# ఉద్యోగ నియామక ప్రక్రియ - సీనియార్టీ



కె.జోజయ్య

మన రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఒక నిర్దిష్ట విధానం అమలులో వున్నది. దానికే మెరిట్-కం-రోస్టర్ విధానమని అంటారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్, డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ లేక ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకై ఏర్పాటు చేయబడిన ఏజెన్సీ ఏదైననూ యీ విధానాన్ని అనుసరించవలసి వుంటుంది. ఈ నిర్దిష్ట విధానాన్ని సంబంధించిన ముఖ్య నిబంధనలు "ఏపి స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ -1996"నందు పొందుపరచబడి ఉన్నవి. వాటిలో రూల్-22, 22'ఏ'లలో ఆయా సామాజిక వర్గాలవారికి, మహిళలకు రాజ్యాంగబద్ధంగా కల్పించబడిన రిజర్వేషన్లు, వాటి అమలుకై రూపొందించబడిన రోస్టర్ పాయింట్లు గురించిన వివరాలు యివ్వబడినవి. వాటితోపాటు స్థానికులకు, స్థానికేతరులకు యివ్వవలసిన ఉద్యోగాల నిష్పత్తికై "ప్రెసిడెన్షియల్ ఆర్డర్-1975" (షట్సూత్ర పథకము)నందలి నిబంధనలను పాటించవలసి వున్నది.

అట్టి స్పష్టమైన నిబంధనలు వున్నను ఉద్యోగ నియామకాలు చేపడుతున్న పలు సందర్భాలలో పలు లోపాలు చోటుచేసుకొంటున్నవి. ఫలితంగా అర్హులైన అభ్యర్థులు ఎంపిక కాకపోవడం, ఒకవేళ ఎంపికైనా సెలక్షన్ లిస్ట్‌లో సరియైన స్థానము పొందలేకపోవడం జరుగుతోంది. తత్ఫలితంగా సీనియార్టీలో వెనుకబడి, సర్వీసంతటా నష్టపోవడం జరుగుతోంది. అందుచే ఉద్యోగుల నియామక విధానమునకు, సీనియార్టీ నిర్ణయమునకు సంబంధించిన పలు నిబంధనలను, అవి కొంత సంక్లిష్టముగా వున్నవైనను, స్పష్టంగా అవగాహన చేసుకొనవలసి అవసరమున్నది.

సాధారణంగా ఉద్యోగ నియామకాలకై ప్రత్యేకంగా నిర్వహించబడెడి రిక్రూట్‌మెంట్ టెస్ట్‌లలో అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ లిస్ట్ తయారు చేయబడుతుంది. ప్రతి 100 ఉద్యోగాల యూనిట్‌లో ఆయా సామాజిక తరగతుల వారికి కేటాయించబడిన రిజర్వేషన్ల ప్రాతిపదికగాను, స్థానిక మరియు స్థానికేతర అభ్యర్థులకు కేటాయించబడిన ఉద్యోగాల నిష్పత్తి ప్రాతిపదికగాను అభ్యర్థుల మెరిట్‌ను, కమ్యూనల్ రోస్టరును అనుసంధానం చేయడం ద్వారా "సెలక్షన్ లిస్ట్" తయారు చేయబడుతుంది. కనుక ఒక యూనిట్ (100 ఉద్యోగాలు)లో ఆయా సామాజిక తరగతుల వారికి ఎన్నెన్ని, ఏయే స్థానాలు (రోస్టర్ పాయింట్లు) కేటాయించబడి వున్నవి, అభ్యర్థుల మెరిట్‌ను యీ రోస్టర్ పాయింట్లతో ఎలా అనుసంధానం చేయాలి, సీనియార్టీకి ప్రాతిపదిక ఏది అనే అంశాలను వివరంగా తెలుసుకొందాం.

ఇందుకై మొత్తం విషయాన్ని మూడు భాగాలుగా చేసి పరిశీలిద్దాం. అవి...(1) మెరిట్ లిస్ట్ తయారు చేయడం (2) సెలక్షన్ లిస్ట్ తయారు చేయడం (3) సీనియార్టీ లిస్ట్ తయారు చేయడం.

1. **మెరిట్ లిస్ట్ :** ఆయా ఖాళీ పోస్టులలో ఉద్యోగుల నియామకమునకై ప్రత్యేకంగా నిర్వహించెడి రిక్రూట్‌మెంట్ టెస్ట్‌లో అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ / ర్యాంక్ లిస్ట్ తయారు చేయబడుతుంది. అట్టి మెరిట్ లిస్ట్ తయారు చేయుటలో కొన్ని నియమాలను, సూచనలను పాటించాలి. వివిధ ప్రభుత్వ శాఖలు తాము జరుపనున్న రిక్రూట్‌మెంట్‌ల సందర్భంలో అట్టి మార్గదర్శకాలను విడుదల చేస్తుంటాయి. శాఖలు వేరైనను అట్టి మార్గదర్శకాలు ఒకటిగానే వుంటాయి. 2012 డిఎస్‌సి సందర్భంలో విద్యాశాఖ జిఓ ఎంఎస్ నం.91; తేది.03.11.2012 ద్వారా అట్టి మార్గదర్శకాలను యివ్వడం జరిగింది. సమానమైన మార్కులు సాధించిన అభ్యర్థుల యొక్క ర్యాంక్‌లు యీ క్రింది మార్గదర్శకాలను అనుసరించి నిర్ణయించబడతాయి.

i) **పుట్టిన తేది :** ఎక్కువ వయస్సుగల అభ్యర్థికి పై స్థాయి ర్యాంకును యివ్వాలి.

ii) ఒకవేళ పుట్టిన తేది ఒకటే అయితే, మహిళా అభ్యర్థికి పై స్థాయి ర్యాంకును యివ్వాలి.

iii) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది ఒకే పుట్టిన తేదీని కలిగి వుండి వారిలో మహిళా అభ్యర్థిలేనప్పుడు లేక ఒకరి కంటే ఎక్కువ మహిళా అభ్యర్థులు వున్నప్పుడు వివిధ సామాజిక తరగతులకు చెందిన అభ్యర్థులకు యీ క్రింది క్రమంలో పైస్థాయి ర్యాంకును యివ్వాలి. (1) ఎస్‌టి (2) ఎస్‌సి (3) బిసి (ఎ) (4) బిసి (బి) (5) బిసి (సి) (6) బిసి (డి) (7) ఓసి

iv) ఇంకను సమానత్వము వున్నట్లయితే సంబంధిత ఉద్యోగానికి అవసరమైన కనీస విద్యార్హత పొసైన తేదీని పరిగణనలోనికి తీసుకోవాలి.

2. **సెలక్షన్ లిస్ట్ :** ప్రకటిత ఖాళీ పోస్టులలో నియామకములు చేయునప్పుడు - ఎ) ఆంధ్రప్రదేశ్‌కు వర్తించెడి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1975లో పేర్కొనిన విధంగా మొత్తం ఖాళీలను స్థానిక, స్థానికేతర అభ్యర్థులను కేటాయిస్తూ (బి) ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ -1996లోని రూల్స్ -22 మరియు 22'ఏ'లలో పేర్కొనిన విధముగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి మరియు మహిళలకు వర్తించెడి రిజర్వేషన్లను పాటిస్తూ మెరిట్ ప్రాతి పదికగా వారిని ఎంపిక చేయాలి. ఈ రెండు రకాల నిబంధనలను అనుసరించి ఎంపిక చేయబడిన అభ్యర్థుల జాబితానే 'సెలక్షన్ లిస్ట్' అంటారు.

ఎ) **స్థానిక, స్థానికేతరులకు రిజర్వేషన్ :** భర్తీ చేస్తున్న మొత్తం ఖాళీలలో 80% ఖాళీలు కేవలం స్థానికులకు, మిగిలిన 20% ఖాళీలు ఓపెన్ కాంపెటిషన్ క్రింద స్థానికులు, స్థానికేతరులకు కలిపి యీ క్రింది విధంగా కేటాయించబడతాయి.

i) **ఓపెన్ కాంపెటిషన్:** నిర్దేశిత రిక్రూట్‌మెంట్‌లో నింపవలసి వున్న ఖాళీలలో మొదటి 20% ఖాళీలను ఓపెన్ కాంపెటిషన్ ద్వారా అనగా మెరిట్ ప్రాతిపదికగా స్థానిక మరియు స్థానికేతరులను ఉమ్మడిగా పరిగణనలోనికి తీసుకొని ఎంపిక చేయాలి. ఆ విధంగా ఓపెన్ కాంపెటిషన్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు కూడా ఆ 20% ఖాళీలకు ఏయే రోస్టర్ పాయింట్లు వర్తిస్తాయో చూసి, ఆయా రోస్టర్ పాయింట్లకు సరిపడు అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయాలి.

**గమనిక :** స్థానికేతర అభ్యర్థులకు ప్రత్యేక కేటాయింపు ఏదీ లేదు. ఓపెన్ కాంపెటిషన్ క్రింద మాత్రమే వారు పరిగణింపబడు అవకాశం వున్నది.

ii) **స్థానిక అభ్యర్థులు :** నింపవలసివున్న ఖాళీలలో ఓపెన్ కాంపెటిషన్ క్రింద మొదటి 20% ఖాళీలను నింపిన తరువాత మిగిలిన 80% ఖాళీలను కేవలం స్థానిక అభ్యర్థులను మాత్రమే మెరిట్ మరియు రిజర్వేషన్ ప్రాతి పదికగా ఎంపిక చేయాలి.

బి) **సామాజిక తరగతులకు మహిళలకు రిజర్వేషన్ :** నింపవలసివున్న మొత్తం ఖాళీలలో కొన్ని కొన్ని స్థానములు ఆయా సామాజిక తరగతులకు, మహిళలకు కేటాయించబడి వున్నవి. ఎవరెవరికి ఏయే స్థానములనేవి కమ్యునల్ రోస్టర్‌తో సూచించబడియున్నవి. వాటిని చూద్దాం.

i) **సామాజిక తరగతులకు రిజర్వేషన్ :** ఏపి స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌నందలి రూల్-22 ప్రకారము ప్రతి 100 స్థానముల రోస్టర్ యూనిట్‌లో ఆయా సామాజిక తరగతులకు స్థానములు కేటాయించబడినవి.

| వర్గము | జనరల్ | | మహిళలు | |
|---|---|---|---|---|
| ఓపెన్ కాంపెటిషన్ | 3, 5, 9, 11, 13, 15, 21, 26, 28, 31, 32, 36, 37,40, 42, 46, 48, 51, 53, 56, 57, 61, 63, 67, 73, 76, 80, 82, 86, 88, 92, 98, 100 | మొత్తం 33 | 1,6, 12, 17, 23, 30, 34, 38, 50, 55, 59, 65, 71, 78, 84, 90, 96 | మొత్తం 17 |
| షెడ్యూలు కులములు | 7,16,27,41,52, 62, 72,77,91,97 | మొత్తం-10 | 2,22,47,66,87 | మొత్తం-5 |
| షెడ్యూల్డ్ తరగతులు<br>వెనుకబడిన తరగతులు | 25, 33, 75, 83 | మొత్తం-4 | 8, 58 | మొత్తం-2 |
| గ్రూప్-ఎ | 20, 29, 54, 70, 79 | మొత్తం-5 | 4,45 | మొత్తం-2 |
| గ్రూప్-బి | 24, 35, 60, 74, 85, 95 | మొత్తం-6 | 10,49,81,99 | మొత్తం-4 |
| గ్రూప్-సి | 14 | మొత్తం-1 | | |
| గ్రూప్-డి | 39, 43, 68, 89, 93 | మొత్తం-5 | 18, 64 | మొత్తం-2 |
| గ్రూప్-ఇ | 44, 69 | మొత్తం-2 | 19, 94 | మొత్తం-2 |

ఓసి కేటగిరికి చెందిన 50 స్థానములలో వికలాంగులకు-3 (6,13,56) స్థానములు, మాజీ సైనికోద్యోగులకు (క్లరికల్ పోస్టులు)-2 (12,37) స్థానములు, ఉత్తమ క్రీడాకారులకు (శాఖాధిపతి కార్యాలయం / సచివాలయములోని క్లరికల్ పోస్టులు)-1 స్థానము కేటాయించబడి వున్నవి.

ii) **మహిళలకు రిజర్వేషన్ :** రూల్-22ఎ ప్రకారము అన్ని కేటగిరీలకు చెందిన రిజర్వేషన్ స్థానాలలో మహిళలకు 33 1/2 శాతము రిజర్వ్ చేయబడివున్నవి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఓసి కేటగిరీల వారికి కేటాయించబడిన స్థానములలో ఆయా కేటగిరీకి చెందిన మొదటి స్థానము, ఆ తదుపరి ప్రతి మూడవ స్థానము మహిళలకు రిజర్వ్ చేయబడినవి. (జిఓ నం.41 స్త్రీ, శిశు సంక్షేమశాఖ, తేది.01.08.1996) పై రెండు రకాల రిజర్వేషన్లు వర్తింపజేస్తూ కమ్యూనల్ రోస్టర్ తయారు చేయబడివున్నది.

**కొన్ని ముఖ్య నిబంధనలు :** రిజర్వేషన్ల ప్రకారము ఆయా కేటగిరీల వారికి ఆయా స్థానములు కేటాయించు సందర్భంలో రూల్-22లో పేర్కొనిన యీ క్రింది నిబంధనలను గమనంలో వుంచుకొనవలసి వున్నది.అవి -

i) వికలాంగులకు ప్రతి 100 రోస్టర్ పాయింట్ల సైకిల్‌లో క్రింది విధముగా స్థానాలను కేటాయించాలి.

| రోస్టర్ పాయింట్ | వికలాంగ తరగతి | మొదటి సైకిల్ | రెండవ సైకిల్ | మూడవ సైకిల్ |
|---|---|---|---|---|
| 6 | దృష్టిలోపం గలవారు | మహిళ | ఓసి | ఓసి |
| 31 | వినికిడి లోపం గలవారు | ఓసి | మహిళ | ఓసి |
| 56 | ఆర్థోపెడిక్ లోపం గలవారు | ఓసి | ఓసి | మహిళ |

ఆయా స్థానములకు అర్హులైన అభ్యర్థులు లేనప్పుడు వాటిని మూడు వరుస రిక్రూట్‌మెంట్ల వరకు ముందుకు తీసుకెళ్ళాలి (క్యారీ ఫార్వర్డ్) మూడవ రిక్రూట్‌మెంట్‌లో ఆయా స్థానమునకు తగిన అభ్యర్థి లభించనపుడు దానిని పరస్పర మార్పు ప్రాతిపదికన తరువాత కేటగిరి వారికి కేటాయించాలి. అట్టి కేటాయింపు చేయుటకు వీలుపడనప్పుడు సదరు స్థానమును ఓపెన్ కాంపెటిషన్ క్రింద చేర్చాలి. (జిఓ నం.252 జిఏడి; తేది.28.08.2004)

2. ఆయా రిజర్వేషన్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు సాధారణ రిక్రూట్‌మెంట్‌లో లభించనప్పుడు ప్రత్యేక రిక్రూట్‌మెంట్ (లిమిటెడ్ రిక్రూట్‌మెంట్) ద్వారా సదరు ఖాళీలను నింపాలి.

3. ప్రత్యేక రిక్రూట్‌మెంట్ తదుపరి కూడా ఆయా కేటగిరీలకు చెందిన ఖాళీలు నింపబడకపోయినట్లయితే, ప్రభుత్వ ఆసుపత్రిలో అట్టి ఖాళీలను ఓపెన్ కాంపెటిషన్ అభ్యర్థులతో నింపవచ్చును. అయితే ఆ విధంగా ఓసి ప్రాతిపదికపై నింపిన ఖాళీలకు సరిపడు ఖాళీలను తదుపరి చేపట్టే రిక్రూట్‌మెంట్‌లో ఆయా కేటగిరీల వారికి తిరిగి కేటాయించాలి. అట్టి తదుపరి రిక్రూట్‌మెంట్‌లోను సదరు ఖాళీలు నింపబడలేక పోయినట్లయితే వాటిని రెండవ తదుపరి రిక్రూట్‌మెంట్‌లో తిరిగి ఆయా కేటగిరీల వారికి కేటాయించాలి. రెండవ తదుపరి రిక్రూట్‌మెంట్‌లోను తగిన అభ్యర్థులు లభించక పోయినట్లయితే సదరు ఖాళీలను మూడవ తదుపరి రిక్రూట్‌మెంట్ లో తిరిగి ఆయా కేటగిరీల వారికి కేటాయించాలి.

మూడవ తదుపరి రిక్రూట్‌మెంట్‌లో షెడ్యూల్‌తెగ (ఎస్‌టి) ఖాళీకి తగిన అభ్యర్థి లభించనప్పుడు దానిని షెడ్యూల్ కులము (ఎస్‌సి) అభ్యర్థితో నింపవచ్చు. అట్లే ఎస్‌సి ఖాళీకి తగిన అభ్యర్థి లభించ నప్పుడు దానిని ఎస్‌టి అభ్యర్థితో నింపవచ్చు. అదే విధంగా బిసి లలో ఒక గ్రూపుకు చెందిన ఖాళీకి తగిన అభ్యర్థి లభించనప్పుడు సదరు ఖాళీని ఆ తదుపరి గ్రూపునకు కేటాయించవచ్చు.

4. పై విధంగా కేటాయించబడిన అదనపు ఖాళీలను ముందుగా నింపిన తదుపరి మాత్రమే తాజా రిక్రూట్‌మెంట్‌కు చెందిన ఖాళీలను నింపాలి.

5. గతంలో మిగిలివున్న రిజర్వుడు ఖాళీలను నింపుటకు ఉద్దేశించిన ప్రత్యేక రిక్రూట్‌మెంట్ సందర్భంలో తప్ప, సాధారణ రిక్రూట్‌మెంట్లు జరిగేటప్పుడు గతంలో మిగిలివున్న ఖాళీలతో ప్రస్తుత ఖాళీలను కలిపినను మొత్తం రిజర్వుడు ఖాళీలు 52%నకు మించరాదు. అట్టి ఒక రిక్రూట్‌మెంట్ సందర్భంలో 52%నకు మించిన రిజర్వుడు ఖాళీలను రిజర్వేషన్ వర్తించని ఖాళీలుగా అనగా ఓసి ఖాళీలుగా పరిగణించాలి. అయితే ఆ విధంగా ఒక రిక్రూట్‌మెంట్‌తో మొత్తం రిజర్వేషన్ ఖాళీలు 52%నకు మించినను, ఆయా కేటగిరీల వారి (ఎస్‌సి, ఎస్‌టి, బిసిలవారి) రిజర్వేషన్ శాతములు నిండేవరకు వారివారి రిజర్వేషన్లను కొనసాగించాలి.

6. ఒక సర్వీసులోని ఒక కేటగిరి / క్లాస్ / గ్రేడ్‌లో ఒకే ఒక పోస్టు వున్నట్లయితే అట్టి పోస్టునకు రిజర్వేషన్ నియమాలు వర్తించవు. అయితే అట్టి ఒక కేటగిరి / క్లాస్ / గ్రేడ్‌లో ఒకటికంటే ఎక్కువ పోస్టులు వుండి, ప్రస్తుత రిక్రూట్‌మెంట్‌లో ఒక ఖాళీ మాత్రమే నింపుతున్నను దానికి రిజర్వేషన్ నియమాలు వర్తిస్తాయి.

**(సశేషం)**

# సైన్సు ఎదుర్కొంటున్న సవాళ్ళు



కె.ఎల్. కాంతారావు

సైన్సు అంటే రుజువు పర్చబడినది. అది భౌతికశాస్త్ర విభాగమైనా, రసాయన శాస్త్రం, జంతుశాస్త్రం, పురాతత్వ శాస్త్రం ఏదైనా రుజువు పర్చబడిన అంశాలను సైన్సు అని శాస్త్ర ప్రపంచం అంగీకరిస్తుంది. సైన్సుకు విరుద్ధమైన అంశాలను, అంటే రుజువుపర్చలేని విషయమేమంటే అనాదినుండి నేటివరకు పాలకవర్గాలు, మత నాయకుల నమ్మకాలను మాత్రమే ప్రజలలో ప్రచారంచేస్తూ, సైన్సు విషయాలను అణచి వేయడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నారు. దీనికి కొన్ని ఉదాహరణలు పరిశీలిద్దాం.

భారతదేశంలో ప్రాచీనకాలంలోనే వైద్యశాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. చరకుడు లాంటి వైద్యశిఖామణులు రోగాలకు గల వాస్తవిక కారణాలను పేర్కొని, వాటి చికిత్సా విధానాన్ని తెలియజేసి ప్రజల మన్ననలు పొందారు. కాని ఆనాటి పాలకవర్గాలు, మత నాయకులు రోగాలకు గల వాస్తవ కారణాలను అంగీకరించక, రోగాలకు కారణాలు పూర్వజన్మలో వారు చేసుకున్న పాపాలే కారణమన్నారు. అంతేకాకుండా వాస్తవిక కారణాలు రుజువులతోసహా తెలియజెప్పిన వైద్యులను తీవ్రంగా అణగదొక్కారు. పాలక నాయకుడైన మనువు తన మనుస్మృతిలో ఒకచోట "పూయం చికిత్సా కస్య అన్నమే (వైద్యుని నుండి పొందిన ఆహారం చీము కన్నా చెడ్డది) అని అంటాడు. ఇతర మత నాయకులు కూడా మనువుకేమీ తీసిపోలేదు. వశిష్ఠుడు తన ధర్మ సూత్రాలలో "వైద్యుడు, దొంగ, చాకలి, కుమ్మరి, శూద్రులు యిచ్చిన ఆహారం ముట్టరాదు'' అని చెప్పి వైద్యులను, దొంగలను ఒకేగాటన కట్టాడు. మహాభారత రచయిత వ్యాసుడు శాంతిపర్వంలో వైద్యునికి ఆహారం పెట్టరాదు అంటాడు. ఇలా వైద్యులను నాటి పాలక, పురోహిత వర్గాలు అణచడానికి కారణం మత నాయకులు చెప్పే పరలోక వాదాన్ని వైద్యులు సమర్థవంతంగా తిప్పికొట్టి, వాస్తవిక కారణాలను ప్రజల ముందుంచడమే. చివరకు ఔషధం సేవించే ముందు హరినామస్మరణ చేయాలనీ, అప్పుడే మందు పనిచేస్తుందనే రాజీ పథకంతో వైద్యశాస్త్రాన్ని బ్రతకనిచ్చారు. కాకపోతే వైద్య పరిశోధనలను కొనసాగనివ్వలేదు.



మరో ఉదాహరణ బ్రహ్మగుప్తుడనే ఖగోళశాస్త్రవేత్త. ఈయన క్రీ॥శ॥ 8వ శతాబ్దానికి చెందినవాడు. ఈయన "బ్రహ్మసిద్ధాంతం" అనే గ్రంథాన్ని రచించారు. దానిలో మొదట్లోనే ఇలా అంటాడు. "కొంతమంది గ్రహణానికి రాహుశిరస్సు కారణం కాదని భావిస్తారు. ఇది చాలా బుద్ధిలేని ఆలోచన. ఎందుకంటే రాహువే గ్రహణానికి కారణం. కాని వరహమిహిరుడు, ఆర్యభట్టు వంటి వారు రాహువువల్ల గ్రహణం రాదని వాదిస్తారు. ఈ రచయితలు ప్రజాభిప్రాయాన్ని వ్యతిరేకించడం మానుకోవాలి." ఇలా చెప్పిన బ్రహ్మగుప్తుడు తర్వాత అదే గ్రంథంలో గ్రహణాలకు సూర్య, చంద్ర, భూమి సిద్ధాంతాన్ని వివరిస్తాడు. ఇలా బ్రహ్మగుప్తుడు పరస్పర విరుద్ధ అభిప్రాయాలు చెప్పడానికి కారణాన్ని 11వ శతాబ్దానికి చెందిన యాత్రికుడు ఆల్‌బెరూనీ ఇలా వివరించాడు. "బ్రహ్మగుప్తుడు ద్వంద్వ అభిప్రాయాలు చెప్పడానికి కారణం అతని భద్రతకు, సోక్రటీసుకు లాగా, గొప్ప ప్రమాదం రావడమే కారణమై వుంటుందని నా విశ్వాసం. అతని విజ్ఞానం, బుద్ధికుశలత, నిండు యవ్వనం ఆ ప్రమాదం ముందు ఎందుకూ పనికిరాకుండాపోయాయి." బ్రహ్మసిద్ధాంతం రాసేనాటికి అతని వయస్సు 30 సంవత్సరాలే.

మనదేశంలోనే కాదు ప్రపంచమంతటా సైన్సు పరిశోధనలనూ, నూతన ఆవిష్కరణలనూ మత నాయకులు, పాలకవర్గాల అండతో అణచివేసే ప్రయత్నం తీవ్రం చేశారు. చేస్తున్నారు. గియార్డినో బ్రూనో అనే శాస్త్రవేత్త జీవితం పరిశీలిద్దాం. బ్రూనో ఈ విశాలమైన విశ్వంలో అసంఖ్యాక నక్షత్రాలు వున్నాయనీ, ఇవి ఒక్కొక్కటీ ఒక్కో సూర్య బింబంలాంటివనీ, ప్రతిదాని చుట్టూ కొన్ని గ్రహాలు తిరుగుతు న్నాయనీ, గణిత, ఖగోళ శాస్త్ర పరిశోధనల ద్వారా నిరూపించాడు. అంతేకాదు మన భూమిచుట్టూ సూర్యుడు తిరగటం లేదనీ, సూర్యుడనే నక్షత్రం చుట్టూ భూమి తిరుగుతున్నదనీ లెక్కల ద్వారా కోపర్నికస్ అనే శాస్త్రవేత్త నిరూపించిన విషయాన్ని బలపరచి ప్రచారం చేయసాగాడు. అప్పటి వరకు చర్చి నాయకులు ప్రచారం చేస్తున్న "సూర్యుడే భూమి చుట్టూ తిరుగుతున్నాడు" అనే సిద్ధాంతాన్ని ఈ కొత్త సిద్ధాంతం తోసిపుచ్చింది. బైబిల్‌లో చెప్పబడిన విషయాన్ని తిరస్కరించింది. దానితో మత నాయకులకు తీవ్రంగా కోపమొచ్చింది. మత గ్రంథాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నందుకు దండనగా, వారు బ్రూనో మరణదండన 1600 ఫిబ్రవరి 17న అమలు జరిపారు. ఆయన్ని సజీవ దహనం చేశారు. అలా ఒక శాస్త్రీయ సత్యాన్ని వెలుగుచూడనీయకుండా వుండే ప్రయత్నాన్ని మతనాయకులు చేశారు.

పాలకవర్గాలు సైన్సు పురోగతిని అంతగా ఆటంక పరచాలని ఎందుకు ప్రయత్నించాయి? ప్రయత్ని స్తున్నాయి? ఈ అంశాన్ని పరిశీలిస్తే కొన్ని దిగ్భ్రాంతికర విషయాలు బయటపడుతున్నాయి. అనాదినుండీ పాలకవర్గాలు ప్రజల కష్టార్జితాన్ని పీల్చిపిప్పి చేస్తు న్నాయి. దానివలన ప్రజలలో ధనిక, బీద అంతరాలు పెరుగుతున్నాయి. దానితో పేదలలో క్రమంగా బీదరికానికి కారణా లేమిటనే ప్రశ్న. ఇందుకు సమాధానంగా పాలకవర్గాల దోపిడీ అనే విషయం బయటకొచ్చే ప్రమాదముంది. అందువలన పాలకవర్గాల ప్రజల కష్టాలకు కారణాలు పూర్వజన్మలో వారు చేసుకున్న పాపాలలో లేక భగవంతుడి కరుణవలన మరణానంతరం అన్ని సుఖాలూ కల్గిన స్వర్గలోక రాజ్యం ప్రాప్తిస్తుందనో ప్రచారం చేశాయి. అందుకనుగుణంగా మత గ్రంథాలు సృష్టించాయి. అయితే సైన్సు పరిశోధనా ఫలితాలు ఈ మత గ్రంథాలు చెప్పిన అంశాలలోని బూటకాలు బయటపెట్టాయి. దానితో ప్రతిసారీ మత నాయకులకు కోపమొచ్చింది. సైన్సు విజయాల ప్రచారానికి ఆటంక పరుస్తూ వచ్చారు. ప్రజలలో మూఢనమ్మకాల ప్రచారానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. దీనికి తిరుగులేని రుజువు క్రీ॥పూ॥ మూడవ శతాబ్దంలో కౌటిల్యుడు ఇలా అంటాడు. "రాజుకు మూఢ నమ్మకాలు వుండకూడదు. కాని అతడు ప్రజలలో మూఢనమ్మకాలు పెంచడానికి నిరంతరం ప్రయత్నించాలి. ఉదాహరణకు రాజు తన గూఢచారులచే ఒక ప్రదేశంలో ఒక దేవుని ప్రతిమ పాతిపెట్టించాలి. తర్వాత ఆ దేవుడు తనకు కలలో కన్పించి తన ఉనికిని తెలియజేసి నట్లుగా ప్రచారం చేయాలి. అప్పుడు ప్రజలందరూ ఆ దేవ విగ్రహం కోసం వెతికేట్లు చేయాలి. ఆ సమయంలో రాజుగారి గూఢచారి ప్రజలతో కలిసి వెదుకుతున్నట్లుగా నటించి ఆ విగ్రహాన్ని వెలికితీయాలి.

## ఉత్తరాంధ్రలో సాహిత్య సంబరాల వేదిక

# వైజాగ్ ఫెస్ట్-2015

పుస్తక ప్రదర్శనలు, సాహిత్య సభలు, వైజ్ఞానిక ప్రదర్శనలు, చరిత్రలు, దేశ, రాష్ట్ర, ప్రాంతీయ సంస్కృతీ సంప్రదాయాలు... అన్నీ ఒకచోట విశాఖ ఎయు ఇంజనీరింగ్ కళాశాలలో సుందరంగా తీర్చిదిద్దారు. ఏప్రిల్ 10 నుండి 19 వరకు ఈ ఫెస్ట్‌ను వేలాదిమంది సందర్శించారు.

సర్ సివిరామన్ విజ్ఞాన ప్రాంగణం అద్భుత సైన్స్ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకొంది. బాలలనుండి వృద్ధులవరకూ కిటకిటలాడింది. సాంస్కృతిక వేదికలో 10 రోజులపాటు ప్రతిరోజూ వీధి నాటికలు, సాంప్రదాయ నృత్యాలు, హాస్యవల్లరులు ప్రజలను ఆకట్టుకొన్నాయి. ప్రపంచీకరణ పరిణామాల నుండి సామాన్యుని కర్తవ్యాల వరకు సన్నివేశాలుగా కళ్ళ ముందు సాక్షాత్కరించాయి. అలాగే పుస్తక ప్రదర్శన అరుదైన పుస్తకాలతో అలరించింది. అన్ని ప్రచురణ సంస్థలు స్టాల్స్ పెట్టి పుస్తక ప్రియులకు స్వర్గం చూపించాయి. గురజాడ సాహిత్యవేదిక సమకాలీన సాహిత్య ధోరణులకు అద్దంపట్టింది. అనేక నూతన పుస్తకాల ఆవిష్కరణ, 200 మందికి పైగా సాహిత్యకారులు ప్రసంగించడం ప్రేక్షకుల్ని పులకరింపజేసింది. ప్రపంచీకరణ,



తెలుగుభాషా వికాసం, మీడియా, వర్తమాన సాహిత్య ధోరణులు లాంటి విషయలే కాదు జీవితపు అనేక పార్శ్వాల్ని వారి ప్రసంగాలు మనముందు ఆవిష్కరింపజేశాయి.

మేధావివర్గం, మధ్య తరగతి జీవులు, విద్యార్థులు విశేష సంఖ్యలో వైజాగ్ ఫెస్ట్‌కు తరలివచ్చారు. సంభ్రమాశ్చర్యాలతో తిలకించారు. సాహితీవేత్తలు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్ర ఉద్యమకారులు, మేధావులు, కళాకారులు ఈ కార్యక్రమ ఏర్పాటులో, నిర్వహణలో కీలక కృషి చేశారు. వీరి కృషి వేలాదిమంది హృదయాల్లో నూతన భావాల వెలుగురేఖల్ని నింపింది.

---

తర్వాత ఆ విగ్రహ ప్రతిష్ఠ కోసం, జాతరల కోసం రాజు ప్రజల నుండి విరాళాలు పోగుచేయాలి. అప్పుడు రాజుగారి ఖజానా నిండు తుంది. ప్రజలలో దైవభక్తి పెరుగుతుంది. దీనిని అనుమానించిన వ్యక్తులను రాజు గూఢచారుల ద్వారా పాములతో కరిపించి, వారి మరణానికి కారణం దైవాగ్రహమని ప్రచారం చేయాలి" ఇలా అనాది నుండి పాలకవర్గాలు, ఒక ఖచ్చితమైన కారణంతో సైన్సు విజయాలను ఆటంకపరుస్తున్నారు. అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేస్తున్నారు.

ఈ దృక్పథానికనుగుణంగానే ఈనాడు కొందరు సైన్సు పేరుమీద సూడోసైన్సు ప్రచారం చేస్తున్నారు. సైన్సు విజయాలను మతానికి ఆపాదిస్తున్నారు. దీనికి ప్రధానమంత్రి స్థాయినుండి అండ లభిస్తోంది. ఉదాహరణకు ఇటీవల ప్రధాని మోడీ ఒక వైద్యుల సమావేశంలో మాట్లాడుతూ మన దేశంలో అతి ప్రాచీన కాలంలోనే వినాయకుడికి ఆయన తల బదులు ఏనుగు తల అమర్చబడిందనీ, ఇది అనాటికే మన దేశంలో ప్లాస్టిక్ సర్జరీ అనే గొప్ప సైన్సు మనవాళ్ళకు తెలుసునని నిరూపిస్తోందనీ అన్నారు. మరో విమాన పైలట్ సైన్సు కాంగ్రెస్ మహాసభలో మాట్లాడుతూ క్రీ॥పూ॥ 7000 సంవత్సరాలనాడే భారత దేశంలో ఇతర గ్రహాలకు వెళ్ళగలిగే విమానాలు తయారయ్యాయని అన్నాడు. ఇలా అనేక అంశాలను ఇటీవల పాలకపార్టీ ప్రముఖులు ప్రస్తావిస్తున్నారు. వినాయకుడి కథ ఏ కాలంలో జరిగిందని పురాణాలు చెబుతున్నాయి? కృతయుగంలో ఇప్పటికి 21 లక్షల 60వేల క్రితం కృతయుగం అంతమైందని పురాణాలు చెబుతున్నాయి. మరి 21 లక్షల ఏళ్ళ క్రితం మానవ నాగకరిత ఎలా వుండేదని పురావస్తు శాస్త్రజ్ఞులు నిరూపించారు. ఆనాడు మానవుడికి రాళ్ళతో పరికరాలు తయారుచేసుకొని జంతువులతో ఆహారం కోసం నిరంతరం పోరాటం చేయడం తప్పితే మరేమీ తెలియదని రాతి పరికరాలు నిరూపిస్తు న్నాయి. మన దేశంలో కూడ 20 లక్షల ఏళ్ళనాటి రాతి పరికరాలు తప్పితే మరేమీ దొరకలేదు. మరి ఆనాడు ప్లాస్టిక్ సర్జరీ మనోళ్ళకు తెలుసని చెప్పడం నిరూపించబడిన సైన్సును అవమానించడం కాదా?

అలాగే క్రీ॥పూ॥ 7000 నాడే గ్రహాల మధ్య తిరిగే విమానాలున్నా యని చెప్పడం సైన్సు విజయాలను అవహేళన చేయడమే. ఆనాడు భారతీయులు పశుపోషణ, వ్యవసాయం మాత్రమే నేర్చుకొన్నారు. అలాంటి వారికి గ్రహాంతర నౌకల నిర్మాణం తెలుసని చెప్పడం డంబాలు కొట్టుకోవడం కాదా? వెనుకటికి ఒకడు మా నాన్నకి 30 ఏళ్ళ వయస్సులో చిక్కటి బవిరిగడ్డం వుందంటే, రెండోవాడు మా నాన్నకు మూడేళ్ళ వయస్సులోనే బవిరిగడ్డం వుందన్నాడట. అలా అశాస్త్రీయ విషయాలు మాట్లాడటం వలన శాస్త్ర విజ్ఞానాన్ని మాత్రమే అంగీకరించే ప్రపంచం ఎదుట మన దేశాన్ని హేళన చేయడం కాదా? ఇది ఆశిష్ నంది కోరినట్లు మన ప్రజలను సైన్సు ఆధిపత్యాన్ని అంగీకరించే దృక్పథం నుండి, పునాదిలో మతాన్ని కలిగిన దృక్పథానికి మరల్చడం కాదా? ఇలా సైన్సు ప్రగతిని ఆటంకపరచి, మూఢనమ్మకాల వైపునకు సమాజాన్ని మరల్చాలనే శక్తుల విషయంలో సైన్సు ఉద్యమకారులు మరింత అప్రమత్తంగా వుండి ప్రజలను నిరంతరం జాగృతం చేయాలి. లేకపోతే పాలకవర్గాలు ప్రజలను నిరంతరం మూఢనమ్మకాలలో ముంచి, తమ వర్గదోపిడీ కొనసాగించే ప్రమాదం వుంది.

### SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారి చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయబడుతుంది. పోస్టు అయిన వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరైట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. మీరు చేయవల్సింది పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥ / 10 సం॥ / ఏజెన్సీ ఏదని వివరంగా తెలపగలరు. **- సంపాదకవర్గం**

- శ్రీదేవి

# ఏదీ "రక్షణ"

అరగంట ఆలస్యంగా 6వ నంబరు ఫ్లాట్‌ఫాం పై వచ్చి ఆగిన 'సింహపురి' ఎక్స్‌ప్రెస్‌లోకి ప్రయాణీకులంతా హడావిడిగా ఎక్కసాగారు. మొదటగా ఉండేసీటు కావడం, పైగా లగేజికూడా ఏమీలేకపోవడంతో అందరికన్నా వెనుకగా నింపాదిగా ఎస్-5లోకి ఎక్కింది సుమతి. రెండు పెద్ద పెద్ద సూట్‌కేస్‌లను సీట్లకింద తన తమ్ముడి సహాయంతో సర్దుతున్న యువతిని చూసి ఫారిన్ నుంచి వస్తోంది కాబోలనుకుని ప్రక్కగా నిలబడి వారు సర్దడం అవగానే సీట్లోకూర్చుంది. ఆ యువతి తన 3 సం॥ల బాబుతో వెళ్ళి 8వ నంబరు సీట్లో కూర్చోవడంతో మిగిలిన వారు ఎవరొస్తారో అనుకుంది సుమతి.

7వ నంబరు సీటు ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌ది అవడంతో హమ్మయ్య, భయంలేదు అనుకుంది సుమతి. ఆ యువతి, ఆమె తమ్ముడు, కానిస్టేబుల్‌తో కబుర్లలో పడ్డారు. ఇంతలో 6గురు ప్రయాణీకులు హడావిడిగా ఎక్కి సీట్ల వేటలో పడ్డారు. వారివి తన వద్ద ఉండే సీట్లు కావడం, రాత్రంతా వారితో కలిసి ప్రయాణించాలి కాబట్టి వారిని ఆసక్తిగా గమనించసాగింది సుమతి. ఆ ఆరుగురిలో ఇద్దరు మగవాళ్ళకి ఎస్-2లో 4గురు ఆడవాళ్ళకి ఇక్కడ ఎస్-4లో సీట్లురావడంతో ఎలాగా అని కంగారు పడుతున్నారు. పైగా వారికి కేటాయించిన 4 సీట్లలో ఒకటి కూడా లోయర్ బెర్త్ లేకపోవడంతో వారిలో కొంచెం పెద్ద వయసున్న స్త్రీ పైకి ఎలా ఎక్కాలా అని మరింత కంగారుపడుతోంది.

ఆమె కంగారు చూసిన సుమతి అడక్కుం డానే "నాది లోయర్ బెర్త్ మీరు పడుకోండి. నేను పైకి వెళ్తాను" అని చెప్పగానే ఆమె సంతోషించి ఆప్యాయంగా మాటలు కలిపింది. వారిది తమ ఊరి దగ్గరే కావడంతో ఉత్సాహంగా కబుర్లలో పడింది సుమతి. మగవారిద్దరూ ఎలాగా అని ఆలోచిస్తూంటే వారికి ధైర్యం చెప్పి పంపింది సుమతి. రైలు బయలు దేరింది. ఇంతలో 2వ నంబరు బెర్త్‌కు చెందిన 17,18 సం॥ల వయసున్న అమ్మాయిని వాళ్ళ నాన్న కాబోలు తీసుకువచ్చి వదిలి టిసి వస్తే ఎస్-2లో టిక్కెట్ చూపిస్తానని చెప్పమని రిక్వెస్ట్ చేస్తే సరేనంది సుమతి.

అప్పటికే 12 గం॥ కావస్తుండడంతో ఎవరి బెర్త్‌పైకి వారు చేరసాగారు. సహజంగా దొంగలంటే భయపడే సుమతి ఎదురుగానే రైల్వే కానిస్టేబుల్ ఉండడంతో ధైర్యంగా ఫీలై నిద్రకుపక్రమించింది.

క్రమంగా అందరూ నిద్రలోకి జారుకున్నారు. ఎంట్రన్స్ దగ్గర వున్న బల్బ్ వెలుతురు కళ్ళపై పడుతుండడంతో ఎప్పటికోగాని నిద్ర పట్టలేదు సుమతికి. హఠాత్తుగా మాటలు వినిపించడంతో మెలకువ వచ్చింది సుమతికి. 8వ నంబవరు బెర్త్ మీది యువతి "నిద్రపోతుంటే ఏంటి డిస్టబెన్స్, అవతలికి వెళ్ళొచ్చుగా" అని అంటుంటే బహుశా వాళ్ళ బాబునేమో అనుకుంది కాని కానిస్టేబుల్ ప్రక్కనే తచ్చాడుతుండ దంతో అనుమానం వచ్చింది. నిశ్శబ్దంగా కానిస్టేబుల్‌నే గమనించ సాగింది. అందరూ నిద్రపోతున్నా కానిస్టేబుల్ మీది అనుమానంతో సుమతికి నిద్రరాలేదు.



కొద్ది సేపటికి ఆ కానిస్టేబుల్ నెమ్మదిగా 2వ నవంబర్ బెర్త్‌దగ్గరగా వచ్చి నిలబడి నిద్ర పోతున్న ఆ అమ్మాయిని నఖశిఖ పర్య ంతం గమనిస్తూ ఉన్నాడు. అప్పుడప్పుడూ 5వ నంబర్ బెర్త్‌వైపు చూస్తూ ఆనందిస్తున్నాడు. ఇందాక ఆ యువతి తిట్టింది ఇతన్నే అని నిర్ధారించు కుంది సుమతి.

చలి లేకపోయినా ప్రయాణంలో దుప్పటి అవసరం తెలిసి అమాయకపు ఆడవారు ఆదమరిచి నిద్రిస్తూ ంటే వాడి చూపులు వారి అంగాంగాన్ని స్పృశిస్తు ంటే సుమతికి కంపరం గా అన్పించింది. రక్షకభటుడి యూనిఫాం ఒంటిమీద ఉండగానే వాడి మనసులోకి వికృతత్వం వికటాట్టహాసం చేస్తున్నట్లన్పించింది. మసక వెలుతుర్లో వాడి కళ్ళలోని కాంక్ష చూసి ట్రైన్ కాకుండా నిర్భయ ఘటనలోలాగా ఒంటరి ఆడ పిల్ల అయ్యుంటే ఏం జరిగేదో ఊహించుకోగానే ఒళ్ళు జలదరించింది. పై బెర్త్‌మీదికి వచ్చి మంచిపని చేశానని అన్పించింది.

అందరం ఉన్నాం కదా ఇంతకన్నా ఏం చేస్తాడులే అన్పించినా చేసేదేమీ తక్కువకాదు కదా! ఎవరో ఒకరు లేచి తిడితే బావుండు. అందరం తలోచెయ్యివేసి తందాం అన్పించింది. వాడి చూపుల దాడి కొనసాగుతూనే ఉంది. దాదాపు 3.30 ని॥ సమయంలో మరొక కానిస్టేబుల్ వచ్చి "నేను చూస్తాను ఎస్-5లో ఖాళీ ఉంది వెళ్ళి పడుకో" అని చెప్పేసరికి వెళ్ళిపోయాడు. వీడేం చూడబోతున్నాడో అనుకున్న సుమతి అతను 7వ నంబవర్ బెర్త్‌పై కూర్చోవడంతో హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంది.

ఏ అనర్థం జరగలేదని ఆనందపడాలో, జరిగిన దాన్నైనా ఎందుకు మౌనంగా భరించామని బాధపడాలో అర్థంకాని స్థితిలో ఆలోచిస్తూ నిద్రపట్టక అశాంతిగా కదలసాగింది సుమతి.

వేకువన 5 గం॥ కూడా కాకముందే ప్రయాణీకుల్లో సందడి మొదలైంది. తన తోటి ఆడవాళ్ళు రాత్రి ఆ కానిస్టేబుల్ వికృత చేష్టల గురించి చెప్పుకుంటుంటే విన్న సుమతి ఆశ్చర్యపోయింది. మెలకువగా ఉండే ఇదంతా ఎందుకు భరించారని ప్రశ్నించిన సుమతికి "ఆ ఎందుకులే గోల" అని వారిచ్చిన సమాధానం మరింత నిరుత్సాహం కలిగించింది. అతివల నిస్సహాయతను తలుచుకొని బాధ, ఉక్రోశం, ఏదో తెలియని కోపం, ఎవరి మీదో కసి ఇలా ఎన్నెన్నో భావాలతో అన్యమనస్కంగానే మిగిలిన ప్రయాణం ముగించి గమ్యం చేరింది సుమతి.

# నవ్యాంధ్ర నిర్మాణంలో ప్రభుత్వరంగ భాగస్వామ్యం పెరగాలి




ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న తిరుపతి మహతి ఆడిటోరియంలో నవ్యాంధ్ర నిర్మాణంలో ఉద్యోగుల భాగస్వామ్యం అనే అంశంపై జెఏసి చైర్మన్ జి.అశోక్‌బాబు అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. అతిథులుగా రాష్ట్ర మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఐ.వై.ఆర్. కృష్ణారావు, స్థానిక రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

సభాధ్యక్షులు పి.అశోక్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగులమంతా ప్రజలకు, ప్రభుత్వానికి జవాబుదారీగా పనిచేస్తామని, అవినీతి నిర్మూలన ప్రభుత్వ వైపునుంచే ప్రారంభం కావాలని, ఉద్యోగుల బదిలీలలో ప్రజా ప్రతినిధులు జోక్యం ఉండరాదని, ఏసిబి కేసులు త్వరితగతిన తేల్చాలని అన్నారు.

సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర జెఏసి తరపున ప్రధాన డిమాండ్లు ప్రభుత్వాన్ని ఒప్పించి సాధించుకున్నందుకు సంతృప్తిగా ఉందన్నారు. అదే విధంగా ప్రభుత్వం మన డిమాండ్లు నెరవేర్చినందుకు వారికి కూడా సంతోషంగా ఉందన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణంలో ఉద్యోగుల భాగసామ్యం అన్నపుడు ప్రభుత్వాధినేత దగ్గరి నుండి నాల్గవ తరగతి ఉద్యోగుల వరకు అందరూ ప్రజలకు సేవకులుగా, జవాబుదారీగా ఉండాలన్నారు. గత 20 ఏండ్లుగా దేశంలో అమలు జరిగిన సంస్కరణలు ప్రభుత్వరంగాన్ని దెబ్బతీశాయని అందుకే ప్రజలకు, ఉద్యోగులకు సంస్కరణలు అంటే భయమేస్తుం దన్నారు. నూతన ఆంధ్రప్రదేశ్‌లో చేసే సంస్కరణలు ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయాలని, ఆయా రంగాలలో వ్యవస్థీకృత లోపాలు సరిదిద్దాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే రంగాలుగా తీర్చి దిద్దాలని, మేము అలాంటి ప్రభుత్వ రంగాన్నే కావాలని కోరుకుంటామని స్పష్టంచేశారు. ఉద్యోగులుగా నిజాయితీగా పనిచేయడంతోపాటు ప్రభుత్వరంగ వ్యవస్థలో లోపాలు సరిదిద్దితే ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు. రాజధాని నిర్మాణంతోబాటు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు. పాఠశాల విద్య, ఉన్నత, సాంకేతిక విద్యారంగంలో మరియు ఇతర ప్రభుత్వ రంగాలలో మంచి సర్వీసునందిస్తున్న ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. అదే విధంగా మంచి సర్వీస్ ప్రొవైడరీగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రజలు ఆదరిస్తు న్నారన్నారు.

**ఐ.వెంకటేశ్వర రావు**
జెఏసి సెక్రటరీ జనరల్

అమెరికాలో కామన్‌స్కూల్ విధానం ఉందని, మనదేశం, రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని మేముకోరుకుంటున్నామన్నారు. ఒక మంత్రి సంక్షేమ హాస్టళ్లు మూసివేస్తామని చెబుతున్నారని, మరోమంత్రి క్లస్టర్ స్కూల్ పెడతామంటున్నారని చెబుతూ గ్రామ బడులను ఏమి చేయదలచారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అవినీతి గురించి చర్చించేటప్పుడు ఎక్కడి నుంచి ప్రారంభించాలన్న చర్చ జరుగుతుందని రాష్ట్రాధినేత దగ్గర నుండి క్రింది వరకు మాట్లాడుకోవాలని, సరిచేసుకోవాలని అన్నారు. ఇటీవల కృష్ణ, గుంటూరు, తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఒక ప్రముఖ పత్రిక చేసిన విశ్లేషణను ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు పరిశీలించుకోవాలని ఎత్తిచూపారు.

కో-చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూశాఖపై ఒత్తిడి తగ్గించడానికి ఉన్నతస్థాయి కమిటీ వెయ్యాలన్నారు. సమ్మె కాలానికి 81 రోజులు ప్రత్యేక సెలవుగా మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన రాజధాని నిర్మాణానికి జెఏసి పదవ పిఆర్‌సి అరియర్లలో ఒక నెల బకాయిలలో సగం అరియరు 200 కోట్లు ఆర్థిక సహకారాన్ని ప్రకటించింది. ప్రభుత్వం ఎప్పుడు అరియర్లు చెల్లిస్తే అప్పుడే ఈ రికవరీ జరుగుతుం దని జెఏసి తెలిపింది.

అనంతరం సభలో పాల్గొన్న వారితో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. గ్రామ రెవిన్యూ సంఘం నాయకులు మాట్లాడుతూ మా తప్పులు సరిచేసుకొంటామని చెబుతూ రాజకీయ జోక్యం ఉండ కూడదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ ఉద్యోగుల విషయంలో గతంలో మాదిరిగా కాకుండా స్నేహపూర్వకంగా వ్యవహరిస్తున్నామని, వారు అడిగిన డిమాండ్లు తమ ప్రభుత్వం పరిష్కరించిందని చెప్పారు. అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామని చైనా, సింగపూర్ వంటి దేశాలు ప్రభుత్వ రంగం ద్వారా గొప్ప అభివృద్ధి సాధించాయి. జపాన్ ప్రైవేట్ రంగంతో అభివృద్ధి సాధించిందని, ప్రభుత్వ రంగాలు లాభాలు సాధించే విధంగా నడపాల్సి ఉందని అన్నారు. బండ చాకిరీ చేయనక్కరలేదు. తెలివి తేటలతో బ్రతుకుదాం పనిచేద్దాం అన్నారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం అన్ని రంగాలలో ఉపయోగించు కుందామన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటె అభివృద్ధి సాధించుదాం అన్నారు. ప్రతిరంగంలో చేయవల్సిన మార్పులపై నాయకులతో చర్చిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కో-చైర్మన్లు కె.నర్సింహారెడ్డి, ఎం.కమలాకర రావు, ఎన్.రఘురామ్‌రెడ్డి, వై.ఉదయభాస్కరరావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, జి.హృదయరాజు, యేగేశ్వరరెడ్డి, జిల్లాల చైర్మన్లు, సెక్రటరీలు, 3000మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పాల్గొన్నారు.



# రివైజ్డ్ పే స్కేల్స్-2015

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 10వ వేతన సవరణ సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌పిఎస్ -2015 ఉత్తర్వులు జారీచేసింది. జిఓ ఎంఎస్ నం.46, ఫైనాన్స్ తేది.30.04.2015 ద్వారా సవరణ వేతన స్కేళ్ళు, జిఓ ఎంఎస్ నం. 47 ఫైనాన్స్, తేది.30.04.2015 ద్వారా కరువుభత్యం (డిఏ), జిఓ ఎంఎస్ నం.48 ఫైనాన్స్, తేది.30.04.2015 ద్వారా ఇంటి అద్దె అలవెన్సు (హెచ్ఆర్ఏ), జిఓ ఎంఎస్ నం.49 ఫైనాన్స్ తేది.30.04. 2015 ద్వారా సిటి కాంపెన్సేటరీ అలవెన్సు (సిసిఏ) ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ఉత్తర్వులలో ముఖ్యాంశాలు గురించి తెలుసుకుందాం.

**రివైజ్డ్ పే స్కేళ్ళు 2015 :** జిఓ ఎంఎస్ నం.46 ఫైనాన్స్, తేది. 30.04.2015 ప్రకారం. 1. నూతన వేతన స్కేళ్ళు 43% ఫిట్‌మెంట్‌తో 2013 జులై 1 నుండి అమలులోకి వస్తాయి. 2. జులై 1,2013 నాటి కరువు భత్యం (డిఏ) 63.344%ను మూల వేతనంలో విలీనం చేస్తారు. 3. 2013 జులై 1 నుండి 2014 జూన్ 1 వరకు కాలాన్ని నోషనల్‌గా పరిగణిస్తారు. 4. 2014, జూన్ 2 నుండి ఆర్థిక ప్రయోజనాన్ని కల్పిస్తారు. 5. 2015 ఏప్రిల్ నెల నుండి నగదు రూపంలో చెల్లిస్తారు. 6. 2014 జూన్ 2నుండి మార్చి 2015 వరకు చెల్లించవలసిన వేతన బకాయిల చెల్లింపుపై విధివిధానాలు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా తెలుపుతారు. 7. 2014 జనవరి 1 నుండి జూన్ 1 వరకు చెల్లించిన మధ్యంతర భృతి (ఐఆర్) రికవరీ చేయరు. 8. 2014, జూన్ 2 నుండి చెల్లించిన ఐఆర్‌ను ఆర్థిక ప్రయోజనం నుండి మినహాయిస్తారు. 9. ప్రస్తుత ఏఏఎస్ క్రింద ప్రయోజనం పొందుతున్న వారికి ఇకపై కూడా నిబంధనల మేరకు అదే విధమైన ఏఏఎస్‌ను వర్తింప చేస్తారు. 10. ఉద్యోగుల వేతన స్థిరీకరణ, బకాయిల చెల్లింపులు అన్ని సమగ్ర ఆర్థిక విధానం (సిఎఫ్ఎంఎస్)లో భాగమైన హ్యూమన్ రిసోర్సు మేనేజ్‌మెంట్ (హెచ్ఆర్ఎం) మాడ్యూల్స్‌ద్వారానే చేస్తారు.



**యన్.కుమార్ రాజా**
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

**వేతన స్థిరీకరణ విధానము :** (1) 01.07.2013 నాటికి పొందుతున్న మూలవేతనము. (ఇంక్రిమెంట్ తేదీ నాటికి ఆప్షన్ గురించి ప్రస్తుత ఉత్తర్వులలో లేదు) (2) 01.07.2013 నాటి కరువు భత్యం 63.344%. (3) మూలవేతనంపై 43% ఫిట్‌మెంట్ వలన వచ్చే మొత్తం.

ఈ మూడు అంశాలను కలుపగా వచ్చిన మొత్తాన్ని 2015 నూతన వేతన స్కేలులో తదుపరి పై స్టేజి వద్ద స్థిరీకరిస్తారు.

పై విధానం ద్వారా లెక్కించిన వేతనము నూతన వేతన స్కేళ్ళలో సంబంధిత పోస్టు స్కేల్ ప్రారంభ వేతనం కంటే తక్కువగా ఉంటే ప్రారంభ వేతనం వద్ద స్థిరీకరించబడుతుంది. పోస్టు స్కేల్ తుది వేతనం కంటే ఎక్కువగా ఉంటే తుది వేతనం వద్ద స్థిరీకరించి, మిగిలిన మొత్తాన్ని పర్సనల్ పే గా చూపుతారు.

**ఇంక్రిమెంట్ తేది :** 01.07.2013న మూలవేతన స్కేళ్ళలో స్థిరీకరణ పొందిన తదుపరి ఉద్యోగి నార్మల్ ఇంక్రిమెంట్ తేది తదుపరి ఇంక్రి మెంట్ తేదీగా పరిగణించబడుతుంది.

ఒకవేళ ఒక ఉద్యోగి యొక్క వేతన స్థిరీకరణ, అదే కేడరులో పని చేయుచున్న జూనియర్ యొక్క వేతన స్థిరీకరణతో సమానమై అతని ఇంక్రిమెంట్ తేది ముందున్న, ఆ ఉద్యోగి యొక్క తదుపరి ఇంక్రిమెంట్ తేది జూనియర్ ఇంక్రిమెంట్ తేది అవుతుంది. (6 జి(i), స్టెప్అప్, స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు కొనసాగింపు ప్రస్తుత ఉత్తర్వులలో పేర్కొనలేదు.)

**మాస్టర్ స్కేల్ :** రూ. 13000-390-14170-430-15460-470-16870-510-18400-550-20050-590-21820-640-23740-700-25840-760-28120-820-30580-880-33220-950-36070-1030-39160-1110-42490-1190-46060-1270-49870-1360-53950-1460-58330-1560-63010-1660-67990-1760-73270-1880-78910-2020-84970-2160-91450-2330-100770-2520-110850. 32 గ్రేడ్స్‌ను కలిగి ఉంది.

**ఆర్‌పిఎస్ 2015 వర్తించే ఉద్యోగులు :** నూతన వేతన స్కేళ్ళు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థలు, పాలిటెక్నిక్‌తోసహా అన్ని రకాల ఎయిడెడ్ విద్యాసంస్థలు, వర్క్ ఛార్జ్‌డ్ వ్యవస్థల్లో 2010 ఆర్‌పిఎస్‌లో రెగ్యులర్ పే స్కేల్ పొందుతున్న ఉద్యోగులకు వర్తిస్తాయి.

**కరువు భత్యం (డిఏ) :** జిఓ ఎంఎస్ నం.47; తేది.30.04.2015 ప్రకారం 01.01.2014 నుండి నూతన డిఏ అమలు అవుతుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 01.01.2014 నుండి మంజూరు చేసే ప్రతి 1% డిఏలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 0.524% డిఏ ఇవ్వాలన్న వేతన సవరణ సంఘం సూచనమేరకు నూతన డిఏ ఈ దిగువ తెలిపిన విధంగా అమలు అవుతుంది.

| అమలు తేదీ | కేంద్ర ప్రభుత్వ డిఏ | 2015 ఆర్‌పిఎస్‌లో డిఏ డిఏ | డిఏ(క్యుములేటివ్) |
|---|---|---|---|
| 01.01.2014 | 10% (90-100) | 5.24% | 5.24% |
| 01.07.2014 | 7% (100-107) | 3.668% | 8.908% |

**ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) :** జిఓ ఎంఎస్ నం.48; తేది.30.04.2015 ప్రకారం 2014 జూన్ 2 నుండి నూతన ఇంటి అద్దె భత్యం అమలు అవుతుంది. 2015 ఏప్రిల్ 1 నుండి నగదుగా చెల్లించబడుతుంది.

1) **30% హెచ్ఆర్ఏ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వారికి గరిష్టంగా 20వేలు మించకుండా వర్తిస్తుంది.

2) **20% హెచ్ఆర్ఏ :** అనంతపురం, ఏలూరు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు, నంద్యాల, నెల్లూరు, ఒంగోలు, ప్రొద్దుటూరు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విజయనగరం.

3) **14.5% హెచ్ఆర్ఏ :** శ్రీకాకుళం, పలాస, కాశీబుగ్గ (శ్రీకాకుళం జిల్లా), పార్వతీపురం, బొబ్బిలి (విజయనగరం), తుని,సామర్లకోట పిఠాపురం, మండపేట, అమలాపురం (తూర్పుగోదావరి), తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం, నర్సాపూర్, పాలకొల్లు (పశ్చిమ గోదావరి), జగ్గయ్యపేట, నూజివీడు, గుడివాడ, మచిలీపట్నం (కృష్ణా), మాచర్ల, పిడుగురాళ్ల, తాడేపల్లి, మండళగిరి, సత్తెనపల్లి, వినుకొండ, నర్సరావుపేట, చిలకలూరిపేట, తెనాలి, పొన్నూరు, బాపట్ల, రేపల్లె (గుంటూరు జిల్లా), మార్కాపురం, చీరాల, కందుకూరు (ప్రకాశం జిల్లా), కావలి, గూడూరు, వెంకటగిరి (నెల్లూరు జిల్లా), బద్వేల్, జమ్మలమడుగు, పులివెందుల, రాయచోటి, రాజం పేట (కడప జిల్లా), ఎమ్మిగనూరు, ఆదోని, డోన్ (కర్నూలు), రాయదుర్గం, గుంతకల్లు, తాడిపత్రి, ధర్మవరం, కదిరి, హిందూ పురం (అనంతపురం), శ్రీకాళహస్తి, మదనపల్లి, నగరి, పుత్తూరు, పుంగనూరు, చిత్తూరు, పలమనేరు (చిత్తూరు)

4) **12% హెచ్ఆర్ఏ :** మిగలిన అన్ని ప్రాంతాలు.

గ్రేటర్ హైదరాబాద్ మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో పనిచేసే వారికి హెచ్ఆర్ఏ గరిష్ట పరిమితి రూ.15000గా ఉంటుంది.

**సిటీ కాంపెన్సేటరీ అలవెన్స్ (సిసిఏ) :** జిఓ ఎంఎస్ నం.49; తేది. 30.04.2015 ప్రకారం 2014 జూన్ 2 నుండి నూతన సిసిఏ అమలు అవుతుంది. 2015 ఏప్రిల్ 1 నుండి నగదుగా చెల్లించబడుతుంది.

| సవరించిన వేతన స్థాయి | జిహెచ్ఎంసి | గ్రేటర్ విశాఖ, విజయవాడ | మిగత మున్సిపాల్టీలు |
|---|---|---|---|
| రూ. | రూ. | రూ. | రూ. |
| 16,400 వరకు | 400 | 250 | 200 |
| 16,400-28,940 | 600 | 350 | 300 |
| 28,940-37,100 | 700 | 450 | 350 |
| 37,100 పైన | 1,000 | 700 | 500 |

అనంతపురం, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కాకినాడ, కడప, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లకు మాత్రమే సిసిఏ వర్తిస్తుంది.

# విద్యారంగ తాజా పరిణామాలు

**రాష్ట్ర** ప్రభుత్వం వేసవి సెలవుల్లో విద్యారంగంలో తీవ్ర సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నది. ఒకవైపు రాష్ట్ర అభివృద్ధి అంటూ మరోవైపు అభివృద్ధికి మూలమైన విద్యను పేదలకు దూరంచేసి కార్పొరేట్‌రంగానికి పరోక్షంగా సహకరిస్తోంది. వేలాది స్కూల్స్ మూత, వేలాదిమంది ఉపాధ్యాయుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనుంది.

తాజాగా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న అంశాలు పరిశీలిద్దాం – ఉపాధ్యాయులుగా, సమాజశ్రేయస్సు కోరుకొనే వారుగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకొనేందుకు సిద్ధమవుదాం. విద్యా వికాస ఉద్యమం నిర్మిద్దాం.

### ప్రాథమిక పాఠశాలల్లో రేషనలైజేషన్

ఇది ప్రతి ఏడాదీ పెద్ద సమస్యగా మారుతోంది. ప్రస్తుతం '0' పిల్లలుండే స్కూళ్ళు 183, 1–10వ మధ్య వున్నవి 989. మొత్తం 1072 వున్నాయి. గత సంప్రదాయం ప్రకారమైతే ఇవి మూతబడాలి. కాని ప్రభుత్వం 11–20 మధ్య పిల్లలున్నవి కూడా మూత వెయ్యాలని (విలీనమని దీనికి మరోపేరు) చూస్తోంది. ఇలా అయితే మొత్తం ఏకంగా 5301 స్కూళ్ళు గల్లంతవుతారు. 30 లోపు పిల్లలున్నవి విలీనం చెయ్యాలని క్లస్టరైజేషన్‌కు ఇదే ప్రాతిపదిక కావాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇలా జరిగితే 12919 స్కూళ్ళు మూతబడి 18815 మంది టీచర్లు గల్లంతే. 256675 మంది పిల్లలు వీధిన పడతారు. ఈ లెక్క మున్సిపల్ స్కూళ్ళతో కలిపి.

ఇలా ప్రతి ఏటా రేషనలైజేషన్ జరగడం, స్కూళ్ళు మూతపడ్డం, టీచర్లు సర్దుబాటు కావడం ఇది మన రాష్ట్ర విద్యా రంగానికి పట్టిన దుర్గతి. ఇది చాలక పిల్లల సంఖ్యను ఆధార్ ప్రాతిపదికగా లెక్కిస్తారట. ఇలా చేస్తే మరింత ప్రమాదం వస్తుంది.

### ఎయిడెడ్ స్కూళ్ళు – రేషనలైజేషన్, ప్రమోషన్లు

రాష్ట్రంలో ప్రస్తుతం 16000 ఎయిడెడ్ పోస్టుల్లో 8139 మంది మాత్రమే పనిచేస్తున్నారు. సుమారు 2.5 లక్షల మంది పిల్లలు వీటిలో వున్నారు. పోస్టులు భర్తీ చేయకపోవడంతో దాదాపు ఇవి నిర్వీర్యంగా మారాయి. ఈ మధ్య పదవీ విరమణ వయస్సు 60కి పెంచడం మినహా ఎయిడెడ్ ఉపాధ్యాయుల పాఠశాలల సమస్యలు ఒకటి కూడా పరిష్కారం కాలేదు.

గతంలో రేషనలైజేషన్ ప్రమోషన్ల కోసం ఇచ్చిన జి.ఓ. సమైక్యాంధ్ర ఉద్యమకాలంలో అమలు కాలేదు. యాజమాన్యాలు కూడా లిటిగేషన్లు పెడుతున్నాయి. రేషనలైజేషన్ అవి వ్యతిరేకిస్తున్నాయి. మొత్తం ఖాళీ పోస్టులు భర్తీ చేసి, కొంత సమయమిచ్చి, పుంజుకొనేలా ప్రోత్సహించి ఆ తర్వాత మాత్రమే మిగతా విషయాలు ప్రస్తావిం చాలని అవి కోరుతున్నాయి.

దీంతో ప్రతిష్టంభన కొనసాగుతోంది. దీనికోసం ప్రైవేటు యాజమా న్యాలను కూడా సలహాలకు ఆహ్వానించి ఒక కమిటీ వేశారు. అది తేల్చాలి.

### ఎల్.ఎఫ్.ఎల్. టీచర్లు

ప్రతి రేషనలైజేషన్ సందర్భంలో పిల్లల సంఖ్య ప్రాతిపదికన వీరి పోస్టుల్ని నిర్ణయించడంతో స్థానభ్రంశం చెందడం ఆనవాయితీగా మారింది. కనీసం పంచాయతీకి ఒక మంచి పాఠశాలను ఎంపిక చేయాలనుకొన్నపుడు హెడ్‌మాస్టారుగా వీరిని నియమించడం మంచిది. ఇలా చూడకుండా ఇక ఎల్.ఎఫ్.ఎల్. పోస్టుల్ని భర్తీ చేయడం ఆపేసి క్రమంగా ఈ పోస్టుల్ని రద్దు చెయ్యాలన్న ఆలోచనలో ప్రభుత్వం వుంది.

### పండితుల, పిఇటిల అప్‌గ్రేడేషన్

గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సైతం సంతకం చేసిన ఫైలును ప్రస్తుత ప్రభుత్వం అటకెక్కించింది. ఎన్నిసార్లు ప్రాతినిధ్యాలు చేసినా మళ్ళీ మొదటినుంచీ ఫైలు నడపాలని నిర్ణయించింది.

దీంతో జిఓ యంయస్ నం.11,12ల సవరణతో సరిపెట్టింది. దీన్నయినా అమలు చెయ్యడానికి తక్షణం ప్రమోషన్లు ఇవ్వాలని కోరాము. కమీషనర్ గారు ఈ మేరకు ఆదేశాలి చ్చారు. ఈ మధ్య డిఇవోలను మందలించారు కూడా. ప్రమోషన్లు జరిగితే గానీ ఈ సవరణ జిఓలు ఎంతవరకు ఫలితాన్నిస్తాయో అర్థం గాదు. పోస్టు గ్రాడ్యుయేషన్ అర్హతలతో నియమించబడ్డ భాషా పండితులు దీనివల్ల నష్టపోతారు. హిందీ పండితులకు కూడా ఎంత లాభం జరుగుతుందో చూడాలి. ఏమైనా ఇది అరకొర పరిష్కారం.

ఇక అప్‌గ్రేడేషన్ ఫైలును కమీషనర్‌గారు ప్రభుత్వానికి పంపారు. ఎన్ని భాషా పండితుల పోస్టులున్నాయో లెక్క చెప్పి ఒకరికి నెలకు రూ. 3500/–లు అదనపు ఖర్చు అవుతుందని 'రిపోర్టు' రూపంలో పంపడమే తప్ప ఇందులో ప్రతిపాదనలు ఏమీ లేవు.

మరీ విచిత్రంగా కొత్త ఫైల్లో పిఇటిల ప్రస్తావనే లేదు. అన్ని ఉన్నత పాఠశాలలోని ఎల్.పి.లను ఒకేసారి అప్‌గ్రేడ్ చేసి, పనిచేస్తున్న వారితోనే వాటిని భర్తీ చేస్తే తప్ప దీనికి శాశ్వత శాస్త్రీయ పరిష్కారం వుండదు. ప్రస్తుతం ఈ దశలో జరుగుతున్న కొత్త ప్రభుత్వ ప్రయత్నం దాదాపు శూన్యం.

### 2013లో బదిలీ అయినవారి సమస్య

సుమారు 1800మంది రెండేళ్ళముందు బదిలీ అయి రిలీవు కాకుండా మిగిలిపోయారు. రాష్ట్ర విద్యారంగ చరిత్రలో ఈ పరిస్థితి తలెత్తడం ఇదే మొదటిసారి. వీరిలో కొందరు చేరాల్సిన పోస్టులు రేషనలైజేషన్‌లో పోతాయి. కొత్త రేషనలైజేషన్ 20 లేదా 30 లోపు పిల్లలున్న స్కూళ్ళకూ వర్తిస్తే ఎంతమందికి పోస్టులుంటాయో చెప్పలేని పరిస్థితి. బదిలీ అయిన వారికి ఆప్షన్ ఇచ్చి వారు చేరాల్సిన చోట పోస్టు వుంటే తక్షణం ఏప్రిల్ 23న రిలీవు చేసి పంపాలని పలుమార్లు విద్యాశాఖ అధికారుల ను డిమాండ్ చేశాం.

### మున్సిపల్ స్కూళ్ళ సంస్కరణలు

మున్సిపల్ స్కూళ్ళు, టీచర్లు ఇప్పటిదాకా సవతితల్లి బిడ్డల్లా వున్నారు. పెత్తనం మున్సిపాలి టీలది, పాలసీలు విద్యాశాఖవి కావడంతో రెండింటి మధ్య బిక్కుబిక్కు మంటున్నారు. సర్వీసు రూల్సు, జి.పి.ఎఫ్. తదితరాలు వీరికి వర్తించడం లేదు. సక్సెస్ పథకం వచ్చినా ఈ స్కూళ్ళకు పోస్టులు

రాలేదు. ప్రమోషన్లలో ఒక్కో మున్సిపాలిటీది ఒక్కో విధానం.

ఈ దశలో కొత్త ప్రభుత్వం ముందు రెండు ప్రతిపాదనలు వచ్చాయి. ఒకటి వాటి నిర్వహణను కూడా విద్యా శాఖే చేపట్టడం, సర్వీసు రూల్సు కూడా ప్రభుత్వ టీచర్లవే వర్తింపచేయడం.

రెండోది స్వతంత్రంగా విద్యాశాఖతో సంబంధం లేకుండా పైనుండి క్రిందికి సమాంతర వ్యవస్థను నిర్మించుకొని నడుపుకోడం.

దీనిపై ముఖ్యమంత్రి దగ్గర జరిగిన చర్చల్లో రెండవ దానికే మొగ్గు చూపి తుది నిర్ణయం తీసుకొన్నారు. ఇప్పుడు రాష్ట్ర జిల్లా స్థాయిల్లో అధికార్ల నియామకం, అకడమిక్ వ్యవస్థల్ని స్వతంత్రంగా నిర్మించుకోడం జరుగుతోంది.

ఇక్కడితో ఆగకుండా మొత్తం విద్యా విధానాన్నే తాము మార్చేస్తామని, కొత్త పుంతలు తొక్కించి కార్పొరేట్ స్కూళ్ళ స్థాయికి తెస్తామని చెపుతూ వూరిస్తున్నారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి మున్సిపల్ స్కూళ్ళలో తెలుగు మీడియం అసలే వుండదట! సిలబసు బోధనా పద్ధతులు కూడా ఎస్.సి.ఇ.ఆర్. టి.వి వుండవట! ప్రస్తుతం కార్పొరేటు స్కూళ్ళలో నానా విధాల సిలబస్‌లను కలగాపులగం చేసి, స్వంత నోట్సు రూపొందించు కొని, పోటీ పరీక్షల కోసం కుస్తీలు పెట్టించే విధానాన్ని తెస్తారట. దీనికి కార్పొరేట్ విద్యా సంస్థల సహకారం, అజమాయిషీ కూడా తీసుకొంటారట. వెయిటింగ్ టీచర్స్‌ను పెట్టి రెగ్యులర్ టీచరు సెలవు పెడితే అక్కడికి పంపుతారట.

ప్రస్తుతం కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు పాటిస్తున్న కరిక్యులంకు ఏ చట్టబద్ధతా లేదు. రెండు మూడు రకాల పాఠ్యగ్రంథాల్ని సిలబసుల్ని ఒకటిగా మార్చి ఇష్టం వచ్చినట్టు బోధించడానికి వీరికెవరూ అనుమతి ఇవ్వలేదు. ఇదంతా చట్టవిరుద్ధంగా ఇష్టారాజ్యంగా ప్రైవేటు వ్యవహారంగా నడుస్తోంది. దీన్నిపుడు మున్సిపల్ స్కూళ్ళలోకి ఏ చట్టం, ఏ సంప్రదాయం ప్రకారం తెస్తారో చేసేవారికే తెలియాలి.

### ఉమ్మడి సర్వీసు రూల్స్

రాష్ట్ర ప్రభుత్వం కొత్త సర్వీస్ రూల్సు తయారు చేసుకునేందుకు అనుమతి కోరుతూ, కేంద్రానికి ఫైలు పంపింది. కొంత ప్రయత్నం జరుగుతోంది. త్వరలోనే ఢిల్లీకి మన యం.యల్.సి.లతో కలిసి వెళ్ళి రావాలని యోచిస్తున్నాము.

ప్రభుత్వం దీనిపై కొంత సీరియస్‌గానే వుంది. రాష్ట్రం విడిపోయాక ప్రభుత్వ టీచర్ల సంఖ్య బాగా తగ్గింది. వాటి వునికి ప్రస్తుతం నామమాత్రం. మారిన పరిస్థితిలో ప్రభుత్వ టీచర్లకు కూడా ఒంటరిగా వుండటం ఇప్పటి ప్రభుత్వ పాలసీల్ని చూస్తే ఎంత భద్రమో ఆలోచించాల్సిన విషయం.

### స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి

1984 నుండి 1990 వరకు రాష్ట్రంలో స్పెషల్ టీచర్ల నియామకం జరిగింది. వీరంతా ఒక సం॥ నుండి 6 సం॥ల వరకు రూ.398/- జీతంతో పనిచేశారు. ఆ తర్వాతనే రెగ్యులర్ పోస్టులోకి వచ్చారు. వారికి స్పెషల్ టీచర్ల కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. జెఏసీ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చాము. త్వరలో పరిష్కరిస్తామని హామీ యిచ్చారుగాని ఇప్పటివరకు అమలు కాలేదు. వీరిలో ఎక్కువమంది రిటైరయ్యారు. అతి తక్కువ జీతంతో పనిచేసిన ఆ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

### డైట్‌లు, ఎస్.సి.ఇ.ఆర్.టి.

ఏళ్ళతరబడి నియామకాల్లేక మన డైట్‌లు అన్నీ కునారిల్లాయి. చివరికి వీటిని ప్రైవేటు వారికి అప్పగిస్తే సరిపోతుందన్నదాకా కథ నడుస్తోంది. ఇందుకోసం కొన్ని ప్రైవేటు సంస్థలు సిద్ధంగా వున్నాయి.

ఉమ్మడి సర్వీసు రూల్సు వ్యవహారం తేలేదాకా ఇలానే వుంచితే ఇవి మూతబడ్డం ఖాయం. డైరెక్టు నియామకాలు జరిపి సగం పోస్టులైనా భర్తీ చెయ్యడం, తాత్కాలికంగానైనా వున్న లెక్చరర్లకు సీనియర్ లెక్చరర్లుగా ప్రమోషన్లు ఇవ్వడం, ఫారిన్ సర్వీసు కింద ప్రభుత్వ, జిల్లా పరిషత్, టీచర్లను పంపడం, డిప్యుటేషన్ పైన అయినా పంపడం వంటి ప్రతిపాదనలు చాలా కాలంగా ముందు కొస్తున్నవే. అయినా ఏమీ తెగలేదు.

తమిళనాడు ప్రభుత్వం విద్యాబోధనా పరిశోధ నల కోసం ఒక యూనివర్శిటీనే ఏర్పాటు చేసింది. అద్భుతంగా డైట్లను నడిపిస్తోంది.

ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా డైట్‌లను, ఎస్.సి.ఇ.ఆర్.టి.ని కలిపి ఏర్పరచితే ఎలా వుంటుంది? ఇపుడీ చర్చ కూడా నడుస్తోంది.

---

కవిత

## భూమాతా అలుకా!

– ఎ.సంజీవరాయుడు, డోన్, కర్నూలు జిల్లా

భూమాతకు కోపమా
మానవాళికి శాపమా
ప్రకృతి ప్రళయమా
విలయ తాండవమా
భీభత్సమా, భయానకమా
శోకమా రుద్రతాండవమా
ఎందుకు ఈ కోపం
ఎందుకు ఈ శాపం
భూభారం పెరిగిందా
భూమిని తూట్లు తూట్లు పొడుస్తున్నారా!
ప్రకృతిని తుంచేస్తున్నారా!
వికృతిని పెంచేస్తున్నారా!
ప్లాస్టిక్ భూతం పేట్రేగిందా
నదులు కలుషితమయ్యాయా
మనుషులు మంచిని మరిచారా
అన్యాయమే, అధర్మమే, రాజ్యమేలుతుందా
అంతుపట్టని విషయమా, అంతుపట్టని సమస్యా?
ఎవరికీ తెలియదు
ఒక్క భూమాతకు తప్ప
అందుకే భూమాత అలిగింది
అందుకే భూ ప్రళయం జరిగింది

# ఏవిఎస్ వర్ధంతి సభలు



### శ్రీకాకుళం జిల్లా

శ్రీకాకుళం : ఏప్రిల్ 3న శ్రీకాకుళం ఎన్జీఓ హోమ్‌లో యుటియఫ్ జిల్లా కార్య వర్గ సమావేశం మరియు యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహన రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంద్రలు కా॥ అప్పారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రసంగిస్తూ సమాజంలో మార్పు కోసం, ప్రభుత్వ విద్యారంగం కోసం, ఉపాధ్యాయ సంక్షేమం కోసం 1974 ఆగస్టు 10న యుటియఫ్‌ను ప్రారంభించిన మహనీయుడు, ఆదర్శనీయుడు, నిరాడంబరుడు కా॥ ఏవిఎస్ అని కొనియాడారు. ప్రస్తుత ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పాఠశాలల మూసివేతకు క్లస్టర్ స్కూల్ ప్రతిపాదనను తీసుకు రావడం దురదృష్టకరం. విద్యారంగాన్ని రక్షించుకునేందుకు, పేదలం దరికి విద్య అందించాలని కోరుతూ పాఠశాలల మూసివేతకు వ్యతిరేకంగా ఉద్యమించడమే కా॥ అప్పారి వెంకటస్వామికి నిజమైన నివాళు లర్పించడం అవుతుందని అన్నారు. అందుకుగాను యుటియఫ్ ఆధ్వర్యంలో అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ, ప్రజాసంఘాలు విద్యాభి మానులు, ప్రజానీకంతో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాలని పి.బాబురెడ్డి, ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి జిఓలను విడుదల చేయాలని రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ డిమాండ్ చేశారు.

సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహనరావు, చౌదరి రవీంద్ర ప్రసంగిస్తూ జిల్లా ఉద్యమ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లాస్థాయి అధ్యయన తరగతులు విజయవంతం చేయాలని 'ఐక్యఉపాధ్యాయ' సర్క్యులేషన్ పెంచాలని, క్లస్టర్ స్కూళ్లకు వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షులు ఎస్.కిశోర్‌కుమార్, ఎం.వాగ్దేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రామలక్ష్మి, జిల్లా కోశాధికారి పి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు డి.ప్రకాశరావు, ఆర్.దమయంతి, బమ్మిడి శ్రీరామమూర్తి, బల్ల చిట్టి బాబు, ఆర్.ఆనందరావు, కె.వైకుంఠరావు, కె.వి.శ్రీరామమూర్తి, వుండ బాబూరావు, జిల్లా నాయకులు బొడ్డేపల్లి జనార్ధనరావు, పి.మురళి, బి.ధనలక్ష్మి, టి.యర్రమ్మ అన్ని మండల పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ ప్రసంగిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, సంఘాల ఐక్యతతో ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

### విజయనగరం జిల్లా

**సమాజాభివృద్ధి, భవిష్యత్తు అవసరాలు**
**విద్యా వ్యవస్థ లక్ష్యం కావాలి**

సమాజాభివృద్ధికి దోహదపడేలా, భవిష్యత్తు అవసరాలకనుగుణంగా విద్యా వ్యవస్థ ఉండాలని ప్రజాశక్తి సాహితీ సంస్థ చైర్మన్ వి. కృష్ణయ్య అన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ హాల్‌లో యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యమనేత, యుటియఫ్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ ఏప్రిల్ 4న వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా 'క్లస్టర్ విద్యా విధానం – ఉత్తరాంధ్రపై దాని ప్రభావం' అనే అంశంపై యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు జి.నిర్మల అధ్యక్షతన జరిగిన సదస్సులో కృష్ణయ్య మాట్లాడారు.

విద్య వ్యవసాయ, పారిశ్రామిక రంగాలతోపాటు అనేక రంగాల్లో వెనుకబడి ఉన్న విజయనగరం అభివృద్ధికి సామాజిక బాధ్యత కలిగిన ఉపాధ్యాయ సంఘంగా ప్రజలను పోరాటంలో మమేకం చేసి ఐక్యఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. అప్పారి స్ఫూర్తితో ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలని, ఆయన ఆశయ సాధనకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి, జిల్లా గౌరవాధ్యక్షులు ఏ.శివవర్మ ప్రసగించారు. అంతకుముందు అప్పారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యుటియఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి జిల్లా

**ఏవిఎస్ మరియు వియస్ఆర్ వర్ధంతి సభ :** జిల్లా స్థాయి వర్ధంతి సభ ఏప్రిల్ 28న కాకినాడ పిఆర్ ప్రభుత్వ కళాశాలయందు జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు అధ్యక్షతన జరిగింది. తొలుత ఏవిఎస్ చిత్రపటానికి సీనియర్ నాయకులు పిబి ముత్తారావు, వియస్ఆర్ చిత్రపటానికి జి.చిట్టిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ ఎంవిఎస్ శర్మ స్మారకోపన్యాసం చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరచడానికి పాలకవర్గాలు చేస్తున్న క్లస్టర్ స్కూల్స్ వంటి ప్రతిపాదనలను పోరాట స్ఫూర్తితో నిలు వరించాలన్నారు. ఉద్యమం ద్వారా సాధించుకున్న రాయితీల గురించి నేటితరం ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలన్నారు. అమర జీవుల నిరాడంబరత, పోరాటస్ఫూర్తిని అలవరచుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రారంభోపన్యాసం చేసిన ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ అమరజీవులతో తనకుగల సాన్నిహిత్యాన్ని గురించి తెలియజేశారు. ఉభయగోదావరి జిల్లాలో టీచర్ ఎమ్మెల్సీ గెలుపు అమరజీవులకిచ్చే ఘనమైన నివాళి అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు బుద్ధిజీవుల సమస్యలపైన పనిచేసి అకాల మరణం చెందిన వారివురూ అమరులని కొనియాడారు. గుండెబలం, ఆత్మస్థైర్యం ఉద్యమానికి అందించి అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు చేసిన మహనీయుల ఆశయాల కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమ సీనియర్ నాయకులు డి.రామిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలలో త్యాగభావం కొరవడుతోందని, అమరజీవులకు ఘనమైన నివాళి అంటే వారి మార్గంలో నడవడమేనని అన్నారు. ఉభయగోదావరి జిల్లాల కార్యకర్తలకు టీచర్ ఎమ్మెల్సీ గెలుపుపట్ల శుభాకాంక్షలు తెలియ జేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, మాజీ ఎమ్మెల్సీ కచ్చా జార్జివిక్టర్, సీనియర్ నాయకులు పి.పుల్లయ్య, డి.సదానందమూర్తి, పి.జానకీరాం, రెడ్డి వీరాస్వామి, జి.నాగేశ్వరరావు, జి.ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శులు కెఎస్ఎస్ ప్రసాద్, ఎస్.జయప్రభ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.

సత్తిరాజు, పశ్చిమగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.సాల్మీ, తూర్పు గోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు పాల్గొన్నారు. జిల్లాలో అమరజీవుల వర్ధంతి సభలు సఖినేటిపల్లి, అమలాపురం, రాజమండ్రి, కొత్తపేట, అయినవల్లి, కాకినాడ, ముమ్మిడివరం, రాజానగరం, పిఠాపురం, రౌతులపూడి, గోకవరం, గండేపల్లి, జగ్గంపేట, తాళ్ళరేవు కేంద్రాలలో నిర్వహించారు.

### కృష్ణా జిల్లా

ఆదర్శ ఉపాధ్యాయుడే మంచి యూనియన్ నాయకుడవుతారని, అటువంటి నాయకుడు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కృష్ణా-గుంటూరు జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సత్య బిఇడి కళాశాలలో ఏప్రిల్ 18న యుటియఫ్ ఆధ్వర్యంలో జరిగిన యుటియఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అప్పారి స్ఫూర్తితో అందరు పనిచేయాలన్నారు.

ప్రభుత్వం క్లస్టర్ పాఠశాలల ఏర్పాటుతో ప్రభుత్వ విద్యా విధానాన్ని నిర్వీర్యం చేయాలని భావిస్తుందన్నారు. దీనితో విద్య సామాన్యులకు అందని ద్రాక్షే అవుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా వున్న 1.39 లక్షల పోస్టులను భర్తీచేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కేరళలో ప్రవేశ పెట్టిన విధంగా రాష్ట్రంలో కూడ బిఇడి చేసినవారిని ఎస్‌జిటి పోస్టులకు అర్హత కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల గౌరవ వేతనాలు, బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఇటీవల జరిగిన కృష్ణా – గుంటూరు ఉపాధ్యాయ నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ధన ప్రభావం బాగా పనిచేసినప్పటికి పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు 5,400 ఓట్లు రావడాన్ని నైతిక విజయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు మచ్చా శ్రీనివాసరావు, పి.శీనయ్య, ముత్తయ్య, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభలు కృష్ణాజిల్లాలోని గుడివాడ, విజయ వాడ, మచిలీపట్నం, నాగాయలంక, అవనిగడ్డ, చల్లపల్లి,నూజివీడు, విస్సన్నపేట,తిరువూరు, ఎ.కొండూరు, మైలవరం, నందిగామ ప్రాంతీయ కార్యాలయాల్లో ఘనంగానిర్వహించబడ్డాయి.

అప్పారి వెంకటస్వామిగారి ఉద్యమ పంథాను, నిరాడంబరతను, సంఘపటిష్టనిర్మాణాన్ని, సమస్యలసాధనలో వారి సమన్వయ శైలిని నేటి యుటిఎఫ్ కార్యకర్తలు అలవర్చుకోవాలని సీనియర్ యుటిఎఫ్ నాయకులు ఈ సభలలో వివరించారు.

ఈకార్యక్రమాలలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, రాష్ట్రప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి పి.లీల, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి వి తాతారావు, అధ్యక్షులు ఎస్.పి.మనోహర్ కుమార్,ప్రధానకార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు,సహధ్యక్షులు ఎమ్మెల్సీ రాజ్, కె.భగీరధి, కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు,రాష్ట్రకార్యవర్గసభ్యులు జి.రమేష్, బి.జి.గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శులు మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కంభంపాడు :** కంభంపాడు యుటియఫ్ కార్యాలయంనందు అప్పారి వెంకటస్వామి 14వ వర్ధంతి నిర్వహించడమైనది. మండలశాఖ అధ్యక్షుడు సిహెచ్.వి.సుబ్బారావు అధ్యక్షత వహించిన ఈ సభలో రాష్ట్ర కౌన్సిలర్ శోభన్‌బాబు మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి సేవలు మరువలేనివని, వారి త్యాగ ఫలితమే ఈనాటి ఉపాధ్యాయులు మెరుగైన సౌకర్యాలు అనుభవిస్తున్నారని గుర్తుచేశారు. జిల్లాకార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ యుటియఫ్ రాష్ట్రంలో అతిపెద్ద సంఘంగా అన్ని కేడర్లలో అన్ని యాజమాన్యాలలో అభివృద్ధి చెందేలా ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. మండల ప్రధానకార్యదర్శి బి.సూర్య మాట్లాడుతూ ఏవిఎస్ తన ఉద్యోగ జీవితంలో 16ఏళ్ళ సర్వీసు కాలాన్ని త్యాగం చేసి సంఘం కొరకు పనిచేశారని పేర్కొన్నారు. అప్పారి వెంకటస్వామి ఆశయాల సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఏవిఎస్‌కి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు సిహెచ్.వి. సుబ్బారావు, బి.సూర్య, ఎ.సుందరయ్య, పి.శోభన్‌బాబు, వి.నరేంద్ర, అర్జునరావు, సువార్త జ్యోతి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

**దర్శి:** యుటియఫ్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ దర్శిలో జిల్లా కార్యదర్శి జి.రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరెడ్డి అప్పారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీన యుటియఫ్ స్థాపించిన మూల స్థంభాలు ఏవిఎస్, రామిరెడ్డి, మైనేని వెంకటరత్నంలు. వారిని ఆదర్శంగా తీసుకొని పని చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు.

ముఖ్య అతిథి ఎం.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఏవిఎస్ 16 సం॥ల సర్వీస్ వదులుకొని పూర్తి కాలకార్యకర్తగా పనిచేయడం నేటి తరం నేర్చుకోవలసిన ఆదర్శం అన్నారు. సంఘ నిర్మాణం పట్ల, ఆర్థిక క్రమశిక్షణ, ఉపాధ్యాయులతో వృత్తిపట్ల అంకితభావం గురించి, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడు కుంటేనే సమాజం బాగుపడుతుందని ఏవిఎస్ పలు సమావేశాల్లో వివరించేవారని అన్నారు. వారి స్ఫూర్తితో ఉద్యమిద్దాం అన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల మూసివేతను వ్యతిరేకిద్దాం :** యుటిఎఫ్ దర్శి ప్రాంతీయ సమావేశం దర్శిలో జరిగింది. జిల్లా యుటియఫ్ గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ క్లస్టర్ స్కూల్స్ పేరుతో శివారు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను మూసివేయడం, 2009 విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడవడమేనని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా రంగాన్ని బలోపేతం చేసి, ప్రభుత్వ విద్యారంగాన్ని మూసివేసే చర్యలను ప్రజలు, ఉపాధ్యాయులు ఎదుర్కొనేందుకు ఉద్య మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.రాజశేఖర్ ప్రసంగించారు. ఈ సమావేశంలో దర్శి మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.కోటిరెడ్డి, జెవివి ఎం. సుధాకర్, తాళ్ళూరు వై.శ్రీనివాసరెడ్డి, కురిచేడు కె.జాన్‌బాబు, దొంకాడ టి.రాజశేఖర్, డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**పొదిలి :** యుటియఫ్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ ఏప్రిల్ 8న పొదిలి పెన్షనర్స్ భవనం నందు యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి.కొండారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి ఆశయ సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలనీ, హక్కులతోపాటు బాధ్యతలు గుర్తించి పనిచేయాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి. వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాఠశాల సమస్యలు పరిష్కరించాలని, ప్రతి పాఠశాలకు భౌతిక వసతులు

# ప్రకృతి విపత్తులో నేపాల్



ప్రకృతి విలయ తాండవానికి నేపాల్ విలవిలలాడింది. రక్షణ కోసం కట్టుకొన్న గూడు నెత్తిమీద కుప్పకూలింది. భూమి పగిలింది. ఆకాశం విరిగింది. మహాభీకరశక్తి హిమాలయా లోయల్లో గజ్జెకట్టి నాట్యం చేసింది. వేలాదిమంది విగతజీవులయ్యారు. చనిపోయిన వారి సంఖ్య డిజిటల్ గడియారంలో నెంబర్లలాగా క్షణక్షణానికి మారి పోతోంది. వరుస భూకంపనలకు బెంబేలెత్తి స్వస్థలాలు వదిలి ఎక్కడికో తెలీని ప్రయాణం చేస్తున్నారు. రెండుమూడు రోజుల లెక్కలు చూస్తే 3,40,000మంది ఖాట్మండును వదిలి వెళ్ళిపోయారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. వెళ్ళినదగ్గర బ్రతకలేక "ఇక్కడ మాత్రం ఏ నమ్మకంతో ఉండగలం. చావోరేవో ఇంటిదగ్గరే" అంటూ వేల సంఖ్యలో వెనక్కి తిరిగి వస్తున్నారు. భాగమతి నది ఒడ్డున తన కుటుంబానికి చెందిన 18మంది దహనసంస్కారాలు జరుగుతుంటే ఒట్టికాళ్ళతో, కారే కన్నీళ్ళతో చీకటిలో ప్రధాన్ నిలబడి వున్నాడు. నాలుగంతస్థుల భవనం కూలడం వల్ల తన కుటుంబం మొత్తాన్ని కోల్పోయాడు. "ఎవర్ని నిందించను? ఇక్కడ భగవంతుడుకూడా నిస్సహాయుడైనాడు!" అంటూ నిర్వేదంగా మాట్లాడాడు.

శవాల గుట్టలు, క్షతగాత్రుల హాహాకారాలు, దుర్గంధం కమురు వాసనలు, దిక్కు తెలియకుండా పరిగెడుతున్న జనం, రాబంధుల అరుపులు – ఒక భయానక దృశ్యం నేపాల్ అంతటా వ్యాపించి ఉంది. ఖాట్మండుకు 30 కి.మీ. దూరంలో వున్న నాగర్‌కోట్ భూకంప కేంద్రంగా అమెరికా జియోలాజికల్ సర్వే గుర్తించింది. 2,50,000 గృహాలు నేలమట్టమయ్యాయి. 80 లక్షలమంది అందులో 50వేలమంది గర్భిణులు ఈ ప్రళయంలో చిక్కుకున్నారు. కలుషితమైన గాలి, నీరు వల్ల డయేరియా వేగంగా వ్యాపిస్తోంది. జాజర్‌కోట్ జిల్లాలో వందలాదిమందికి డయేరియా సోకి మృతుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. క్షతగాత్రులు, పిల్లలు, గర్భిణులు అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో వున్నారు. వ్యక్తులేకాదు పేద దేశమైన నేపాల్ ఆర్థిక వ్యవస్థ మొత్తం చిన్నాభిన్నమైంది. మూడు, నాలుగు లక్షల కోట్ల మేరకు నష్టం జరిగి వుంటుందని ప్రాథమిక అంచన.

ఆదుకునేందుకు దేశాలు ముందుకొస్తున్నాయి. వ్యక్తులుగా, సంస్థలుగా మనమూ కదలాలి!

కల్పించాలని, ప్రభుత్వం యిచ్చిన హామీల మేరకు ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ పొదిలి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వెంకటేశ్వర్లు, బి.బుజ్జిబాబు, కొనకనమిట్ల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.రమణారెడ్డి, ఎస్‌కె అబ్దుల్, మర్రిపూడి ప్రధానకార్యదర్శి డి.కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, యుటియఫ్ సీనియర్ నాయకులు ఏ.బాదుల్లా పాల్గొని అప్పారి వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

**కనిగిరి :** ఏప్రిల్ 11న కనిగిరి యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు ఏవిఎస్ వర్థంతి సభ యుటియఫ్ జిల్లా కార్యదర్శి రామచంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముక్కు తిరుపతిరెడ్డి, కె.కృష్ణమూర్తి, యుటియఫ్ సీనియర్ నాయకులు వి.మాలకొండా రెడ్డి, జిల్లా సుబ్బారావు, ఎం.రాము, 6 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈ సభనుద్దేశించి రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏవిఎస్ 16 సంగిల సర్వీస్ వుండగానే ఉద్యోగానికి రాజీనామాచేసి సంఘం కోసం పనిచేశారని వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మనము నడుచు కోవాలని చెప్పారు. జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక క్రమ శిక్షణకు మారుపేరైన ఏవిఎస్ ఆదర్శవంతుడని వారి అడుగు జాడల్లో నడవాలని తెలియజేశారు. సభలో మాట్లాడిన వక్తలందరూ యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి దివంగత అప్పారి వెంకట స్వామి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకుపోవాలని తెలియజేశారు.

## నేపాల్ భూకంప బాధితులకు యుటియఫ్, జెవివి విరాళ సేకరణ



**గుంటూరు :** ఏప్రిల్ 25న నేపాల్ రాజధాని ఖాట్మాండ్, పరిసర ప్రాంతాల్లో సంభవించిన పెనుభూకంప బాధితుల సహాయార్థం యుటియఫ్, జెవివి జిల్లా శాఖల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం జరిగింది. గుంటూరు నగరంలో శంకర్ విలాస్ సెంటర్‌లో విరాళాల సేకరణ జరిగింది. నగర ప్రజలు, ప్రధానంగా విద్యార్థులు, ఆటోడ్రైవర్లు స్పందించి విరాళాలిచ్చారు. విరాళాలిచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎండి గౌస్, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, ఎన్.వి.జగదీష్‌కుమార్, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్.సురేష్, జెవివి జిల్లా కార్యదర్శి బి.ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బి.బ్రహ్మయ్య, జిల్లా కార్యదర్శులు అహ్మద్ హుస్సేన్, ఎల్.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లోనే రేషనలైజేషన్, బదిలీలు , ప్రమోషన్ల షెడ్యూల్ విడుదల చేయాలి - యుటియఫ్

ఉపాధ్యాయుల రేషనలైజేషన్, బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ విడుదల చేయాలని తదితర డిమాండ్లతో పిడిఎఫ్ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం, యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వర రావు, పి.బాబురెడ్డి మరియు ఎస్కె సాబ్జీ తదితరులు పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శిని కలిసి ప్రాతినిధ్యం చేయటం జరిగింది.

**ముఖ్యమైన డిమాండ్లు :**

(1) పాఠశాల విద్యలో ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు రేషనలైజేషన్‌కు సంబంధించిన షెడ్యుల్ వెంటనే విడుదల చేయాలి. (2) అంతర్ జిల్లా బదిలీలకు అనుమతించాలి. (3) 2013లో బదిలీలు కాబడి సబ్‌స్టిట్యూట్ లేక రిలీవు కానివారిని కోరుకున్న పాఠశాలలో Need ఉంటే వారిని రిలీవ్ చేయాలి. Need లేకపోతే వారి బదిలీని రద్దు చేయాలి. (4) ఉమ్మడి సర్వీసు రూల్స్ కాలంలో జరిగిన బదిలీలలో గవర్నమెంట్ నుండి జిల్లా పరిషత్‌కి, జిల్లా పరిషత్ నుండి గవర్నమెంట్‌కు ఉపాధ్యాయులను బదిలీ చేశారు. ప్రస్తుతం ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలులో లేనందున కోరుకున్న వారిని వారి స్వంత మేనేజ్‌మెంట్ పాఠశాలకు బదిలీ చేయాలి. (5) రాష్ట్ర విభజన నేపధ్యంలో తెలంగాణ జిల్లాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉపాధ్యాయుల కోరిక మేరకు వారిని ఎ.పి. జిల్లాలకు బదిలీలు చేయాలి. (6) ఎ.పి.లో పనిచేస్తున్న తెలంగాణ జిల్లాల ఉపాధ్యాయులను వారి కోరిక మేరకు తెలంగాణ జిల్లాలకు బదిలీ చేయాలి. (7) పిజిక్స్ ఉపాధ్యాయులు కొందరు మ్యాథ్స్ పోస్టులలో పని చేస్తున్నారు. వారికి ఆప్షన్ ఇచ్చి ఏ సబ్జెక్టు టీచర్‌గా కొనసాగదలిస్తే వారికి ఆ అవకాశం ఇవ్వాలి. (8) డైరెక్టు రిక్రూట్‌మెంట్‌కాని ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఏజెన్సీ ప్రాంత పాఠశాలకు ప్రమోషన్లు యిచ్చారు. అయితే ఈ బదిలీలలో వీరిని మైదాన ప్రాంతాలకు అనుమతించలేదు. ప్రస్తుతం గిరిజనేతర ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు మైదాన ప్రాంతానికి బదిలీలు చేయాలని కోరుతున్నాము. (9) పి.ఎస్.హెచ్.ఎం.(ఎల్ఎఫ్ఎల్) పోస్టులను జిల్లాలోని మండలాల సంఖ్యను బట్టి సమానంగా కేటాయించాలి. సదరు మండలంలో ఎక్కువ రోల్ ఉన్న పాఠశాలలకు ప్రధానోపాధ్యాయ పోస్టును కేటాయించాలి. ఈ పోస్టును రేషనలైజేషన్ పరిధి నుండి తొలగించాలి.

## పాఠశాలల సంస్కరణలపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి

ఉపాధ్యాయుల బదిలీలు, రేషనలైజేషన్ ప్రక్రియ వేసవి సెలవుల్లో పూర్తి చేసే విధంగా షెడ్యుల్ విడుదల చేయాలని అనేక మార్లు విజ్ఞప్తి చేశాము. బదిలీలతోపాటు పెద్దఎత్తున రేషనలైజేషన్ చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయాలు ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని అనేక ప్రాతినిధ్యాలు చేసినా స్పందన లేదు.

కావున ఉపాధ్యాయ సంఘాలతో చర్చించుటకు వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యా ముఖ్యకార్యదర్శి వారికి ప్రాతినిధ్యం చేయటమైనది. అందుకు ఆయన స్పందిస్తూ రేషనలైజేషన్‌పై నిపుణుల కమిటీ వేశామని, రిపోర్టు వచ్చిన వెంటనే చర్చించి షెడ్యూల్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.

## గ్యాప్ పీరియడ్‌ను రెగ్యులేట్ చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుండి 60 సంవత్సరాలకు పెంచింది. అయితే ఈ ఉత్తర్వులు ఎయిడెడ్ సిబ్బందికి వర్తింపజేయు సందర్భంలో 2015 జనవరి 3న గెజిట్ నోటిఫికేషన్ చేస్తూ 60 ఏళ్ళ పెంపుదల ఉత్తర్వులు యిచ్చియున్నారు. 2014 జూన్ నుండి 2015 జనవరి 2వ తేదీ వరకు ఈ ఎయిడెడ్ సిబ్బంది సర్వీసులు రెగ్యులేట్ చేయాల్సి ఉన్నది.

ఈ కాలానికి స్పెషల్ లీవు మంజూరు చేయుటకు ఉత్తర్వులు యిప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తద్వారా ఇంక్రిమెంట్లు, పెన్షన్‌కు ఈ సర్వీసు లెక్కింపుకు తగు ఉత్తర్వులు యిప్పించవల్సిందిగా పాఠశాల విద్యాశాఖ కార్యదర్శికి ప్రాతినిధ్యం చేయటం జరిగింది.

## మున్సిపల్ పాఠశాలల్లో ప్రమోషన్లు, బదిలీలు, రేషనలైజేషన్ కొరకు షెడ్యూల్ విడుదల చేయాలి - యుటియఫ్

మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, రేషనలైజేషన్ ప్రక్రియ వేసవి సెలవుల్లో పూర్తి చేయుటకు వెంటనే షెడ్యుల్ యిప్పించాలని కోరుతున్నాము. విద్యా సంవత్సరం మధ్యలో ఈ ప్రక్రియ చేపట్టడం వలన అకడమిక్ కార్యక్రమాలకు యిబ్బంది కలుగుతుంది. కావున పాఠశాల విద్యాశాఖ బదిలీలు రేషనలైజేషన్ నిబంధనలకు అనుగుణంగా ఈ ప్రక్రియ పూర్తి చేయుటకు తగు ఆదేశాలు ఇప్పించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ & డైరెక్టర్‌కు ప్రాతినిధ్యం చేయటం జరిగింది.

## గిరజన సంక్షేమ పాఠశాలల్లో ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి - యుటియఫ్

గిరిజన సంక్షేమ పాఠశాలల్లో వేసవి సెలవుల్లో బదిలీలు, ప్రమోషన్లు, రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయుటకు షెడ్యుల్ వెంటనే విడుదల చేయాలని గిరజన సంక్షేమశాఖ కమీషనర్ & డైరెక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

---

**కవిత**

## మేడే

– కుప్పిలి కామేశ్వరరావు, శ్రీకాకుళం

ప్రపంచ కార్మికులకుంతా – ఒక్కటైన రోజే నేడు
కులమతాలు విడిచివారు – కుదురుకున్న రోజే నేడు "2"
చికాగో నగరంలోన – మండిపోయే మిషనుల నడుమ
మగ్గిపోయే కార్మికుంతా – పోరుబాట పట్టిన రోజు "2"
రోజంత పనిజేసి – రోగమొచ్చి కూర్చున్నా
పాలులేక చంటోడు – ఏడ్చి ఏడ్చి అలిసినగాని "2"
యజమాని చూపులతో – పని నుండి వెళ్ళలేక
తల్లి బాధ తీరే కొరకు – తిరగబడిన రోజే నేడు "2"
పని గంటలు తగ్గి రోజు – కూలినాలి పెంచిన రోజు
చేయి చేయి కలిపివారు – దండుకట్టి నడిచిన రోజు "2"
ఎర్రజెండా పట్టుకొని – గొంతు విప్పి పాడిన రోజు
కార్మికుల పండగ రోజు – గజ్జెకట్టి ఆడినరోజు "2"
పోరులో ఒరిగే అమరుల – రక్తంతో తడిచిన జెండా
నేలపాలు కాకుండా – నింగిలోన నిలిపిన రోజు "2"
కార్మికుల గుండెల నిండా – అరుణ పతాకమెగిరే రోజు
పాలకుల ఎత్తులన్నీ చిత్తు చేసే రోజే నేడు "2"
చిత్తు చేసే మేడే నేడు "2"

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* **టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,**
**ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు**
**mail : ikyopadhyaya@gmail.com**

ప్రశ్న : **మా పాఠశాల పూర్వ విద్యార్థి ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ పోయిందని డూప్లికేట్ సర్టిఫికెట్ కావాలని అడుగుతున్నారు. దానికి సంబంధించిన వివరాలు తెలియజేయగలరు.** **-కె.నాగరాజు,** విజయనగరం

**జవాబు :** అభ్యర్థి దరఖాస్తు, రూ.250/-ల చలానా / డిడి, జూనియర్ సివిల్ జడ్జి లేదా నోటరీచే ధృవీకరించబడిన రూ.50/-ల అఫిడవిట్, అభ్యర్థి డిక్లరేషన్, ఎస్ఎస్‌సి ఆఫీసు రికార్డు నకలు జతపరిచి ప్రభుత్వ పరీక్షల సంచాలకుల వారికి పంపుకోవాలి.

ప్రశ్న : **వేసవి సెలవులలో బదిలీలు జరిగే అవకాశం వుందా?** **- ఎన్.శంకరశాస్త్రి,** భీమవరం

**జవాబు :** వేసవి సెలవులలోనే బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని యుటియఫ్, ఫ్యాప్టో తరపున ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ప్రశ్న : **మా మిత్రుడు 3 దఫాలుగా వైద్య కారణములపై జీతనష్టపు సెలవు పెట్టారు. వారి వార్షిక ఇంక్రిమెంట్ వాయిదా పడు తుందా?** **- వెన్.వంశీకృష్ణారెడ్డి**

**జవాబు :** అవును. వాయిదా వేయాల్సి వుంటుంది. అయితే పాఠశాల విద్యా సంచాలకుల వారి అనుమతితో నార్మల్ ఇంక్రి మెంట్ తేదీ కొనసాగే అవకాశం ఉంది.

ప్రశ్న : **01.07.2013నాడు ఇంక్రిమెంట్ కలిగిన ఉద్యోగి, ఇంక్రిమెంట్ తీసుకొని వేతన స్థిరీకరణ చేసుకోవాలా? వేతన స్థిరీకరణ చేసుకొని ఇంక్రిమెంట్ తీసుకోవాలా?** **- జి.కరుణాకర్,** నెల్లూరు

**జవాబు :** దీనిపై పిఆర్‌సి ఉత్తర్వులు జిఓ 46; తేది.30.04. 2015లో స్పష్టత లేదు. వివరణ రావాల్సి వుంది.

ప్రశ్న : **గత సార్వత్రిక ఎన్నికలలో విధులే నిర్వర్తించినందుకు సంపాదిత సెలవు జమ చేసుకోవచ్చా?** **- ఎస్.కె.జిలాని,** ఒంగోలు

**జవాబు :** పాఠశాల విద్యా సంచాలకుల వారి ఉత్తర్వులు ఆర్‌సి నం.362/ఇ1-1/2013; తేది.16.11.2013 ప్రకారం జమ చేసుకోవచ్చు.

ప్రశ్న : **వేసవి సెలవులలో పాఠశాల విధులు నిర్వర్తించడానికి జూనియర్ అసిస్టెంట్ లేకపోతే ఎవరికి నియమించుకోవాలి?** **- బి.కళ్యాణి,** కర్నూలు

**జవాబు :** జూనియర్ అసిస్టెంట్ లేకపోతే సీనియర్ ఉపాధ్యాయున్ని ఆ విధుల కొరకు నియమించు కోవచ్చు.

ప్రశ్న : **నా భార్య 01.12.2005న ఉపాధ్యాయినిగా విధులలో చేరి 11.12.2012న మరణించినారు. సిపిఎస్ సొమ్ము కూడా రాలేదు. పెన్షన్ కొరటం లేదు. ఏమీ చేయాలి?** **- బి.వి.రమణారెడ్డి,** మైదుకూరు

**జవాబు :** మీ భార్య సిపిఎస్ పరిధిలో వస్తున్నారు కాబట్టి కుటుంబ పింఛను వచ్చే అవకాశం లేదు. సిపిఎస్‌లో నిల్వ ఉన్న సొమ్ము కొరకు 103-జిడి ఫారంలో సంబంధిత పత్రాలు జతపరచి చివరి నెల చందా చెల్లించిన డిడిఓ ద్వారా ట్రెజరీ అధికారుల ద్వారా పిఆర్‌ఏ ముంబైకి పంపుకుంటే మీ బ్యాంక్ ఖాతాలో సొమ్ము జమ చేయబడుతుంది.

ప్రశ్న : **నేను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్నాను. స్కూల్ అసిస్టెంట్‌కి సంబంధించిన అర్హతలు కూడా కలిగియున్నాను. నేను స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందవచ్చా?** **- బి.వి.రమణ,** లింగాల

**జవాబు :** అవకాశం లేదు.

ప్రశ్న : **నేను, నా మిత్రుడు ఎస్ఏ (పిఎస్)గా ఒకే రోజున విధులలో చేరాము. డిఎస్‌సిలో నా ర్యాంకు 6, నా మిత్రుడిది 26, మరియు రోస్టర్-కం-మెరిట్ లిస్ట్‌లో నా సీరియల్ నం.25 నా మిత్రుడిది 56. మాలో సీనియర్ ఎవరు? రేషనలైజేషన్‌లో ఎవరు బదిలీ కాబడతారు?** **- ఎ.శివశ్రీను,** తూర్పుగోదావరి

**జవాబు :** మీరు తెలిపిన వివరాల ప్రకారం మీరే సీనియర్ అవు తారు. గత రేషనలైజేషన్ నిబంధనల ప్రకారం జూనియర్ అయిన మీ మిత్రుడే బదిలీ అవుతారు. మీరు అంగీకారం తెలిపితే మిమ్ములనే రేషనలైజేషన్‌లో పరిగణనలోకి తీసుకుంటారు.

ప్రశ్న : **సీనియర్ స్టెప్‌అప్ తీసుకున్న తర్వాత జూనియర్ స్కేలు SPP-IA, స్కేలు తీసుకోవడ వల్ల సీనియర్‌కంటే ఎక్కువ వేతనం పొంతున్నాడు. సీనియర్ మరల స్టెప్ అప్ చేసుకొనే వీలున్నదా?** **- బి.శివకుమారి,** పశ్చిమగోదావరి

**జవాబు :** వీలులేదు. ప్రస్తుత స్టెప్‌అప్ నిబంధనల ప్రకారం జూనియర్ వేతనంతో సీనియర్ ఒకసారి మాత్రమే స్టెప్‌అప్ చేసుకునే వీలున్నది.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# నిరసనలు - ధర్నాలు

## శ్రీకాకుళం జిల్లా

### డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా

10వ తరగతి స్పాట్ నుండి అనారోగ్యంతో బాధపడుతున్నవారికి మూల్యాంకనం నుండి మినహాయించాలని, స్పాట్ కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం మొ॥ మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఏప్రిల్ 13న ధర్నా నిర్వహించడమైనది. క్యాన్సర్, స్పాండిలైటీస్, మూత్రపిండాల వ్యాధి, కుటుంబ సభ్యుల వివాహము మొ॥ వారిని స్పాట్ నుండి మినహాయించాలని కోరుతూ ధర్నా చేయడమైనది. దీనికి డిఈఓ దేవానంద్‌రెడ్డి స్పందించి యుటియఫ్ నాయకత్వంతో చర్చలు జరిపి అనారోగ్యంతో ఉన్నవారిని మూల్యాంకనం నుండి మినహాయించుటకు తగిన చర్యలు చేపడతానని హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్డిమోహనరావు, చౌదరి రవీంద్ర, జిల్లా సహాధ్యక్షులు ఎస్.కిషోర్ కుమార్, ఎం.వాగ్దేవి, ట్రెజరర్ పి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు ఎస్.జగదీశ్వరరావు, బి.శ్రీరామమూర్తి, కె.వి.శ్రీరామమూర్తి, రణస్థలం, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, గార్ల మండలాల నుండి నాయకులు అన్నాజి, క్రాంతికుమార్, నర్సింగరావు, తవిటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### కెజిబివి టీచర్లకు రాతపరీక్ష వద్దంటూ నిరసనలు

రాతపరీక్ష ఉత్తర్వులు వ్యతిరేకిస్తూ, కెజిబివి టీచర్ల సమస్యలు పరిష్కరించాలంటూ విజయనగరం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో కెజిబివి జిల్లా అధ్యక్షులు టి.గౌరి అధ్యక్షతన జరిగిన సదస్సులో 90మంది కెజిబివి టీచర్లు పాల్గొన్నారు. ఈ సదస్సులో యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె. విజయగౌరి పాల్గొని మరల రాతపరీక్షను నిర్వహించడం వారి సర్వీసులను అవమానించినట్లేనని, రాత పరీక్షకు రెన్యువల్ ఉత్తర్వులకు ముడిపెట్టి, తొలగించేపని చేస్తే ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. కెజిబివి జిల్లా ప్రధానకార్యదర్శి కె.రమాదేవి మాట్లాడుతూ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి మాట్లాడుతూ సంఘం ఆవశ్యకతను, పోరాటాల ప్రాధాన్యతను వివరించారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు జి.నిర్మల, వెంకటలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 23న కలెక్టరు కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. రాత పరీక్షతో రెన్యువల్సు ముడిపెట్టవద్దని, ఉద్యోగ భద్రత కల్పించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. దాదాపు 300మంది టీచర్లు చేరుకుని రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.విజయగౌరితోపాటు కలెక్టరుకు, ఆర్‌విఎం పిఓకు వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా ప్రధానకార్యదర్శి జి.అప్పలసూరి, కెజిబివి టీచర్ల సంఘం నాయకులు తేజోవతి, వెంకటలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### యుటియఫ్ నిరంతర పోరాటాల ఫలితంగా గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయులకు పదోన్నతులు

జిల్లాలో పార్వతీపురం ఐటిడిఏలో నిరంతర పోరాటాల ఫలితంగా గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న 47మంది జిపిఎస్ టీచర్లకు ఆయా సబ్జెక్టులలో పదోన్నతులు లభించాయి. నూతనంగా వచ్చిన పిఓ బాలజీ చొరవతో యుటియఫ్ చేసిన అప్పీలు కారణంగా పెద్ద సంఖ్యలో ఏప్రిల్ 18న పదోన్నతుల ప్రక్రియ జరిగింది. ఇదే సందర్భంలో జిపిఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని, సంక్షేమ హాస్టల్సును కుదించవద్దని, 3,4,5 తరగతుల పిల్లలను తరలించవద్దని, బడిఈడు పిల్లలుగల ప్రాంతాలలో నూతన పాఠశాలలు ఏర్పాటు చేయాలని యుటియఫ్ వినతిపత్రాన్ని ప్రాజెక్టు అధికారికి అందజేశారు. పిఓ సానుకూలంగా స్పందిస్తూ పాఠశాలలు తెరిచేనాటికి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జిల్లా అధ్యక్షులు ఎస్.మురళి, జిల్లా కార్యదర్శులు టి.రమేష్, ఎన్.శ్రీరాములు, జానకీరావు, గీత,సీతయ్య, రాజారావు, కృపానందం తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల ప్రారంభం నాటికి ఐటిడిఏ సిఆర్‌టిలకు రెన్యువల్ ఉత్తర్వులు ఇవ్వాలి

జూన్ 12 పాఠశాలల ప్రారంభం నాటికే 167మంది పార్వతీపురం ఐటిడిఏ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్నవారికి రెన్యువల్ ఉత్తర్వులు ఇవ్వాలని ఏప్రిల్ 27న సిఆర్‌టిల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర సిఆర్‌టిల సంఘం గౌరవాధ్యక్షులు కె.విజయగౌరి, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.మురళి, సిఆర్‌టిల నాయకులు మురళీకృష్ణ, రాజగోపాల్, లలితమ్మలు పిఓతో మాట్లాడుతూ గడిచిన విద్యా సంవత్సరంలో రెన్యువల్ ఉత్తర్వుల కోసం నెల రోజులు పోరాటాలు చేయాల్సి వచ్చిందని, అటువంటి పరిస్థితులు ఈ విద్యా సంవత్సరంలో తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

అనంతరం జరిగిన సిఆర్‌టిల సమావేశంలో విజయగౌరి మాట్లాడుతూ రెన్యువల్ ఉత్తర్వులు, ఉద్యోగ భద్రత, వేతనపెంపు, ప్రసూతి సెలవులు తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో 90మంది సిఆర్‌టిలు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### బాలిక విద్య ప్రాధాన్యత అభినందనీయం

స్థానిక ఏ.కొండూరు కెజిబివి నందు పాలిటెక్నిక్ కోచింగ్‌ను ఎస్ఎస్ఏ అధికారులు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ మరియు అన్ని వర్గాల పేద బాలికలు కెజిబివిలో పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలో చదువుచున్న వారికి ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ఎస్ఎస్ఏ నిధులతో నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలికా విద్య ప్రాధాన్యత గుర్తించి కెజిబివిలు ఏర్పాటుచేసి, వాటిని విజయవంతంగా నడిపించడం మంచి కార్యక్రమం అని ఆయన కొనియాడారు.

ఎంపిపి వాసం మునియ్య మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యంను వినియోగించుకొని విద్యార్థినులు చక్కగా చదువుకొని

పాలిటెక్నిక్‌లో మంచి ర్యాంకులు సాధించాలని తెలిపారు. జిసిడిఓ వి.విజయదుర్గ మాట్లాడుతూ 3 జిల్లాలలోని 172 మంది విద్యార్థినులకు మే 26వరకు ఉచిత వసతి, భోజనం ఎటువంటి ఫీజు లేకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కోచింగ్ సెంటర్‌లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచేత చక్కటి శిక్షణను పొంది మంచి ర్యాంకులు పొందాలని కోరారు.

ఇంకా ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య, రెడ్డిగూడెం ఎంఇఓ డి.జె.ఎం.డి. ప్రసాద రావు, ఎస్ఓ ఎం.వెంకటలక్ష్మి, టిడిపి నాయకులు ఏ.రమేష్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు ఎస్.రామ కృష్ణారెడ్డి, సిఐటియు నాయకులు జె.వెంకటేశ్వర రావు, బి.గోపిరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు రాముడు, ఎ.వెంకయ్య, కెజిబివి సిబ్బంది చైతన్య, అపర్ణ మొదలగువారు పాల్గొన్నారు.

### కెజిబివి అవసరాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం - ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ఏ.కొండూరు కెజిబివి పర్యటనలో భాగంగా కెజిబివి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల తరగతి గదులు, డార్మిటరి, డైనింగ్‌హాలు, వంటగది పరిశీలించడమైనది. కెజిబివి వంటషెడ్ నిర్మాణమునకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎస్ఓకి హామీ యిచ్చారు. కెజిబివి సిబ్బందితో మాట్లాడి, వారికి ఏప్రిల్ 28న నిర్వహించిన పరీక్షతో ఆందోళన పడవలసిన అవసరం లేదని తెలిపారు. వారి జీతాల పెంపునకు కృషి చేస్తానని హామీ యిచ్చారు. ఈ పరిశీలనలో ఏ.సుందరయ్య, బి.గోపిరాజు, జె.వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ రాముడు వారు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్స్ విడుదల చేయాలి

స్థానిక కెజిబివి, ఎ.కొండూరునందు ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా వున్న 1,59,000 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్స్ విడుదలచేసి నిరుద్యోగులకు ఎన్నికలలో యిచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగభృతి రూ.2000/- చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. 10వ పిఆర్‌సి జిఓలు విడుదల చేయాలని, కాంట్రాక్ట్ సిబ్బందికి 10వ పిఆర్‌సి అనుగుణంగా వేతనాలు పెంచాలని ఎ.కొండూరులో మోడల్ స్కూల్స్ ప్రారంభిం చాలని, ఈ వేసవిలోనే ఉపాధ్యాయుల బదిలీలు జరపాలని డిమాండ్ చేశారు.

## గుంటూరు జిల్లా

### మెడికల్ బిల్లుల మంజూరులో జాప్యాన్ని నివారించాలి

మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల మంజూరులో జాప్యాన్ని నివారించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సూపరింటెండెంట్ వేణుగోపాలరావుని కలిసి మెమోరాండం యివ్వడం జరిగింది. 2013లో పంపిన బిల్లుల్లో కూడా కొన్ని నేటికీ మంజూరు కాలేదని, కొన్ని బిల్లులు 6,7నెలల నుండి కూడా పెండింగ్‌లో ఉన్నాయని, అదే సమయంలో మరికొన్ని బిల్లులు నెల, రెండు నెలల్లో కూడా మంజూరు చేయబడుతున్నాయని, డిఇఓ కార్యాలయం నుంచి అందిన బిల్లులు అదే వరుస క్రమంలో మంజూరు చేయబడకుండా ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయని, దీనిని నివారించి వరుస క్రమంలో మంజూరు చేయాలని సూపరింటెండెంట్ దృష్టికి తేవడం జరిగింది. దీనిపై సూపరింటెండెంట్ స్పందించి వెంటనే సరిచేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కెవిస్ లక్ష్మణరావు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంత రావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పాల్‌రాజ్, సీనియర్ నాయకులు జి.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

### పిఎఫ్ షెడ్యూల్స్ సకాలంలో అందించాలి

జిల్లా పరిషత్ కార్యాలయానికి జెడ్‌పిపిఎఫ్ షెడ్యూల్స్ సకాలంలో అందకపోవడం వలన ఉపాధ్యాయులు పలురకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె. నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు అన్నారు. ఈ విషయమై జిల్లా ట్రెజరీ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్‌ను కలిసి మెమోరాండం అందించారు. డిసెంబర్ 2014నుంచి జెడ్‌పిపిఎఫ్ షెడ్యూల్స్ జిల్లా పరిషత్ కార్యాలయానికి అందలేదని, దీనివలన ఉపాధ్యాయులకు లోన్లు మంజూరు కావడం తదితర విషయాల్లో ఇబ్బంది పడుతున్నారని, దీనిపై తక్షణం దృష్టి పెట్టి దానిని సరిచేయాలని కోరారు. దీనిపై డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ తక్షణం స్పందించి, వెంటనే వీటిని సరి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పి.ఐ.పాల్‌రాజ్, సీనియర్ నాయకులు పిఎం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### పిఎఫ్ సమస్యలపై జిల్లా సిఇఓకి ధర్నా నోటీసు

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో వున్న ఉపాధ్యాయ, ఉద్యోగుల భవిష్య నిధి ఖాతాల జమలపై మార్చి 29న ధర్నా నోటీసు ఇవ్వడం జరిగింది. స్పందించిన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యుటియఫ్ జిల్లా నాయకులతో చర్చించి 15 రోజులలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను వాయిదా వేయడం జరిగింది. 15 రోజుల తర్వాత ఏప్రిల్ 15న తిరిగి జిల్లా పరిషత్ సిఇఓని కలిసి సదరు విషయంపై చర్చించడంతో మే నెల 1వ తారీఖు వరకు సమయం కోరడం జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షులు జి.శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో 20కోట్లు అనామత్తు ఖాతాలో జమ కాకుండా నిల్వ వుందని 2013-14 సం॥ ముందున్న ఖాతాలను ఆన్‌లైన్‌లో వుంచడం లేదని అందువల్ల ఎవరికి జమైంది, లేనిది తెలియడం లేదని వెంటనే ఆన్‌లైన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిఇఓను కలసినవారిలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సోమశేఖరనాయుడు, ఎన్.గుణశేఖర్‌రెడ్డి, కార్యదర్శులు కె.ముత్యాల రెడ్డి, జి.రాధాక్రిష్ణ, కె.శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యాంశాల్లో మస్తాన్‌బాబు జీవిత చరిత్ర చేర్చాలి - విబిఎస్



ప్రపంచ ప్రముఖ పర్వతారోహకుడు మల్లిమస్తాన్‌బాబు జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లోకి చేర్చేందుకు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తానని శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. సంగం (మం) గాంధీజనసంఘం గ్రామంలోని మల్లిమస్తాన్‌బాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మస్తాన్‌బాబు అంత్యక్రియలకు హాజరయ్యారు.

**పాఠ్యాంశంగా చేర్చాలి :** గాంధీజనసంఘం వంటి కుగ్రామంలో, నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించి దేశంలో అత్యంత ప్రతిభా వంతమైన విద్యా సంస్థల్లో మస్తాన్‌బాబు విద్యాభ్యాసం చేయడం విశేషమన్నారు. అక్కడ ప్రతిభావంతుడిగా గుర్తింపుపొందిన తరువాత ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను పక్కనబెట్టి పర్వతారోహణను ఎంచుకోవడం అపూర్వమైన విషయమన్నారు. దేశప్రతిష్ఠను ప్రపంచం లోని అన్ని ఎత్తయిన శిఖరాలపై నిలిపిన మస్తాన్‌బాబు గురించి ఈ జాతి జనులందరూ తెలుసుకోవాలన్నారు. ఇందుకు ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, ఎస్‌సీఈఆర్టీ వారితోను ఈ విషయంపై చర్చిస్తానన్నారు. వీరివెంట యుటియఫ్ నాయకులు ఓ.వెంకటేశ్వరరావు, శేషులు, శ్రావణ్, హజరత్‌బాబు, హేమంత్, ఏడుకొండలు, టి.ప్రసాదరావు తదితరులు హాజరయ్యారు.

### కడప జిల్లా

#### పిఎఫ్ స్లిప్పులు ఇవ్వాలి - ఆన్‌లైన్ చేయాలి

కడప జిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యంలో పిఎఫ్ స్లిప్పులు ఆన్‌లైన్ చేయాలని ధర్నా, బైఠాయింపు కార్యక్రమాలు చేసినా ఇంతరవరకు ఆ సమస్యల పరిష్కరించలేదని ముఖ్య కార్యనిర్వహణాధికారికి యుటియఫ్ జిల్లా శాఖ ప్రాతినిధ్యము చేయడం జరిగింది.

జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి స్పందిస్తూ పిఎఫ్ స్లిప్పులు 2013-14, 2014-15 త్వరలో ఇస్తామని తెలిపారు. అలాగే ఆన్‌లైన్ చేయటానికి నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఎన్ఐసి) జెడ్‌పి వారితో అనుమతి తీసుకున్నామని తెలిపారు. అయితే ట్రెజరీ వారికి అప్పజెప్పుతారా లేదా అని క్లారిఫికేషన్ వ్రాశాము, త్వరలో ఆన్‌లైన్ చేయటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మిరాజా మాట్లాడుతూ పిఎఫ్ స్లిప్పులు, ఆన్‌లైన్ చేయటానికి చర్యలు తీసుకొనకపోతే ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఎస్.వి.సుబ్బరాజు, రాష్ట్ర కౌన్సిలర్ పి.చంద్రశేఖర్, జిల్లాకార్యదర్శి కె. గంగన్న, నాయకులు గంగిరెడ్డి, విజయ్‌కుమార్, సివి రమణ, శ్రీకాంత్, రఫీవుద్దీన్, శ్రీనివాసులు, ఖాన్, సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

#### అవినీతి కార్యాలయంగా ఏపిజిఎల్ఐ
#### చేయి తడవనిదే ఫైలు కదలదు - పాలసీదారుల ఆవేదన

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఏప్రిల్ 24న ఆంధ్రప్రదేశ్ జీవిత భీమా కార్యాలయం (ఏపిజిఎల్ఐ) వద్ద ఉద్యోగులు ఉపాధ్యాయులు పాలసీదారులుగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్. ఓబుల్‌రెడ్డి, బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కార్యాలయం అవినీతి కార్యాలయంగా మారిందన్నారు. పాలసీదారులకు సేవలు అందించాల్సిన కొంతమంది సిబ్బంది ప్రతి పనికి ఒక రేటు పెట్టి లంచాలు వసూలు చేస్తున్నారని అన్నారు. పాలసీదారులకు సర్వీస్ అందించటంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు.

కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని పాలసీ దారుల మిస్సింగ్ క్రెడిట్స్ సవరించాలని. లోన్సు సీనియార్టీ ప్రకారం మంజూరు చేయాలని, ప్రతి నెలలో వచ్చే మిస్సింగ్ క్రెడిట్స్, జాబితా సంబంధిత అధికారులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. పాలసీదారులకు సర్వీస్ అందించటంలో నిర్లక్ష్యం విడనాడాలని లేని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏపిజిఎల్ఐ బాండ్స్, సంవత్సరిక అక్కౌంట్స్ స్లిప్స్‌ను 24 గంటలు వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పి.చంద్రశేఖర్, డి.మృత్యుం జయరాజ్, గౌరవాధ్యక్షులు బీరంసుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శులు సిహెచ్. శ్రీనివాసులు, రవికుమార్, కె.గంగన్న, మహేష్, ఏ.డి.దేవదత్త, రూతు ఆరోగ్యమేరి, ఆర్.ఉషాతులసి, మస్తానయ్య, భూషణయ్య, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జెవివి జిల్లా అధ్యక్షులు బి.రాజశేఖర్ రాహుల్, ఏపివైఎస్ఆర్‌టిఎఫ్ ఎస్‌వి రమణారెడ్డి సంఘీభావం తెలిపారు.

### కర్నూల్ జిల్లా

#### జ్యోతిరావుపూలే జయంతి

మహాత్మాజ్యోతిరావుపూలే బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికోసం, సమాజంలో కులవివక్ష నివారణకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని యుటియఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎన్.నర్సింహుడు కొనియాడారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో యుటియఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఎస్‌వి ప్రసాద రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జీవిత భాగస్వామి సావిత్రీభాయిపూలేతో కలిసి బాలికల విద్యాభివృద్ధి కోసం దేశంలోనే మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పి బాలికా విద్యకోసం కృషి చేశారన్నారు.

ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న "క్లస్టర్ స్కూల్స్" ఏర్పాటును మానుకోవాలని, పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కామన్ స్కూల్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బి.మాణిక్యంశెట్టి, జిల్లా కార్యదర్శి బి.వై.సుబ్బా రాయుడు, నాయకులు రమేష్, సంజీవరాయుడు, వీరాశేఖర్, రవి కుమార్‌రెడ్డి, చంద్రమోహన్, అంజనప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### బదిలీలు, శిక్షణల షెడ్యూల్ ప్రకటించాలి
### యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు

పాఠశాల విద్యాశాఖలో బదిలీలు, శిక్షణ తరగతులకు సంబంధించిన షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వెంకటేశ్వరరావు కోరారు. శ్రీకాకుళం పట్టణంలోని ఎన్జీవో హోంలో యుటియఫ్ ఆధ్వర్యంలో "పాఠశాల విద్యారంగం - ఉపాధ్యాయ సమస్యలు" అనే అంశంపై నిర్వహించిన విద్యా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. పదో పిఆర్‌సి అమలుకు ఏప్రిల్ జీతాలు మే ఒకటిన చెల్లించే విధంగా వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాల విద్యారంగంలో చేసే మార్పుల విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని పేర్కొన్నారు. క్లస్టర్ పాఠశాలల ఏర్పాటుపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. 30లోపు పిల్లలున్న ప్రాథమిక పాఠశాలలను, 75లోపు విద్యార్థులున్న ఉన్నత పాఠశాలలను మూసివేయాలనే ఆలోచన సరికాదన్నారు. ప్రతి గ్రామంలో ఒక పాఠశాలను ఆదర్శంగా అభివృద్ధి చేయాలని కోరారు. సర్వీసు నిబంధనల సమస్యను వెంటనే పరిష్కరించి పర్యవేక్షణాధికారుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

మధ్యాహ్న భోజన పథకం నిధులు నెలల తరబడి బకాయిలు ఉండటంతో నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ పాఠశాల విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో పదో తరగతి స్పాట్ కేంద్రాల వద్ద ఈ నెల 19న నిర్వహించే నిరసన కార్యక్రమాలను ఉపాధ్యాయులంతా విజయవంతం చేయాలని కోరారు. యుటియఫ్ జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధానకార్యదర్శులు కె.రాంగోపాల్, పి.కూర్మారావులు మాట్లాడారు. యుటియఫ్ జిల్లాశాఖ సహాధ్యక్షులు సంపతిరావు కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు జి.రామలక్ష్మి, బమ్మిడి శ్రీరామమూర్తి, ఎం.వాగ్దేవి, ఆర్.దమయంతి, పి.అప్పారావు, ఎస్.జగదీశ్వరరావు, కె.వైకుంఠరావు, కె.వి.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విద్యను బలోపేతం చేయండి - బాబురెడ్డి

**రాజాం డివిజన్** : శ్రీకాకుళం జిల్లా రాజాం డివిజన్ కేంద్రంలో ఏప్రిల్ 12న జిల్లా అధ్యక్షులు రెడ్డిమోహనరావు అధ్యక్షతన "విద్యారంగ పరిణామాలు" అనే అంశంపై సదస్సు నిర్వహించడమైనది. ముఖ్య వక్తగా యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి హాజరై "ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయండి" అని పిలుపునిచ్చారు.

బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్లస్టర్ స్కూల్స్ ఏర్పాటు, హాస్టల్స్ మూసివేయడం, ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకపోవడం, మధ్యాహ్న భోజన పథకం పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వంటి చర్యలవల్ల ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమౌ తుందని అది పరోక్షంగా కార్పోరేట్ రంగానికి ఉపయోగపడుతుందని అన్నారు. 30లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలను అన్ ఎకనమిక్ పాఠశాలలుగా ప్రకటించి మూసివేసే ఆలోచనలు ప్రభుత్వం చేస్తుందని ఇటువంటి ప్రభుత్వ పాఠశాలలకు నష్టంకల్గించే నిర్ణయాలు విరమించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఒకవైపు డిఎస్‌సి ప్రకటించి మరోవైపు రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలను మూసివేయటం సరైనది కాదని, ఖాళీలను భర్తీ చేయాలని, ఎయిడెడ్ స్కూళ్ళను కొనసాగించాలన్నారు. ముఖ్యమంత్రి హామీ యిచ్చిన మేరకు మే నెల ఒకటో తేదీ నుండి 2015 పిఆర్‌సి నూతన వేతనములు పొందేలా ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు.

సిసిఇ మోడల్‌లో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులే పరీక్షలు నిర్వహించాలని చెబుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3,5,8 తరగతులకు పరీక్షలు నిర్వహించడం ద్వంద ప్రమాణాలను సూచిస్తుందని అన్నారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు సంబంధం లేకుండా ఇతరులతో పరీక్షలు నిర్వహిస్తాననడాన్ని ఖండిస్తున్నామని దీనిని వెంటనే విరమించుకోవాలన్నారు. అన్ని అర్హతలుకల్గి పోటీ పరీక్షలో ఉత్తీర్ణతపొంది 10 సం॥గా పనిచేస్తున్న కెజిబివి టీచర్లకు మరలా పరీక్షలు పెట్టి ఉద్యోగంలో కొనసాగిస్తాననడంను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్షుడు రెడ్డిమోహనరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఐక్య ఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా చేరాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో జిల్లా పరిషత్, రిమ్స్, ట్రెజరీలలో పేరుకుపోయిన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ధర్నాలు నిర్వహించి సమస్యలు సాధించడం మనయొక్క విజయమన్నారు. ఈ కార్యక్రమంలో వంగర, సంతకవిటి మండలాల విద్యాశాధికారులు కె.పున్నయ్య, వై.దుర్గారావు, యుటియఫ్ డివిజన్ కార్యదర్శి ఏక్కివాసు, రాజాం, వంగర, రేగిడి, సంతకవిటి జి.సిగడాం మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.నీలయ్య, వి.శివరాంనాయుడు, బి.వెంకటరావు, సి.హెచ్.వైకుంఠరావు, జి.రాంబాబు, ఎం.దామోదరరావు, వి.ఆనందరావు, జి.మధుబాబు, జిల్లా కార్యదర్శులు ఏ.భాస్కరరావు, డి.ప్రకాశరావు, కె.గౌరినాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేష్, భామిని, ఇచ్ఛాపురం, సీతంపేట, వీరగట్టాము మండల శాఖ అధ్యక్షులు పి.సత్యంనాయుడు, బి.సూర్య నారాయణ, సోమయ్య, శివాజి, మారెళ్ళ, కృష్ణమూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ పి.మురళి, ముఖ్య నాయకులు జి.చంద్రశేఖర్‌నాయుడు, కె.తిరుపతి రావు, బి.గౌరీశ్వరరావు, బి.రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

### యుటియఫ్ అధ్యయన తరగతులు

శ్రీకాకుళంలోని ఎన్‌జిఓ హోమ్‌లో ఏప్రిల్ 27న యుటియఫ్ జిల్లా శిక్షణా తరగతులు జిల్లా అధ్యక్షులు రెడ్డిమోహనరావు అధ్యక్షతన జరిగింది. సిఐటియు సీనియర్ నాయకులు విజికె మూర్తి "ప్రభుత్వాల ఆర్థిక విధానాలు - విద్యపై వాటి ప్రభావం" అనే అంశంపై, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, "సరళీకరణ విధానాలు - విద్యారంగ పరిణామాలు" అనే అంశంపై శిక్షణ యిచ్చారు.

సంస్కరణల పేరుతో ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సహకాలుగా రూ.5,89,000 వేల కోట్లు ఇచ్చి ప్రభుత్వ విద్యకు మాత్రం బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు తగ్గించడం దారుణమన్నారు. స్కూళ్ళను మూసివేసే విధంగా క్లస్టర్ స్కూల్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. క్లస్టర్ విధానంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో సుమారు 30వేల పాఠశాలలు మూతపడినాయి. దీనిని నివారించడానికి ప్రజలు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టి ప్రతి పంచాయితీలో ఒక మోడల్ స్కూల్ 5+1 ఉపాధ్యాయులు ఉండేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలన్నారు.

శ్రీనివాస్ మాట్లాడుతూ సరళీకరణ విధానాల పేరుతో ఉన్నత విద్యను మూసివేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. మధ్యాహ్న భోజన పథకంకు నిధులు కేటాయించకుండా వారికి

## సంతాపం



యుఎ నర్సింహమూర్తి (1944 - 2015)

సుప్రసిద్ధ రచయిత డాక్టర్ యు.ఎ.నరసింహమూర్తి మరణం తెలుగు సాహిత్య లోకానికి తీరని నష్టం. తన జీవితాన్ని సాహిత్యా వికాసానికి అంకితం చేసిన నరసింహమూర్తి 1944 ఫిబ్రవరి 10న విజయనగరం జిల్లా లింగాల వలసలో జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంఏ (తెలుగు) పూర్తిచేసి "ఔచిత్య ప్రస్థానం - సూరన కవిత్వం" అన్న అంశంపై పరిశోధన చేసి పిహెచ్‌డి సాధించారు. ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించి సుదీర్ఘకాలం అధ్యాపకునిగా పనిచేసి విజయనగరం మహారాజ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖాధ్యక్షులుగా పదవీ విరమణ చేశారు. ఆరోగ్యకరమైన తెలుగు సాహితీ విమర్శకుల్లో ప్రముఖుడైన నరసింహమూర్తి అనేక గ్రంధాలు రచించారు. 'చాసో కథాశిల్పం'పై రచించిన గ్రంధానికి గాను ఆయనకు తెలుగు విశ్వవిద్యాలయం అవార్డు ఇచ్చి సత్కరించింది. ప్రతిష్ఠాత్మకమైన రవీంద్రనాథ్ ఠాగూర్ ఫెల్లోషిప్ దక్కిన తెలుగు వారు ఆయనొక్కరే. గురజాడ 150వ జయంతోత్స వాల్లో రాష్ట్ర ప్రభుత్వం గురజాడ సాహితీ పురస్కారంగా లక్ష రూపాయలు అవార్డుగా అందజేసింది.

తెలుగు సాహిత్య లోకం ఒక పెద్ద దిక్కును కోల్పోయింది. వారి మృతికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది.

వేతనాలు చెల్లించకుండా, భోజన పథకంను ఇస్కాన్ సంస్థకు అప్పగించడానికి ఆలోచన చేస్తుందన్నారు. ఇటువంటి విద్యారంగ వ్యతిరేక విధానాలు విడనాడాలన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు. "ఉద్యమాలతోనే విద్యారంగ పరిరక్షణ" చేసుకోవచ్చునని జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో కె.కామేశ్వరరావు, ఎస్.కిషోర్ కుమార్, జి.రామలక్ష్మి, పి.అప్పారావు, బి.శ్రీరామమూర్తి, ఎస్.జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పశ్చిగోదావరి జిల్లా
### టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రదానోత్సవం

యుటియఫ్ యలమంచిలి మండలశాఖ ఆధ్వర్యంలో 5,10 తరగతుల 19వ యుటియఫ్ టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రదానోత్సవ సభ ఏప్రిల్ 14న కట్టాపాలెం ప్రాథమికోన్నత (యుపి) పాఠశాలలో జిల్లా ప్రధానకార్యదర్శి షేక్‌సాబ్జీ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, ప్రభుత్వ విప్ అంగర రామమోహన్, ఎమ్మెల్సీ మేకా శేషులు హాజరై సందేశాలిచ్చినారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ 19 సం॥లుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం చాలా అభినందనీయమని మండలశాఖ కృషిని కొనియాడారు. ఆర్థిక భారంతో చదువు కొనసాగించలేని విద్యార్థులు ఎవరైనా వుంటే తనవద్దకు తీసుకొని రావాలి, వారిని తను చదివిస్తానని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సర్వశ్రీ బందు వెంకట్రావు, సర్పంచ్, ఆరిమిల్ల శారదాలక్ష్మి ఉమాదేవి మాజీ ఎంపిటిసి, బడుగు హనుమంతరావు మాజీ సర్పంచ్, గుబ్బల పల్లారావు గ్రామీణ వైద్యులు, ఉపాధ్యాయులు డి.వి.సరోజని, చేగొంటి కళ్యాణ్‌లు పాల్గొన్నారు. టాలెంట్ నివేదికను మండలశాఖ ప్రధానకార్యదర్శి మంచెం వెంకటేశ్వరరావు ప్రవేశపెట్టారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ, జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్, జిల్లా కార్యదర్శులు రామభద్రం, బి.గోవమూర్తి, మండల కార్యదర్శులు పి.క్రాంతికుమార్, ఎ.శ్రీనివాసు, జి.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, డి.వి.శాస్త్రి, ఇ.డి.వి.ప్రసాద్, డి.వి.సరోజిని, ఎం.అనురాధ, ఎ.ఎ.ఆర్.కె.పార్థసారథి, జి.వి.సుబ్రహ్మణ్యం, కె.ఎ.రవికుమార్ పాల్గొన్నారు. మండలశాఖ అధ్యక్షులు బి.మాణిక్యాల రావు వందన సమర్పణచేశారు.

### తూర్పుగోదావరి జిల్లా
### నూతన విద్యారంగ ప్రతిపాదనలపై సమావేశం

ఏప్రిల్ 22న అమలాపురం జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాలనందు జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ అధ్యక్షత నూతన విద్యారంగ ప్రతిపాదనలపై సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు హాజరైనారు. క్లస్టర్ పాఠశాలలు, అన్ ఎకనమిక్ స్కూల్స్, పాఠశాలల మూసివేత, రేషనలైజేషన్, పిఆర్‌సి ఉత్తర్వులు వంటి అంశాలపై విపులంగా ప్రసంగించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు, జిల్లా కార్యదర్శులు యం.వెంకటేశ్వరరావు, పెంకే వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు

**అమలాపురం:** ఏప్రిల్ 23న అమలాపురం ఎంప్లాయీస్ హోమ్‌నందు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్. విశ్వనాథ్ అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. నివేదికను జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు ప్రవేశపెట్టారు. జిల్లా కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరరావు, బేతినీడి శ్రీనివాస్, పెంకే వెంకటేశ్వరరావు, జె.సత్యనారాయణ మరియు కోనసీమ 16 శాఖల బాధ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**రామచంద్రపురం :** పిల్లా వారి మున్సిపల్ హైస్కూల్‌నందు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. జిల్లా కార్యదర్శి ఎంఆర్‌సి మోహన్ నివేదికను ప్రవేశపెట్టారు. రామచంద్రపురం ఏరియా శాఖల బాధ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**రాజమండ్రి** డిఎంహెచ్ స్కూల్‌నందు టిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్ నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, జిల్లా కార్యదర్శులు ఎం.విజయగౌరి, టి.జి.వాషింగ్టన్, రాజమండ్రి ఏరియా శాఖల బాధ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**కాకినాడ** యుటియఫ్ హోమ్‌నందు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. జిల్లా కార్యదర్శి జోగా అప్పారావు నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా కోశాధికారి కెవి ప్రసాద్‌బాబు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా కార్యదర్శులు చక్రవర్తి, చలపతి, సోనీ, కుటుంబ సంక్షేమ పథకం ప్రధానకార్యదర్శి సిహెచ్.వి.రమణ, కాకినాడ ఏరియా శాఖల కార్యదర్శి పి.నాగేశ్వరరావు, పెద్దాపురం ఏరియా శాఖల బాధ్యులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### మహిళా ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు

ఏప్రిల్ 24న కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు మహిళా ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడ మైనది. "ఉపాధ్యాయ ఉద్యమం - మహిళల పాత్ర" అనే పాఠాన్ని జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి బోధించారు. మధ్యాహ్నం వర్తమాన విద్యారంగ పరిణామాలు అనే పాఠాన్ని జిల్లా కార్యదర్శి మరియు మహిళా సబ్ కమిటీ కన్వీనర్ ఎం.విజయగౌరి బోధించారు.

### డిఎస్‌సి అవగాహన తరగతులు

ఏప్రిల్ 26, 27 తేదీలలో రెండు రోజులపాటు అమలాపురం, రాజమండ్రి, కాకినాడ కేంద్రాలుగా యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ డిఎస్‌సి అవగాహనా తరగతులను నిర్వహించింది. కె.బాలకృష్ణ, ఆనంద్, శ్రీకృష్ణసాయి, నాగేశ్వరరావు తదితరులు సైకాలజీ, గణితం, సైన్స్, సోషల్ విషయాలపై అవగాహన కల్పించారు.

### గుంటూరు జిల్లా

### డిపార్ట్‌మెంటల్ పరీక్షల శిక్షణ శిబిరం

గుంటూరు : డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు హాజరయ్యే ఉపాధ్యాయుల ప్రయోజనార్థం బ్రాడీపేటలోని యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 16,17తేదీలలో డిపార్ట్‌మెంట్ పరీక్షల అవగాహనా శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈవో, జిఓ పరీక్షలపై కల్పిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని పరీక్షలను విజయవంతంగా రాయాలని సూచించారు. రాష్ట్ర కోశాధికారి సంజీవరెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మోడల్ పేపర్లతో అవగాహన కల్పిస్తామని తెలిపారు. శిక్షణ తరగతులకు యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె. సంజీవరెడ్డి, యుటియఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ కుమార్ రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించారు. రెండు విడతలుగా జరిగిన శిక్షణా తరగతులలో 100మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు కె.నాగ మల్లేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పిఐ పాల్‌రాజు, ఆడిట్ కమిటీ సభ్యులు జగదీష్‌కుమార్, శాంతారావు పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొని సందేశమిచ్చారు.

**మంగళగిరి :** యుటియఫ్ మంగళగిరి ప్రాంతీయ శాఖల సమావేశం ఏప్రిల్ 6న సీనియర్ నాయకులు డి.మాలకొండయ్య అధ్యక్షతన స్థానిక పెన్షనర్స్ హోమ్‌లో జరిగింది. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై కూడా తాను యుటియఫ్ చేపట్టే విద్యారంగ పరిరక్షణగా ఉద్యమాలకు తమ మద్దతు కొనసాగిస్తానని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ప్రసంగిస్తూ మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు గత 8 ఏళ్ళుగా విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో, బయట అలుపెరగని పోరాటం చేశారన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు మెసలి పకీరయ్య ప్రసంగిస్తూ కెఎస్ లక్ష్మణరావు నైతికంగా విజయం సాధించినట్లే అన్నారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.కుమార్‌రాజా ప్రసంగిస్తూ యుటియఫ్ క్యాడర్, ఇతర ప్రజాసంఘాలతో కలిసి సమర్థవంతంగా పనిచేసిందని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి రాబోవు రోజుల్లో యుటియఫ్ కార్యకర్తలు మరింత సమర్థవంతంగా పని చేయాలన్నారు.

సమావేశంలో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు జికె రామారావు, ఆప్టా నాయకులు కైలాసనాథ్‌బాబు, యుటియఫ్ జిల్లా నాయకులు యు.రాజశేఖర్, శివపూర్ణయ్య, బి.ఆదిలక్ష్మి, ప్రాంతీయ శాఖల నాయకులు కె.నాగకుసుమకుమారి, పి.పేర్రాజు, ఎ.వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, చిన అంకారావు, ఏడుకొండలు, ఆంజనేయులు, రాంబాబు, సతీష్, ఏ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

**కెజిబివి :** కెజిబివి ఎస్ఓ మరియు సిఆర్‌టి మరియు పిఇటిల సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 28న యుటియఫ్ కార్యాలయం ఒంగోలునందు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి యుటియఫ్ బాధ్యులు డి.వీరాంజనేయులు, ఎం. వెంకటేశ్వరరెడ్డి, సిఐటియు బాధ్యులు మంజుందార్, కెజిబివి బాధ్యులు కె.రత్నమాల, ఎస్‌కె షబీనాబేగం, కెజిబివి టీచర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కెజిబివి టీచర్లు వారి పాఠశాలల, వృత్తిసమస్యల పరిష్కారం కొరకు సంఘటితం కావాలని, సంఘంగా ఏర్పడాలని తెలియజేశారు. యుటియఫ్‌కు అనుబంధ సంఘంగా కొనసాగాలని టీచర్లు అభిప్రాయపడ్డారు. పలు సమస్యలు పరిష్కారం కొరకు నూతన కమిటీ కూర్చొని చర్చించి కృషి చేయాలని సూచనలు చేశారు.

అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నికల అధికారి ఎం. వెంకటేశ్వరరెడ్డి ప్రకటించారు. కెజిబివి జిల్లా గౌరవాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, అధ్యక్షులుగా కె.రత్నమాలినీదేవి, ప్రధానకార్యదర్శి సిహెచ్ చిన్నా దేవి, సహాధ్యక్షులుగా ఎన్.స్రవంతి, వై.మెర్సినమోమి, కోశాధికారిగా ఎస్‌కె షబీనాబేగం, ఆఫీసు బేరర్లుగా సిహెచ్.శారదాదేవి, కె.ఇందిరాసుహాసిని, జి.సురేఖ, జి.జ్యోతి, ఎన్.శారద ఎన్నికైనారు.

యుటియఫ్, కెజిబివిలు కల్సి విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు డి.వీరాంజనేయులు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో యుటియఫ్ నాయకులు ఎస్.రవి, ఎం.రామ్మోహన్, ఎం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

### మోడల్ డిఎస్‌సికి అపూర్వ స్పందన

ఏప్రిల్ 30న కనిగిరి గవర్నమెంట్ హైస్కూల్‌నందు యుటియఫ్ & టీచర్స్ అకాడమీ కనిగిరి వారు సంయుక్తంగా నిర్వహించిన మోడల్ డిఎస్‌సి ఎగ్జామ్స్‌కు అపూర్వ స్పందన వచ్చింది. కందుకూరు, డివైఇఓ చాంద్‌బేగం, పి.సి.పల్లి ఎంఇఓ ఆర్.శ్రీనివాసులు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి మాలకొండారెడ్డి, జి.రత్నయ్య, జిల్లా సుబ్బారావు, 4 మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మోడల్ పేపర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ మోడల్ పరీక్షానంతరం రిజల్టు ప్రకటించారు. మొత్తం 365మంది వ్రాశారు.

యుటియఫ్ టీచర్స్ అకాడమీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోవు డిఎస్‌సిలో ఎక్కువ ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి నల్లిపు రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు.

### చిత్తూరు జిల్లా

**కుప్పం :** ఏప్రిల్ 8న కుప్పంలోని స్థానిక ఎన్‌జిఓ హోమ్‌నందు "క్లస్టర్ స్కూళ్ళు - ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ" అంశంపై డివిజన్ స్థాయి సదస్సు కుప్పం మండల యుటియఫ్ అధ్యక్షులు చింతకాయల చిట్టిబాబు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక పథకం ప్రకారం పాఠశాల విద్యను ప్రైవేటీకరింపజేసే ప్రయత్నాలు చేస్తున్నా యని, క్లస్టర్ స్కూళ్ళపై సమగ్ర చర్చ జరిపి సాధ్యాసాధ్యాలు నిర్ణయిం చాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలనే నిబద్ధతతో ప్రణాళికలు రచిస్తే స్వాగతిస్తామన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి బిల్లులు వెంటనే చెల్లించాలని, తమ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మరో ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ కుప్పం, పలమనేరు, శాంతిపురంలో విద్యా సదస్సులో ఉపాధ్యాయు లంతా చేరి విద్యారంగాభివృద్ధి గురించి చర్చించు కోవటం మంచి సాంప్రదాయం అని అభినందించారు. ఎప్పుడు సింగపూర్, జపాన్, చైనా, జర్మనీ అని జపించే చంద్రబాబు విద్యాభివృద్ధికి నిబద్ధత కల్గిన ప్రణాళికలు తయారుచేసి అమలు చేయగలరా? మరి చైనా, డెన్మార్క్‌లో వుండే విద్యను రాష్ట్రంలో ఎందుకు ప్రవేశపెట్టరని ప్రశ్నించారు. కేరళలో వుండే విద్యావిధానం అమలు చేయాలని, క్లస్టర్ స్కూళ్ళపై సమగ్ర చర్చ జరపాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకొనుటలో ఉపాధ్యా యులు త్యాగాలకు సిద్ధపడాలని, కేరళలో ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు తమతోపాటు తీసుకెళ్తారని, మనం కార్పొరేట్‌కు ఎందుకు ఆకర్షితులమౌతున్నామో ఆత్మ పరిశీలన చేసు కోవాలని అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఉపాధ్యాయరంగ పరిరక్షణే ధ్యేయంగా, విద్యారంగ అభివృద్ధికి పేదవారికి సరైన విద్యనందిం చడం కోసం ఎన్ని పోరాటాలకైనా సిద్ధం అని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమంద్రారెడ్డి మాట్లాడుతూ కుప్పంలో ఎప్పుడు సమస్యల పరిష్కారానికి నిబద్ధత కల్గిన సంఘంగా యుటియఫ్ ప్రయత్నం చేస్తుందని, జిల్లా పక్షాన స్థానిక నాయకత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు ప్రసంగిస్తూ నిబద్ధత కల్గిన యుటియఫ్‌లో చేరి ఉపాధ్యాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకోపోవాలని, అలాగే సమస్యలకై పోరాటంలో యుటియఫ్ ముందుంటుందని చెప్పారు. జిల్లా ప్రధానకార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి ప్రసంగిస్తూ సమస్యల పరిష్కారంలో యుటియఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక యుటియఫ్ నాయకులు చింతకాయల చిట్టిబాబు, కె.కుప్పరాజు, హేమాంబరరావు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, సీనియర్ నాయకులు, క్రిష్ణయ్య, శ్రీనివాసులు, దాదాపు 200మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**యర్రావారిపాలెం :** వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలను చేపట్టాలని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఏప్రిల్ 20న యర్రావారిపాలెం (మం) కలికిరివాండ్లపల్లెలోని ప్రాథమిక పాఠశాల వారికోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులందరికీ సెలవుల్లో కౌన్సిలింగ్ నిర్వహించడం వల్ల ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. 2013లో కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ కాకుండా ఉన్న ఉపాధ్యాయులకు వారి ఐచ్చిక ప్రకారం బదిలీలో ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013లో కౌన్సిలింగ్‌లో ఉపాధ్యాయులు కోరుకున్న స్థానాలు రేషనలైజేషన్‌లో ప్రస్తుతం లేకుండా పోయాయన్నారు. ఇలాంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలింగ్ లో వారికి ఐచ్ఛిక అవకాశాన్ని కల్పించాలన్నారు. జిల్లాలో మధ్యాహ్న భోజనం, నిధుల విడుదల, రూ.16కోట్లు, రాష్ట్ర వ్యాప్తంగా రూ.126 కోట్లు బకాయిలున్నాయనని, వీటి అన్నిటినీ వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులతో పాటు భౌతికశాస్త్ర ఉపాధ్యాయులను కూడా మంజూరు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్లస్టర్ పాఠశాలలో ఏర్పాటు చేసేటప్పుడు స్థానిక పరిస్థితులను పరిధిలోకి తీసుకో వాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావంతో మెలగాలన్నారు. ఎంపిపి రేవతి పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, జామెట్రీ బాక్సులు, నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుబ్బ రాజు, యుటియఫ్ చిత్తూరు జిల్లా కార్యదర్శి జి.రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి కె.సదాశివారెడ్డి, యర్రావారిపాలెం(మం) అధ్యక్షులు డి. రామచంద్రయ్య, ప్రధానకార్యదర్శి ఆర్.సురేష్‌బాబు, కె.వి.పాలెం నాయకులు చంద్రశేఖర్, ఆర్జెయుపి నాయకులు మల్లెల సిద్దయ్య, టిఎన్ఎస్‌యు జిల్లా ప్రధానకార్యదర్శి బెంగుళూరు రమేష్, సర్పంచ్‌లు పి.రమేష్, కె.మహేష్, జెపిటిసి బి.కుమార్, ఎంపిపి రేవతి తదితరులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

### కడప జిల్లా

కడప : విద్యారంగ పరిరక్షణ వేదిక "క్లస్టర్ పాఠశాలలు- దుష్పరి ణామాలు – కర్తవ్యాలు" అనే అంశంపై జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డిసిఇబి హాల్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ డా|| ఎం. గేయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ కనీస మౌలిక వసతులు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. విద్యారంగ వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. మంచి విద్య, వైద్యం ప్రభుత్వాలు అందిస్తే ప్రైవేట్ పాఠశాలలు, ప్రైవేట్ హాస్పిటల్స్‌కు ఎవరూ వెళ్ళరన్నారు. కొత్త ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికీ రేషనలైజేషన్ పేరుతో వేలాది పోస్టులు, పాఠశాలలు రద్దు చేయటం జరిగిందన్నారు.

క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు ఆలోచన విరమించే వరకు మీ పోరాటాలను ఉధృతం చేయాలని మీ పోరాటాలకు పూర్తి సహకారాన్ని అందిస్తామ న్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోకి తీసుకురావటానికి ప్రభుత్వానిది బాధ్యత అన్నారు. జిల్లాలో అన్ని సంఘాలు కలిసి పని చేయటం అభినందనీయం. విద్యారంగ పరిరక్షణ వేదిక ప్రతినిధులు జివి నారాయణరెడ్డి, బి.లక్ష్మి రాజ, కె.సురేష్‌బాబు, బి.సుబ్బారాయుడు, ఎస్.వి.రమణారెడ్డి, కె. వీరన్న, నరసింహారెడ్డి, ఎస్.ఇక్బాల్ మాట్లాడుతూ క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు ఆలోచన విరమించే వరకు ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, ఎస్ఎంసి కమిటీలు కలుపుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతామన్నారు. ఈ సదస్సులో ఎస్.రామ మోహన్‌రెడ్డి, పి.చంద్రశేఖర్, ఆర్.ఉషా తులసి, ఇ.జయరామయ్య, కె.గంగన్న, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### కర్నూల్ జిల్లా

**యమ్మిగనూర్ :** 2013 మే నెలలో జరిగిన ట్రాన్స్‌ఫర్స్‌లో బదిలీ అయి రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బదిలీ అయిన స్థానం సర్‌ప్లస్ అయితే బదిలీని రద్దు చేయడం, బదిలీ రద్దు చేయాలని కోరుకున్న వారికి రద్దు చేసి తాజాగా నిర్వహించే బదిలీల కౌన్సిలింగ్‌లో పాల్గొనే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో యుటియఫ్ నాయకులు ఎస్.దావీదు, ఎం.నాగరాజు, బిల్‌షాజర్, హనుమంతు, రాఘవేంద్ర, రామాంజనేయులు, జ్ఞానప్రకాష్, లవ కుమార్, విజయ్‌కుమార్, పెద్దారెడ్డి, భాస్కర్, రాజశేఖర్, కౌలన్న, భాగ్యరాజు, రవికుమార్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



## విజయనగరం జిల్లా

ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విజయనగరం జిల్లా కేంద్రంలో "విద్య-సామాజిక న్యాయం" అనే అంశంపై సభ జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణారావు, త్రినాథ, సత్యశ్రీనివాస్, నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సహాధ్యక్షులు జి. నిర్మల అధ్యక్షతన జరిగిన సభలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయ గౌరి మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసి, వివక్షతలేని సమాజాన్ని చూడాలని ఆశించారని, రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, రమేష్ పట్నాయక్, జి. పార్వతి, జె.ఈశ్వరరావు, త్రినాథ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**పార్వతీపురం :** పార్వతీపురంలో ఆర్‌టిసి కాంప్లెక్సు నుండి అంబేదర్ విగ్రహం వరకు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.మురళీ మోహన్ మాట్లాడుతూ పీడిత ప్రజానీకానికి విద్యను దరి చేర్చాలని ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, జగన్నాథం, భాస్కరరావు, రమేష్, రాజారావులు తదితరులు పాల్గొన్నారు.

**బొబ్బిలి :** యుటియఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వి.ప్రసన్న కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయ గౌరి, జిల్లా కార్యదర్శులు పి.మధుసూదనరావు, వై.స్వామినాయుడు, పి.వరప్రసాదు, ఆర్.వరప్రసాదు, కె.రామకృష్ణ, జి.గంగులు, చంటి, సుధాకర్, బాబూరావులు "అంబేద్కర్ చరిత్ర - మన కర్తవ్యాల"పై మాట్లాడారు. ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

**రామభద్రపురం :** మండలశాఖ అధ్యక్షులు ఎన్.వి.రమణ అధ్యక్షతన ఉన్నత పాఠశాలలో జయంతిని జరిపారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ప్రసాదు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి వి.ప్రసన్నకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్‌లు ఆ సభలో పాల్గొని ప్రసంగించారు. విద్యారంగంలో ఈనాటి మార్పులు అంబేద్కర్ ఆశయాలకు భంగం కలిగించేవిగా ఉన్నాయని, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

**గరివిడి:** గరివిడి ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి ఎ.సత్యశ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి సభను నిర్వహించారు. తొలుత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణారావు, సత్యశ్రీనివాస్, అప్పలనాయుడు, బంగార్రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో జరిగిన సభలో ఎం.కృష్ణారావు మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన సామాజిక వర్గాల పట్ల నిలిచాడని, అతని కలలను సాకారం చేయాలని అన్నారు.

**భోగాపురం:** మండలశాఖ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో జిల్లా కార్యదర్శి ఇ.రాములప్పడు, మండల నాయకులు ప్రసాద్, వెంకటేశ్వరరావు, అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

**మెరకముడిదాం :**విజయనగరం జిల్లా మెరకముడిదాం మండ లంలోని ఇప్పల వలసలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఏప్రిల్ 14న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుదరాయ వలస సబ్ ఇన్స్‌స్పెక్టర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సామాజిక న్యాయంకోసం పోరాడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.

## గుంటూరు జిల్లా

డా॥బిఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, వారి ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని యుటియఫ్ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, లాడ్జిసెంటర్‌నందుగల అంబేద్కర్ విగ్రహానికి యుటియఫ్ నాయకులు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, విశేషంగా కృషి చేశారని, భారతరాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. వారి ఆశయాల ప్రకారం సేవ చేయాల్సిన అవసరం వుందని, పేద, బడుగు వర్గాల పిల్లలు విద్యను అభ్యసించి ఉన్నత పౌరులుగా తయారు కావాలని తెలిపారు.

ఈ కార్యక్రమం యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్ కుమార్, యుటియఫ్ సీనియర్ నాయకులు ఎన్.తాండవకృష్ణ, ఆడిట్ కమిటీ సభ్యులు జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

**కనిగిరి :** ఏప్రిల్ 14న డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులు కంభం బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. యుటియఫ్ ఆఫీసు నందు జరిగిన సమావేశంలో డా॥ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత దేశంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడని చెప్పారు.

యుటియఫ్ కనిగిరి ప్రాంతీయ మండలాల బాధ్యులైన జిల్లా కార్యదర్శి నల్లపు రామచంద్రారెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డి, కె.క్రిష్ణమూర్తి, వి.మాలకొండారెడ్డి, ముక్కు తిరుపతి రెడ్డి, ఎస్‌కె ఖాజారషంతుల్లా, కె.వెంకటేశ్వర్లు, టివి రామయ్య, ఎం. రాము, జి.మోషే, గాయం వెంకటరెడ్డి, కాసు సురేంద్రరెడ్డి, నాలుగు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

డా॥ బిఆర్ అంబేద్కర్ 125వ జయంతోత్సవాలు స్థానిక యుటియఫ్ కార్యాలయమునందు ఘనంగా నిర్వహించబడ్డాయి. అంబేద్కర్ ఆశయాలకు అనుకూలంగా అందరు పనిచేయాలని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న వక్తలు ప్రసంగించారు. రాజ్యాంగ సృష్టికర్తేకాదు, పేద, బడుగు వర్గాల ఆశాజ్యోతిగా వర్ణించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు రిజర్వేషన్లు అమలు కాబడుతున్నాయని, ఆయన అట్టడుగు బడుగు, బలహీనవర్గాల గుండెల్లో వున్నారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షు లు జి.శ్రీరామమూర్తి, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు

ఎం.సోమశేఖర నాయుడు, ఎన్.గుణశేఖర్‌రెడ్డి, కె.శేఖర్, సునందనరెడ్డి, త్యాగరాజులు రెడ్డి, యాదమరి ఎంఇఓ జయప్రకాష్, క్రిష్టయ్య, గోవిందస్వామి, కనకాచారి, శివకుమార్, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

**తిరుపతి :** యుటియఫ్ తిరుపతి డివిజన్ శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న తిరుపతి యుటియఫ్ భవనంనందు మహాత్మా జ్యోతీరావ్ పూలే 189వ జయంతిని జరుపుకోవడం జరిగింది. ఈ జయంతోత్సవ సభకు డివిజన్ కన్వీనర్ ఇ.చిన్నస్వామి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పిదప పూలే యొక్క ఉద్యమ చరిత్రను తెలియజేస్తూ కుల నిర్మూలనా పోరాటాల పితామహుడు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అవిశ్రాంతంగా పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావ్ పూలే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమ శేఖరనాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.గుణశేఖరరెడ్డి, కన్వీనర్ ఇ.చిన్నస్వామి, డి.నిర్మల మాట్లాడుతూ కుల మతాలను నిచ్చెన మెట్లతో పోల్చి నిర్మితమైన ఈ హిందూ వ్యవస్థలో బడుగు బలహీన వర్గాలతోపాటు అస్పృశ్యులకు ముఖ్యంగా స్త్రీలకు విద్యే అవసరం లేదని వారి జీవిత కాలాలు బానిసలుగా బతకాల్సిందేనని చెప్పిన మనువాద చట్టాలపై తిరుగుబాటు చేసి స్త్రీ విద్యకి తన భార్యను మొదట విద్యావంతులను చేసి స్త్రీలకు విద్యను అందించిన మొదటి వ్యక్తని తెలిపారు. జిల్లా మండల నాయకులు ఎం.జనార్ధన్‌రెడ్డి, రెడ్డెప్ప, మోహన్‌కుమార్, చంద్రశేఖర్ నాయుడు, ముని రామయ్య, నాగేశ్వరనాయుడు, పట్టాభి, రవణప్ప, గంగయ్య, రంగ నాథం, కేశవులు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

**యాదమరి:** చిత్తూరు జిల్లా యాదమరి మండలశాఖ 21వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక యాదమరి జిల్లా పరిషత్ ఆవరణయందు జిల్లా గౌరవాధ్యక్షులు జి.శ్రీరామమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించినారు. గత 21 సంవత్సరాలుగా మండలంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో జిల్లాశాఖ భాగా స్పందిస్తుందని వారు తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర్‌నాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.గుణ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అగ్రగామి సంఘంలో మనం ఉన్నామని, రాజీలేని పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయుల సమస్యలపై స్పందిస్తున్న ఏకైక సంఘం యుటియఫ్ అని పేర్కొన్నారు. ఉద్యమ నిర్మాతల బాటలో నేటి యువతరం పనిచేయాలని వారు పేర్కొన్నారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 20మంది ఉపాధ్యాయులకు యుటియఫ్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల గౌరవాధ్యక్షులు ఎస్.క్రిష్ణయ్య, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గోవిందసామి యాదల్, కనకాచారి, శివకుమార్, సునందనరెడ్డి, జిల్లా నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### కడప జిల్లా

విద్యారంగ పరిరక్షణ వేదిక డా॥ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విద్యారంగ పరిరక్షణ వేదిక నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరం చేయటానికి క్లస్టర్ పాఠశాలల ఏర్పాటుతో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్న దన్నారు. అలాగే పేద విద్యార్థులకు కూడు,గూడు, నీడ కల్పిస్తున్న సంక్షేమ హాస్టళ్ళను మూసివేయటానికి సిద్ధపడటం ఆశ్చర్యంగా వుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయటానికి సిద్ధపడిందన్నారు.

క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు, సంక్షేమ వసతి గృహాల రద్దు ఆలోచన విరమించే వరకు ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జి.వి.నారాయణరెడ్డి, బి.లక్ష్మిరాజ, యు.జయరామయ్య, రామసుబ్బ రాజు, సుబ్బరాయుడు, బాలశౌరిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఇక్బాల్, హిదయతుల్లా, శివార్జున, పి.చంద్రశేఖర్, కె.గంగన్న, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

**కావలి :** ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా ప్రాంతీయ మండలశాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ కార్యకర్తలు ర్యాలీగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి జరిగిన సమావేశానికి జలదంకి మండలశాఖ అధ్యక్షులు ఎస్‌వి దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి చలపతిశర్మ, జిల్లా కమిటీ సభ్యులు బి.మాధవరావు, మహిళా ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి.కల్యాణి పాల్గొని మాట్లాడారు. సమాజాభివృద్ధికి ఆటంకంగా ఉన్న కులవ్యవస్థను నిర్మూలించుటకు అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని, బడుగు, బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం పనిచేశారని తెలిపారు. అందరికీ విద్య – అందు బాటులో విద్య అనే అంబేద్కర్ ఆశయాన్ని తూట్లు పొడుస్తూ క్లస్టర్ పాఠశాలల పేరుతో గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తే పేద విద్యార్థులు చదువుకు దూరమవుతారని బాలికల విద్యకు విఘాతం కలుగుతుందని వెంటనే క్లస్టర్ పాఠశాలల ఏర్పాటును విరమించు కోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సక్సెస్ ఉన్నత పాఠశాలలను కేవలం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మార్చబోతున్న చర్యవలన మాతృ భాషలో చదువుకోవాలన్న విద్యార్థులకు అవకాశం లేకుండా పోతుందన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు ఎన్.శ్రీనివాస బాబు, రాజేంద్ర బాబు, ఆనందరావు, ఎస్‌కె అబ్దుల్, ఆలీ అహమద్, జి.వేణుగోపాల్, రమేష్, రామకృష్ణ, బ్రహ్మదేవి, శ్రీనివాసులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

**డోన్ :** రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలే నివని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నర్సింహుడు పేర్కొన్నారు. ఏప్రిల్ 14న స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం స్థానిక కొత్తపేటలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. యుటియఫ్ జిల్లా, మండల నాయకులు బివై సుబ్బారాయుడు, లక్ష్మయ్య, ఎన్ఎస్ బాబు, అన్వర్‌బాషా, ప్రసాద్‌రెడ్డి, రమేష్, బొజ్జన్న డా॥సంజీవరాయుడు, సంజీవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బనగానపల్లె :** ఏప్రిల్ 14న డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతిని కర్నూలు జిల్లా బనగానపల్లె మండల యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ మండల అధ్యక్షులు పి.వి.నరసింహులు, ప్రధానకార్యదర్శి ఎన్.ప్రతాప్ ఆర్థికకార్యదర్శి కె.సత్యప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. కూడాల శంకర్‌రెడ్డి మాట్లాడుతూ అణగారిన ప్రజలకు అంబేద్కర్ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూడాల శంకర్‌రెడ్డి, ఎం.బాలరాజు, జిల్లా కార్యదర్శి ఎన్. జయప్రకాశం, మండల కార్యదర్శులు ఎన్.సతీష్ కుమార్, పి.పి.రంగన్న దేవిడ్‌నెహమియ, ఎం.విజయకుమార్, ఏ.సిహెచ్. సన్నన్న, బషీర్ అహమ్మద్, హనీఫ్‌సాహెబ్, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి స్పాట్ కేంద్రాల వద్ద ఫ్యాప్టో నిరసనలు

## శ్రీకాకుళం జిల్లా

### క్లస్టర్ పాఠశాలల ప్రతిపాదన విరమించుకోవాలి

**శ్రీకాకుళం :** ప్రభుత్వ పాఠశాల విద్యారంగం బలోపేతం చేయడానికి అన్ని చర్యలు చేపట్టాలని, క్లస్టర్ పాఠశాలల ప్రతి పాదనను పూర్తిగా విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో శ్రీకాకుళం పట్టణంలోని పదో తరగతి మూల్యాంకన కేంద్రం వద్ద ఏప్రిల్ 19న నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా, హామీలు నెరవేర్చడంలో తీవ్రజాప్యాన్ని నిరసిస్తూ దశలవారీ పోరాటం చేస్తున్నట్లు ఫ్యాప్టో రాష్ట్ర బాధ్యులు సామాల సింహాచలం అన్నారు. క్లస్టర్ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసేస్తే ప్రజలను మమేకం చేసుకొని ఉద్యమిస్తామని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ అన్నారు. ఐదు నెలలుగా ఉద్యోగుల జీతాల నుంచి ఆరోగ్య పథకం ప్రీమియం మినహాయిస్తూ నేటికీ ఆరోగ్య సేవలు అందివ్వడం లేదని, ఫిబ్రవరి 9వ తేదీన వేతన సవరణ ప్రకటన చేసి నేటికీ ఉత్త ర్వులు జారీ చేయకపోవడం ప్రభుత్వ మోసకారితనమే అని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ రమణమూర్తి అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగ వ్యతిరేక విధానాలు మానుకొని తక్షణమే ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఆందోళన అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి డి.దేవానంద్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆందోళన కార్యక్రమంలో పేడాడ ప్రభాకరరావు, కె.భానుమూర్తి, చౌదరి రవీంద్ర, సన్నుశెట్టి రాజశేఖర్, ఎ.బలరామ కృష్ణమూర్తి, కొమ్ము అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### జయప్రదం అయిన ఫ్యాప్టో నిరసన కార్యక్రమాలు

పాఠశాల విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఏప్రిల్ 19న 10వ తరగతి స్పాట్ కేంద్రాల వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన జయప్రదంగా జరిగింది. ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు ఎ.సదాశివరావు సమన్వయకర్తగా వ్యవహరించిన కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి డి. రాము, జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి, ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు బి.మోహనరావు, జెసి రాజు, డి.ఈశ్వరరావు, ఏపిటిఎఫ్ (257) నాయకులు శివాజీ, బుకారిబాబు, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు బి.నర్సింగరావు, పండిత షరిషత్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోవిందనాయుడు, పిఇటి సంఘం నాయకులు డి.తిరుపతిరావు, అప్టా నాయకులు బి.రాము, ఎస్సీ, ఎస్టీ ఉ.స.నాయకులు ఎ.పైడితల్లి, ఎస్‌టియు నాయకులు స్వామి తదితరులు మాట్లాడుతూ క్లస్టర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనను కొనసాగించారు. పిఆర్‌సి జిఓలను విడుదల చేయాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధనకు ప్రత్యేక అధికారిని నియమించాలని, పండిట్, పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని, మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, రేషనలైజేషన్ జిఓలను సవరించాలనే డిమాండ్‌తో జరిగిన ఈ నిరసనలో టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**కాకినాడ నగరం :** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో ఏప్రిల్ 19న స్పాట్ కేంద్రం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రాష్ట్ర ఫ్యాప్టో సంఘం యిచ్చిన పిలుపుమేరకు పలు ఉపాధ్యాయ సంఘాలు ఈ నిరసనలో పాల్గొన్నాయి. ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశాయి. తద్వారా ఎంఈఓ, డివైఈవో పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, అలాగే పండిట్, పిఇటీ పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు చర్యలుతీసుకోవాలని కోరాయి. ప్రత్యేక ఉపాధ్యాయులుగా పనిచేసిన వారికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశాయి. కొత్తగా నెలకొల్పనున్న క్లస్టర్ పాఠశాలల విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశాయి. ఇలా అపరిష్కృతం గా ఉన్న పలు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు కెవి శేఖర్, పి.సుబ్బరాజు, డివి రాఘవులు, పి.విష్ణుమూర్తి, తెలగాని వెంకట్రావు, కె.వీర్రాజు, ఎన్.జార్జి వీర్రాజు, ఐ.రవి, శ్రీనివాస్, గోవిందు, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరింలని అలానే 10వ పిఆర్‌సి జిఓలను వెంటనే విడుదల మరియు క్లస్టర్ పాఠశాలల ప్రతిపాదన రద్దు చేయాలనే ప్రధానమైన డిమాండ్ల సాధనకు స్పాట్ కేంద్రాల వద్ద నిరసన కార్యక్రమానికి ఫ్యాప్టో యిచ్చిన పిలుపుమేరకు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాప్టో కో-చైర్మన్, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్. శ్రీకాంత్ మాట్లాడుతూ క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు వలన పేదలకు ఉచిత విద్య దూరం అవుతుందని తద్వారా బడిబయట పిల్లల సంఖ్య పెరుగుతుందని కావున క్లస్టర్ ప్రతిపాదనలను విరమించుకోవాలని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. అనంతరం ఏపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.సాల్మన్‌రాజు, పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు గిరిరాజు, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రెడ్డి దొర, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు కెవి రమణ, ఏపిటిఎఫ్ 1938 జిల్లా అధ్యక్షులు దుర్గారావు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తదితరులు ప్రసంగించారు. ఇంకా బిఎస్ ప్రకాశరావు, జగన్మోహన్, విజయ్‌కుమార్, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

ఫ్యాపో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏప్రిల్ 19న న మచిలీపట్నం లోని పదవతరగతి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం అయిన సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్‌లో ఫ్యాప్టో కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో లంచ్‌అవర్ డిమాన్‌స్ట్రేషన్ నిర్వహించబడినది.

యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొడ్డునాగేశ్వరరావు, ఫ్యాప్టో కో-చైర్మన్ పి.బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ పాండురంగ ప్రసాద్ పాల్గొని ప్రభుత్వం చేస్తున్న క్లస్టర్ స్కూల్ విధానాన్ని నిలిపివేయాలని, పండిట్ పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని, సక్సెస్ పాఠశాలల్లో

పూర్తిస్థాయి సబ్జెక్ట్ ప్యాట్రన్ ఇవ్వాలని, వేసవిసెలవుల్లో బదిలీలు మరియు హేతుబద్ధీకరణ చేపట్టాలని వివిధ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్.పి.మనోహర్ కుమార్, జిల్లా కార్యదర్శులు లెనిన్‌బాబు, అగస్టీన్, ఫ్యాప్టోలో భాగస్వామ్య సంఘాలనేతలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

**స్పాట్ వాల్యుయేషన్‌ను అడ్డుకున్న ఫ్యాప్టో**

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) పిలుపుమేరకు గుంటూరులోని 10వ తరగతి పరీక్షల ప్రశ్నా పత్రాల మూల్యాంకనా కేంద్రం వద్ద ఏప్రిల్ 19న నిరసన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. స్పాట్ వాల్యుయేషన్ ప్రారంభానికి ముందే జిల్లా ఫ్యాప్టో నాయకత్వం నిరసన కార్యక్రమం చేపట్టడంతో స్పాట్ వాల్యుయేషన్ ఆలస్యంగా ప్రారంభమయింది. స్పాట్‌కు హాజరయిన ఉపాధ్యాయులు అందరూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, టీచర్ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, ఫ్యాప్టో రాష్ట్ర కో-చైర్మన్ పి.బాబురెడ్డి, ఎస్‌టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.జోసెఫ్ సుధీర్‌బాబు పాల్గొని మాట్లాడుతూ క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు నిలిపివేసి ఆయా పాఠశాలలను కామన్ స్కూళ్ళుగా మార్చాలని, పిఆర్‌సి జిఓలు వెంటనే విడుదల చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు 010 హెడ్‌పద్దుకింద జీతాలు ఇవ్వాలని, పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, ఖాళీగా వున్న ఎంఇఓ, డివైఇఓ పోస్టులు భర్తీ చేయాలని, బదిలీల ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యల సాధన కొరకు నిరంతరం పోరాటం చేస్తూ ఉపాధ్యాయులకు అండగా ఉంటామని తెలిపిపారు.

ఈ నిరసన కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఎన్.కుమార్‌రాజా, పి.ఐ.పాల్‌రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సిహెచ్.పద్మావతి, ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.వి.జగదీష్, బిఇడి టీచర్స్ అసోసియేషన్ నాయకులు జి.శౌరిరాయలు, ఎస్‌టియు నాయకులు కె.బెనహర్‌బాబు, కె.మరియదాసు, శ్రీనివాసరావు, ఆర్‌యుపిపి నాయకులు ఆర్.బ్రహ్మయ్య, ఏపిటిఎఫ్ (257) నాయకులు నేతాంజనేయప్రసాద్, డి.రాజేంద్రప్రసాద్, పిఇటి శాఖ పక్షాన కె.నాగభూషణం, ఏపిటిఎఫ్ (1938) పక్షాన ఎం.దేవదానబాబు, జె.విజయనంద్, బిటిఎ పక్షాన సుధాకర్, డిటిఎ నాయకులు కె.లూర్దురెడ్డి, సోషల్ వెల్ఫేర్ టీచర్స్ శాఖ నాయకులు ఎన్.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

**ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి**

ఫ్యాప్టో పిలుపుమేరకు కడపలో ఏప్రిల్ 19న స్పాట్ కేంద్రంలో భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫ్యాప్టో కో-కన్వీనర్ జివి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారం కాకపోవడంతో, మండల విద్యాశాఖాధికారి పోస్టులు, ఉప విద్యాశాఖాధికారి పోస్టులు, డైట్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఉన్నత పాఠశాలల్లో పండిట్, పిఇటి పోస్టులు అప్‌గ్రేడేషన్ సమస్య పరిష్కారం చేయకపోవటం తగదన్నారు.

ఏపిటిఎఫ్ శ్యాంసుందర్ రెడ్డి, యుటియఫ్ లక్ష్మిరాజ, ఎస్‌టియు జయరామయ్య మాట్లాడుతూ క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేయటానికి కుట్రలో భాగమే ఈ క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు అన్నారు. “పిఆర్‌సి జిఓలను వెంటనే విడుదల చేయాలి. స్పెషల్ టీచర్ల కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి” అని డిమాండ్ చేశారు.

హెచ్‌ఎంఏ రామసుబ్బరాజు, డిటిఎఫ్ రాజయ్య, ఆర్‌యుపిపి నరసింహారెడ్డి, పిఇటిఏ ప్రవీణ్, ఎస్‌సిఎస్‌టియుఎస్ శివార్జున, ఆర్‌యుటిఏ హిదయతుల్లా తదితరులు పాల్గొన్నారు. ఎస్‌యుటిఏ ఇక్బాల్ మాట్లాడుతూ 10వ తరగతి ఇన్విజిలేషన్, స్పాట్ రెమ్యూనరేషన్ పెంచాలి, జిఓ 302 పునరుద్ధరించి జెఎల్ ప్రమోషన్స్ ఇవ్వాలి. పదవీ విరమణ వయస్సు 60 సం॥ల పెంపు అందరికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

కవిత

## ఓ అంబేద్కరా!

– కర్రి రమేష్, కలిగిరి(మం), నెల్లూరు జిల్లా

ఆ ఆ ఆ ...
ఓ అంబేద్కరా – దళితుల దేవరా
ఇవిగో జోహారులు అందుకోవా...!! ఓ అంబేద్కరా!
నిన్ను నాడు కుల వివక్ష కృంగదీసే
అంటరాని వారివంటూ అణచివేసే ఆ –ఆ
ఈ కుల రక్కసీ నిను బాధించగా ॥2॥
ఇలపై పేదలకై పోరినావా ॥ఓ అంబేద్కరా॥
దోసిళ్లలో నీరుపోసి దూరముంచా
గుడిలోనికి రావద్దని తోచివేయగా
కుల నిర్మూలనే ఆశయ సాధనై ॥2॥
ఇలపై దేవునిలా నిలిచిపోతివా ॥ఓ అంబేద్కరా॥
ఉమ్మి కూడా భూమిపైన వేయరాదనీ
మన అడుగు జాడల్లో కూడ నడవరాదనీ
మూతికి ముంతనూ ముడ్డికి ఆకునూ ॥2॥
భువిపై మనకు కట్టి తరిమి వేయగా ॥ఓ అంబేద్కరా॥
రాజ్యాంగ రచన చేసి మేలుకోరి
రిజర్వేషనేమొ తెచ్చి వరములిచ్చీ
జాతికి జ్యోతిగా నీవే నిలువగా
బడుగుల బ్రతుకువైతే ధన్యమాయే ॥ఓ అంబేద్కరా॥
భీమభాయి రామోజా పుత్రుడైతివి
పేదవాళ్ళ హృదయాలకు మిత్రుడైతివి
మనిషిని మనిషిగా చూడాలంటివి ॥2॥
మానవత్వమంటే ఏమో తెలియజేస్తివి ॥ఓ అంబేద్కరా॥

# ఎమ్మెల్సీ రాము సూర్యారావు అభినందన సభలు

**తూర్పుగోదావరి జిల్లా**

ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో అసాధారణ విజయం సాధించిన రాము సూర్యారావు విజయోత్సవసభ జిల్లా స్థాయిలో ఏప్రిల్ 28న కాకినాడ పిఆర్ ప్రభుత్వ కళాశాలలో రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. తన అధ్యక్షోపన్యాసంలో ఈ విజయాన్ని నిజాయితీగా ఓటు చేసిన ఉపాధ్యాయ, అధ్యాపక, వైద్యులు, ప్రొఫెసర్లకు అంకితమిస్తామన్నారు. ఈ ఎన్నికలలో రాము సూర్యారావు విజయం సాధించడం ద్వారా సమాజంలో ఉపాధ్యాయుల గౌరవం మరింత పెరిగిందన్నారు.

ఎస్‌టిఎఫ్ఐ జాతీయ నాయకులు ఎన్.నారాయణ మాట్లాడుతూ యుటియఫ్ పురిటిగడ్డలో టీచర్ ఎమ్మెల్సీ గెలుపు మొత్తం రాష్ట్రానికే స్ఫూర్తినిచ్చేదని అన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డా॥చెలికాని స్టాలిన్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో విజయం ప్రజాస్వామ్య శక్తులలో ఆశలు రేకెత్తించిందన్నారు. లోక్ సత్తా నాయకులు గోపాలకృష్ణ మాట్లాడుతూ నిజాయితీగా ఎన్నికల బరిలోకి దిగిన యుటియఫ్‌ను అభినందించాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల కార్యకర్తల అవిశ్రాంత కృషి వల్ల కోట్లు ఖర్చు చేసిన కార్పోరేట్లు ఎన్నికలలో గల్లంత య్యారన్నారు. టీచర్ ఎమ్మెల్సీగా గెలిచిన రాము సూర్యారావు మాట్లాడుతూ కేవలం సేవారంగానికేగాక ఉద్యమాలకు కూడా ఊతం ఇస్తానని, ప్రభుత్వ విద్యారంగానికి, ఉపాధ్యాయులకు అండగా ఉంటానని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కచ్చా జార్జివిక్టర్, సిపిఎం నాయకులు దడాల సుబ్బారావు, దువ్వా శేషబాబ్జీ, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు మాణిక్యం, ప్రభాకర్, ఎంఎస్ఎన్ చారిటీస్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ గాంధీ, ఏపి రెసిడెన్షియల్ నాయకులు రామారావు, పిఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ యం.సత్యనారాయణ, జెవివి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్, జిల్లా ప్రిన్సిపాల్స్ సంఘం మాజీ అధ్యక్షులు పాకా చంద్రరావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జయప్రభ, పశ్చిమ గోదావరిజిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌కె సాబ్జీ, తూర్పుగోదావరి జిల్లా మహిళా కార్యదర్శి ఎం.విజయగౌరి తదితరులు ప్రసంగించారు.

తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు ఆహ్వానం పలికిన ఈ సమావేశానికి ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావుకి మరియు సీనియర్ నాయకులు ఎన్.నారాయణకి అభినందన కార్యక్రమం జరిగింది. జిల్లాలో విజయోత్సవ సభలు పెద్దాపురం, రామచంద్రపురం, మండపేట, రావులపాలెం, అమలాపురం, రాజోలు, తుని కేంద్రాలలో నిర్వహించబడ్డాయి.

**రాజోలు:** తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి, మలికిపురం, రాజోలు, మామిడికుదురు, పి.గన్నవరం మండలశాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న జిల్లా ప్రజాపరిషత్ బాలికోన్నత పాఠశాల రాజోలునందు ఎమ్మెల్సీ రాము సూర్యారావు విజయోత్సవ సభ నిర్వహించబడినది. సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా యుటియఫ్ అసోసియేట్ అధ్యక్షులు నల్లి విశ్వనాథం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ రాము సూర్యారావు, తూర్పుగోదావరి జిల్లా యుటియఫ్ ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బేతినీడి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సురేష్‌కుమార్, సఖినేటిపల్లి మండల శాఖ అధ్యక్షులు రామ సత్యనారాయణ, మలికిపురం మండలశాఖ అధ్యక్షులు బిఎస్‌బి సుబ్రహ్మణ్యం, రాజోలు మండల శాఖ అధ్యక్షులు ఎం.నరసింహారావు, మామిడికుదురు మండల శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, పి.గన్నవరం మండలశాఖ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు పలు జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు హాజరైనారు. రాజోలు మండలశాఖ ప్రధానకార్యదర్శి అడబాల కాశీవిశ్వేశ్వరరావు స్వాగతం పలుకగా అధ్యక్షుని తొలి పలుకులతో సభ ప్రారంభమైంది. రాము సూర్యారావు విజయాన్ని అందరూ అభినందించారు. విజయానికి యుటియఫ్ కార్యకర్తల కృషిని అందరూ అభినందించారు. రాము సూర్యారావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుతానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల వృత్తిపరమైన సమస్యలు, విద్యారంగంలోని సమస్యలపై శాసనమండలిలో మాట్లాడతానని వివరించారు. అన్ని మండల శాఖలు మరియు ఉపాధ్యాయులు రాము సూర్యారావుకి అభినందనలు తెలియజేశారు.

**అమలాపురం :** ఏప్రిల్ 12న పిడిఎఫ్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు అభినందన సభ అమలాపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో అమలాపురం పట్టణం, అమలాపురం, అంబాజీపేట, అల్లవరం, అయినవిల్లి, ఉప్పలగుప్తం మండలాలకు చెందిన సుమారు 400మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన అభినందన సభలో యుటియఫ్ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ సూర్యారావు విజయం ఉపాధ్యాయులందరి విజయంగా అభివర్ణించారు. జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్పొరేట్లను మట్టి కరిపించిన సూర్యారావు విజయంలో పాలుపంచుకున్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జిల్లా కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరరావు, జె. సత్యనారాయణ, పి.వెంకటేశ్వరరావు, కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వివి సత్యనారాయణ, అధ్యాపకులు బాలాస్వామి, సూరిబాబు, దయాసాగర్‌బాబు, నడింపల్లి సత్యనారాయణరాజు, మండలాలకు చెందిన యుటియఫ్ బాధ్యులు బిబిఆర్ ప్రసాద్, ఎ.రత్నాజీ, అప్పారి త్రిమూర్తులు, యు.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, జి.బంగార్రాజు, జివి రమణ, పి.శ్రీనివాసరావు, పెన్నాడ శ్రీనివాసరావు, జె.సాల్మన్‌రాజు, పిఎస్ శిరోమణి, కె.వెంకటేశ్వర్లు మరియు సీనియర్ నాయకులు, సూర్యారావు అభిమానులు పాల్గొన్నారు.

**ముమ్మిడివరం :** నిర్వీర్యమవుతున్న విద్యారంగాన్ని పునర్వ్యవస్థీకరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు పేర్కొన్నారు. ముమ్మిడివరంలో శ్రీకృష్ణ దేవరాయ కాపు కళ్యాణమండపంలో ఆయనకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ఉన్నత విద్యారంగం నిర్వీర్యమైందన్నారు. విద్యారంగాన్ని కాపాడుకొనేందుకు యుటియఫ్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామన్నారు. తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, భవిష్యత్‌లో ఉపాధ్యాయ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ జార్జివిక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ దిగ్గజాలను ఓడించి రాము సూర్యారావు గెలవడం ఉపాధ్యాయుల విజయంగా అభివర్ణించారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జి.చిన్నారావు, రెడ్డి వీరాస్వామి, డివి రామయ్య, పి.కామేశ్వరరావు,

టి.దుర్గాప్రసాద్, ఎన్.సూర్యభాస్కరం, ఆర్.అప్పలస్వామి, శ్రీనుబాబు, పిటిబివి వర్మ పాల్గొన్నారు.

**ఏలేశ్వరం:** ఏప్రిల్ 15న ఎమ్మెల్సీ రాము సూర్యారావు ఏలేశ్వరం మండలంలోని ఉన్నత పాఠశాలలు పర్యటించారు. వారితోపాటు జిల్లా కార్యదర్శి టిజి వాషింగ్టన్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.సూర్య నారాయణ, సీనియర్ కార్యకర్త మతికాని రాంబాబు పాల్గొన్నారు. మండల ఉపాధ్యాయులు అందరూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అన్ని పాఠశాలల్లో సూర్యారావుని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల శాఖ బాధ్యులు మరియు యుటియఫ్ కోశాధికారి ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

స్థానిక ఎంఆర్‌సినందు జరిగిన జి.సత్యనారాయణ మాస్టారు సంతాప సభలో ఆర్ఎస్ఆర్ మాస్టార్, టిజి వాషింగ్టన్, ప్రసాద్‌బాబు, మతికాని రాంబాబుతోపాటు మండల విద్యాశాఖాధికారి బి.అబ్బాయి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆర్ఎస్ఆర్‌చే మరణించిన మాస్టార్ యొక్క కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ పథకంకు 1,50,000/-లు చెక్కును అందించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు, యుటియఫ్ మండల యూనిట్ జి.సత్యనారాయణ యొక్క కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తదుపరి ఏలేశ్వరంలో ఆర్ఎస్ఆర్ మాస్టార్ యొక్క విజయోత్సవ సభను నిర్వహించుట జరిగింది. సభలో ఆర్ఎస్ఆర్‌కి ఘన సన్మానం చేశారు. ఆర్ఎస్ఆర్ మాట్లాడుతూ "నేను మీ మనిషిని, మీ సమస్యలపై ఎప్పుడూ పోరాడతాను, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడటానికి కృషి చేస్తానని" అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల యూనిట్ అధ్యక్షులు ఏబివి ప్రసాద్, ప్రధానకార్యదర్శి జె.సోమరాజు, గౌరవాధ్యక్షులు ఎస్.గణపతిరావు, అసోసియేట్ ఎంవివిఎస్ గిరిశ్వరరావు, ట్రెజరర్ ఆదివిష్ణు, పిడబ్ల్యుఎస్ సెక్రటరీ పి.గంగాధరరావు దొర తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

**చింతలపూడి :** ఏప్రిల్ 14న ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు అభినందన సభ యుటియఫ్ చింతల పూడి డివిజన్ – చింతలపూడి, టి.నరసాపురం, లింగపాలెం మరియు కామవరపు కోట (మం) శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, చింతలపూడి ఆవరణలో ఘనంగా జరిగింది. యుటియఫ్ డివిజన్ కమిటీ కన్వీనర్ పూరేటి శ్రీనివాసరావు అధ్యక్షతన, పూరేటి విజయానంద్ ఐపిఎస్, కేరళ రాష్ట్ర అడిషనల్ డిజిపి పివి నరసింహా రావు, యుటియఫ్ జిల్లా కోశాధికారి ముఖ్య అతిథులుగా హాజరైనారు. సభలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి వైస్ ప్రిన్సిపాల్ జే.నాగేశ్వర రావు, గురుకుల ఆశ్రమ పాఠశాల, నాగిరెడ్డిగూడెం ప్రిన్సిపాల్ దుర్గా భవాని, తాలూకా ఎన్‌జిఓ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్రార్ హుస్సేన్, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పి.పాండురంగారావు, ఆరెస్సార్ మాస్టారి శిష్యుల ప్రతినిధి కొండపల్లి కుటుంబరావు, రైతు సంఘం నాయకులు ఎంవి అప్పారావు, జే సూరారెడ్డి, షేక్ బీబీ, టి.నరసా పురం యుటియఫ్ నాయకులు కాకర్ల సతస్యనారాయణ, గుడి లక్ష్మణరావు, కామవరపు కోట యుటియఫ్ నాయకులు రామ్‌కుమార్, పాల్, లింగపాలెం యుటియఫ్ నాయకులు చలపతిరావు, లక్ష్మణుడు, ధనంజయరావులు వేదికను అలంకరించి ప్రసంగించారు. నాలుగు మండలాల యుటియఫ్ కార్యకర్తలు వందల సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు.

**ఆర్ఎస్ఆర్‌కు అభినందనలు తెలిపిన జూనియర్ లెక్చరర్స్ సంఘం**

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన రాము సూర్యారావుకి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ సంఘం పశ్చిమగోదావరి జిల్లాశాఖ అధ్యక్షులు జి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యదర్శి అయినర్తి మురళీకృష్ణ అభినందనలు తెలియజేశారు. ఆర్ఎస్ఆర్ గెలుపు అధ్యాపకుల గెలుపుగా అభివర్ణించారు.

సూర్యారావుకి ఓటువేసి గెలిపించిన అధ్యాపకులకు, ఉపాధ్యాయు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు జి.ప్రభాకర్, పి.కౌముది, ఆర్.కిషోర్, కె.రజని, బి. నారాయణరావు, ఎ.రాజ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ, అధ్యాపకులు ప్రలోభాలకు లొంగకుండా ఒక మంచి వ్యక్తి రాము సూర్యారావు ఉపాధ్యాయ శాసనమండలికి ఎన్నుకొన్నారని మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. పిడిఎఫ్ శాసనమండలి సభ్యు డుగా ఎన్నికైన సూర్యారావు అభినందన సభకు లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ఈ సభలో పలు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు, పెన్షనర్స్ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తాడికొండ మాజీ సమితి అధ్యక్షులు మల్లెల శ్రీనాథ్ చౌదరి మాట్లాడుతూ నీతి, నిజాయితీలతో ఆయా జిల్లాల ఉపాధ్యాయులు సూర్యారావుని గెలిపిం చారని, ఇక్కడి ఉపాధ్యాయులు కూడ అలా ఉండాలని తాను కోరుకున్నా నని అన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పోటీచేసిన వారిని గెలిపించుటలో యుటియఫ్‌తోపాటు అనేక సంఘాలు కృషి చేశాయని వారికి అభినందనలు తెలిపారు.

పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, ఉపాధి అంశాలు ఎక్కడయితే ఉంటాయో ఆ సమాజాలు అభివృద్ధి దిశలో ఉంటాయని, పిడిఎఫ్‌గా ఆ విషయాలపై దృష్టి సారించి పోరాటాలకు అండదండలందిస్తామని తెలిపారు. సిఆర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు సంపదరావు మాట్లాడుతూ నిరాడంబరుడు, నిస్వార్థపరుడు, వేలాదిమందిని తన సొంత సొమ్ముతో చదివించిన సూర్యారావుని గెలిపించుకోవడం సంతోషమని అన్నారు.

రాము సూర్యారావు మాట్లాడుతూ ఈ ఆరు సంవత్సరాలు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, వారి పోరాటాలకు అండదండగా ఉంటానని, శాసన మండలిలో ఉపాధ్యాయుల వాణిని వినిపిస్తానని తెలిపారు. ఎమ్మెల్సీగా పోటీ చేయడానికి నన్ను ప్రోత్సహించిన కెఎస్ లక్ష్మణరావుకి ధన్యవాదములు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, జూనియర్ కళాశాల అధ్యాపక సంఘ నాయకులు కైలాష్‌నాథ్, ఆప్టా నాయకులు పి.వెంకట రత్నం, గురుకుల పాఠశాలల సంఘం నాయకులు మధుసూధనరావు, పెన్షనర్ సంఘం నాయకులు సోమేశ్వరరావు, పిఇటిల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నాగేశ్వరరావు, సీనియర్ సిటిజన్ నాయకులు తిరుపతయ్య, మోడల్‌స్కూల్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ, యుటియఫ్ జిల్లా ఉపాధ్యక్షులు టి.వినోద, విజయసారథి, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా ఆఫీస్ బేరర్స్, యుటియఫ్ సీనియర్ నాయకులు కె.జోజయ్య, వి.విశ్వనాథం, జి.ప్రభుదాస్, ఎన్.తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**సమగ్ర ఆర్థిక విధానం (CFMS) ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Finance Department – Comprehensive Financial Management System (CFMS) –Instructions to furnish Data and administrative hierarchies and implementation of budget distribution through CFMS– Orders – Issued.

**FINANCE (OP.II-CFMS) DEPARTMENT**

**G.O.MS.No. 45 Dated:21.04.2015**

**Read the following:**

**ORDER:**

The Government is in the process of operationalizing Comprehensive FinancialManagement System (CFMS) in order to establish state-of-the art IT applications foreffective public financial management. It will provide seamless and dynamic interface withall stakeholders and facilitate real-time resources management, both financial and human.It will fundamentally change the way government manages its public finances with real time management of funds. CFMS uses the Commercial off-the-Shelf (COTS) based SAP platform forcomplete integration of all activities like Budget, Expenditure, HRMS, Revenue,Accounts, Ways & Means and Debt management.

2. The Government hasselected the following three modules for the first phase roll out of CFMS:
   - Human Resource Management –Leave and loan approvals and payments; payroll and Employee Self Service
   - Budget distribution and Control – budget distribution till the lastfunctional/operational unit
   - Expenditure Management – Non-works – expenditure proposals and sanctions, bill processing and bill payments

3. The prerequisites for roll out include putting in place the relevant master and other basic data besides capturing the administrative and financial decision hierarchies. The matter was discussed in the Secretaries conference as well as in the Heads of Departments (HoDs) conference on 10th April, 2015 and it has been decided that the date for state-wide roll out of the CFMS would be the 1st of July, 2015. In the meantime the above mentioned prerequisites need to be fulfilled for which the Secretariat Department / HoDsshall take proactive measures for successful data capture and eventual roll out.

4. In this context the Government hereby direct all the Heads of Departments of all Government departments and District Collectors to ensure the following for well-coordinated implementation of CFMS:

a. Constitution of a dedicated team (CFMS Implementation Team)headed by a senior officer not below the rank of Deputy Secretary to the Government, in case of a Secretariat Department or a Joint Director/Joint Commissioner in case of Heads of Departments, who shall be empowered to report only to the Principal Secretary/ Secretary to Government/Head of the Department, as the case may be on implementation issues.

b. Constitution of district level teams by each department for overseeing project implementation within the district. These teams shall report to the District Collector on the progress of data capture.

c. The CFMS team of a department with the help of the district teams shall map out the offices in the departmental organization chart to the last mile including those offices which do not have DDOs.Only such detailed mapping would facilitate budget preparation and distribution to each and every functional unit of the department, which is an important objective of CFMS implementation.

d. All the DDOs are assigned the task of entry and/or validation of data relating to the employees, hierarchies and workflow for all employees/ offices linked to them. To facilitatethis “DDO Self registration process” has been incorporated on the CFMS Portal the detailed procedure is indicated in the Annexure to this order. The DDO shall complete the data entry/validation process using the new User ID created in the DDO Self registration process.

e. The data available in the Treasury “Integrated Management of Pay and Accounts and Treasuries department” (IMPACT) package and other information collected and available with the Finance Department has already been uploaded into the CFMS system to facilitate the data capture process. Detailed instructions for data entry/validation are indicated in the annexure.

f. To further facilitate the process the Finance Department will hold trainings in the video conference mode for the benefit of departmental users across the state on dates to be informed in due course.User manuals, video tutorials and helpline numbers for the support are made available on the CFMS portal for the benefit of the users.

g. The DDO has to print the validated data and get approval of the Heads of Offices and send a copy to the Treasury/PAO concerned and one copy to the HoD concerned.

h. The expenditure module will be operationalized for all the departments by 1st July, 2015. Thereforeall the HoDs shall, immediately after completion of data entry including the hierarchy, distribute budget to all the Heads of District offices of the departments (SCOs) and thereafter the District Heads of the departments shall further distribute to all functional units under their jurisdiction.

i. The expenditure module requires that the financial delegations are defined in the CFMS for all the departments. Departments are requested to submit proposals for inclusion of items of expenditure not covered by the GOs in vogue with a view to bring the list up to date. The values for the items of expenditure in the delegations were also defined atleast 15 years ago and need to be revised to make them more realistic. Also for routine items of expenditure like electricity bills and rents, departments are requested to recommend norms for adequate budgeting. These proposals may reach the Finance Department by 30th April, 2015.

j. CFMS envisages enhanced security of operations and information. In the first phase of roll out, all authorizing officers in the approval hierarchies would have Aadhar based biometric authentication facility.Necessary instruction in this regard will be issued in the due course in consultation with the IT&C Department.

k. As the implementation of 10th PRC recommendation is to be done through CFMS, the HoDsshall ensure completion of data entry/validation through the data capture module by 30th April, 2015. It shall be ensured that the data from 01.07.2013 required for pay fixations in 10th Pay Revision Commission be taken from the service registers of the employees.They shall send a completion report in this regard to the administrative department concerned by 5th May, 2015

l. For any clarification on matters contained in this GO, the following officials of the Finance Department may be approached:

i) Ms. Hema Munivenkatappa, IA&AS Special Secretary
ii) Sri. K.N. Malleswara Rao, Joint Secretary
iii) CFMS PMU team

5. If any difficulty is experienced in uploading the data, the same may be brought to the notice of the Treasury Officers/PAO concerned and also the following CFMS team memberswho will make necessary arrangements for uploading of data by the DDOs.

| S.No. | Name | Phone number | email address |
|---|---|---|---|
| 1. | M. Madhuri | 9951574888 | mmuddana@deloitte.com |
| 2. | G. Chaitanya | 8142567304 | chaitanyag@deloitte.com |
| 3. | Arvind Kumar | 8341462838 | arvind.p@niit-tech.com |
| 4. | Nageswara Rao | 7032929314 | vvs.7.gamini@niit-tech.com |
| 5. | Kranthi | 7032929312 | kranthi.7.madishetty@niit-tech.com |

6. The Director of Treasuries & Accounts,A.P,The Director of Works and Accounts A.P, and Pay and Accounts Officer, A.P, Hyderabadshallliaise with the HODs, Deputy Directors and Pay and Accounts Officersconcerned and use the resources at their disposal to ensure that the data capture by the DDOs is carried out smoothly.

7. The District Collectors with the help of the District heads of Departments shall ensure that the data capture and validation by all the functional units of all the departments in their respective district is completed before the due dates in the para No.6 above.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**Dr. P.V. RAMESH**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT (R&E)

***

ANNEXURE to G.O.MS.No. 45: **FINANCE (OP.II-CFMS) DEPARTMENT, dt.21.04.2015**

**Instructions to the Drawing and Disbursing Officers**

1. The DDOs have to login to the website "**http://cfms.apfinance.gov.in**" by usingtheir existing log-in ID (DDO code) issued by the Director of Treasuries and Accounts (DTA) using the default password "ddocode@1" (e.g. for DDO code 10102345 the password would be "10102345@1").
2. After the first login the DDO has to select his details from the employees list available under his login for automatic generation of user id in CFMS within four hours.
3. After generation of user id in CFMS, DDO has to login with the new user id using the default password employee number followed by date of birth in ddmm format. For eg if the employee number is 12345 and the DoB is 16th of July the password will be 123451607. DDO has to change the password and set a new password. The system has been designed to provide for change of password by the DDOs. They may remember the password and should not disclose toanyone to maintain integrity in dataentry. The DDOs will be held responsiblefor any errors in dataentry if any passwords are misused or the data is enteredwithout the knowledge of the DDOs.
4. After setting the new password, the DDO has to first enter/validate the details of his own office and the details of the subordinate offices if any and also the details of the next higher office to which the unit office in which the DDO works will report.
5. After finishing the entry of the above data, the DDO has to go through the user manual available on the website for a better understanding of all the fields of different screens intended to capture the data of different modules in CFMS. 6. After go through the user manual, the following have to be entered by the DDO:

| S. No. | Name of the Task | Details of the Task |
|---|---|---|
| a. | Cadre strength | Providing the details of Sanc tioned strength and working strength for each post under Regular employees. |
| b. | Assign employees | Validation of list of employees working in DDO office and in the subordinate offices for whom he /she is acting as DDO. |
| c. | Create sections | Creation of sections available in the DDO office and in the subordinate offices for whom he /she is acting as DDO*. |
| d. | Assign posts to sections | Mapping of all posts to the relevant sections |
| e. | Leave approval hierarchy | Creation of workflow for recommendation and sanction of all types of leaves. |
| f. | Leave balances | Entering the leave balances as on 18th April 2015 for all leave types for all employees. |
| g. | Loan approval hierarchy | Creation of workflow for recommendation and sanction of all types of loans. |

| | | |
|---|---|---|
| h. | Loan balances | Entering the outstanding balances (as on 1st April 2015, i.e. before the submission of pay bill for 1st April 2015) for all types of loans for all employees. |
| i. | PRC details | Details of pay scale, EoL, Suspension etc. |

* - whereas the sections in his own office are to be created with their existing names, subordinate offices located at other places, the letter "SFU"followed by the station in which it is located shall be entered. (for ex: where MEO,Movva is the DDO for an primary/upper primary school and the school is located in Kuchipudi village, The MEO,Movva (DDO) for capturing the school as a subordinate functional office under MEO, Movva (DDO) will create a section with the name "SFU" Kuchipudi)

7. The DDO has to verify the details of employees available in his login and authenticate the data tobe uploaded. After entry of the details in CFMS, he should save the details in each screen. After completion of the data entry the DDO has to take a printout through theCFMS and duly signed and submit to HOO for verification and countersign it duly verifying with the relevant office orders, Service Registers etc. Then DDO can submit the details in CFMS by using the option "final submit". The copies of countersigned forms have to be submitted to the Treasury Officer/PAO along with the pay bill. With a copy marking to HoDs
8. DDOsshall complete the above within 10 working days, in any case not laterthan 30.04.2015.

***

## రివైజ్డ్ పే స్కేల్స్-2015 ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

**PUBLIC SERVICES – Revised Pay Scales 2015 – Orders – Issued.**

**FINANCE (HRM.V-PC) DEPARTMENT**

**G.O.Ms.No.46** **Dated: 30-04-2015.**

**Read the following:**

1. G.O.Ms.No.95, G.A (Spl. A) Department, dated 28.02.2013.
2. G.O.Ms.No.294, Fin. (PC.I) Department, dated 26.10.2013.
3. G.O.Ms.No.10, Fin.(PC.I) Department, dated 06.01.2014.
4. G.O.Ms.No.4050, GA (Cabinet) Dept, dated 15.12.2014.

* * *

**ORDER:**

In the order first read above, the Government constituted the Tenth Pay Revision Commission (PRC) to make recommendations on a range of issues relating to effective management of public servants' services, especially the pay and allowances, that were summarized in the terms of reference (TOR) of the commission.

2. The Pay Revision Commission submitted its report to the Government on May 29, 2014, and recommended, among others, fixation of pay in the Revised Scales with the following key characteristics:
   i) merge the Dearness Allowance (DA) existing on July 01, 2013, i.e., 63.344% sanctioned in the Government order second read above;
   ii) revised Master Scale of Rs.13000-390-14170-430-15460-470-16870-510-18400-550-20050-590-21820-640-23740-700-25840-760-28120-820-30580-880-33220-950-36070-1030-39160-1110-42490-1190-46060-1270-49870-1360-53950-1460-58330-1560-63010-1660-67990-1760-73270-1880-78910-2020-84970-2160-91450-2330-100770-2520-110850;
   iii) retain 32 grades which are segments of the revised Master Scale; and
   iv) fitment benefit of 29% of the basic pay for fixing pay in the Revised Scales of Pay.
3. The Government, in order fourth read above, appointed a Group of Ministers to hold consultations with the service associations. Accordingly, the Group of Ministers held extensive consultations with the service associations submitted its deliberations to the Government.
4. The Government, after due consideration of the submissions of the Chairman and other office bearers of the Joint Action Committee of Employees, Teachers, Workers and Pensioners of Andhra Pradesh, and the Chairman and other office bearers of the Andhra Pradesh Secretariat Employees Co-Ordination Committee, and a view to promote the welfare of the employees and to reinforce their commitment to the development of the new State of Andhra Pradesh, has agreed for a grant of:

*"A **fitment** of **43%** of the Basic pay would be given for fixing the pay in the Revised Scales of Pay 2015, as against 29% recommended by the Tenth Pay Revision Commission. The Dearness Allowance of **63.344%** as on **01.07.2013** would be merged in the pay as recommended by the Pay Revision Commission;*

*The Revised Scales of Pay will be implemented notionally from 01.07.2013 with monetary benefit from **02.06.2014**; The benefit of the Revised Scales of Pay, 2015 would be paid in cash starting from the **salary** for the month of **April 2015**.*

5. The Government hereby orders that the following Revised Scales of Pay, 2015 shall apply to:
   i) Employees of the State Government;
   ii) Employees of the Local Bodies and Aided Institutions including Aided Polytechnics, who are in receipt of pay in regular pay scale in the Scales of Pay of 2010; and
   iii) The Work-charged establishment in receipt of pay in a regular pay scale in the Scales of Pay of 2010.
6. The Government orders that the pay for the employees mentioned at para-5 above shall be fixed in the Revised Scales of Pay 2015 with due attention to the following:
   i) The Revised Master scale shall be: Rs.13000-390-14170-430-15460-470-16870- 510-18400-550-20050-590-21820-640-23740-700-25840-760-28120-820-30580- 880-33220-950-36070-1030-39160-1110-42490-1190-46060-1270-49870-1360-53950-1460-58330-1560-63010-1660-67990-1760-73270-1880-78910-2020-84970-2160-91450-2330-100770-2520-110850;
   ii) the Revised Master Scale shall have 32 grades, as they are segments of the revised Master Scale;
   iii) the Revised Scales of Pay shall be as set out in Schedule-I to the Notification appended to this order against each of the corresponding existing pay scales specified therein. These scales shall be common to all employees in various categories except where

specified in the Departmental pay schedule (Schedule-II) appended to the Notification. Holders of posts not included in Schedule-II will be governed by the Revised Scales of Pay corresponding to the present scales as shown in the Schedule-I; and

iv) the request for any further revision of pay scales for the categories already included in the schedule-II shall not be entertained in any case.

7. The Government orders that the pay of the employee in the Revised Scales of Pay, 2015 shall be notionally fixed with effect from 01.07.2013. However, the monetary benefit of the Revised Scales of Pay 2015 shall be allowed with effect from June 02, 2014. The benefit of the Revised Scales of Pay 2015 shall be paid in cash for month of April 2015 onwards. Separate orders will be issued detailing the modality for payment of arrears of salary in Revised Scales of Pay 2015 for the period from 02.06.2014 to 31.03.2015. The Interim Relief (IR) paid from January 01, 2014 to June 01, 2014 shall not be recovered. The Interim Relief paid for the period from June 02, 2014 onwards shall be adjusted from the monetary benefit payable on account of implementation of Revised Scales of Pay 2015. The Interim Relief shall not be included as Pay for the purpose of fixation in the Revised Scales of Pay, 2015.

8. Further Government orders that the Revised Scales of Pay 2015 will not be applicable to the following:

i) The teaching and other staff in Government Colleges, including Medical Colleges, Government Aided Private Colleges who are drawing pay in the Andhra Pradesh Revised UGC/ ICAR/ AICTE Pay Scales;

ii) Officers of the Andhra Pradesh Higher Judicial Service and Andhra Pradesh State Judicial Service who are governed by the First National Judicial Pay Commission and subsequent pay revisions;

iii) Members of All India Services (AIS);

iv) Persons re-employed before July 01, 2013, and are continuing on reemployment beyond that date; and

v) Separate orders will be issued with regard to application of the Revised Scales of Pay 2015 to Officers and Staff of the High Court of the Judicature at Hyderabad for the State of Telangana and for the State of Andhra Pradesh.

9. It is ordered that the employees, who are currently enjoying the benefits of Automatic Advancement Scheme, shall have their pay fixed in the corresponding revised scales of Automatic Advancement grades in accordance with these instructions.

10. Separate orders are being issued for the payment of Dearness Allowance, House Rent Allowance and City Compensatory Allowance in tandem with the Revised Scales of Pay 2015.

11. The Fixation of pay of all eligible employees shall be done and the claims for arrears of pay and arrears in Revised Scales of Pay, 2015 shall be processed through the "Human Resources Management (HRM)", Module of the "Comprehensive Financial Management System (CFMS)".

12. The following Notification shall be published in the Andhra Pradesh Gazette:

**NOTIFICATION**

In exercise of the powers conferred by the proviso to article 309 of the Constitution of India, the Governor of Andhra Pradesh hereby makes the following rules, namely, -

**1. Short title, commencement and application:**

(1) These rules may be called the Andhra Pradesh Revised Scales of Pay Rules, 2015.

(2) They shall be deemed to have come into force on July 01, 2013.

(3) These rules shall apply to all Government employees whether temporary, regular or permanent appointed before the July 01, 2013.

**2. Definitions:**

In these rules, unless the context otherwise requires –

(1) "**Basic pay**" means pay as defined in Rule 9 (21) (a) (i) of the Fundamental Rules.

(2) "**Existing emoluments**" means the aggregate of:

(a) (i) the basic pay including the stagnation increments if any, in the existing scale of pay as on July 01, 2013;

(ii) personal pay sanctioned under Rule 9 (23) (a) of the Fundamental Rules;

(iii) personal pay sanctioned in pursuance of proviso (iii) under rule 6 (b) of the Andhra Pradesh Revised Scales of Pay 2010 to the extent such personal pay has not been absorbed in increases in pay on promotion till the date of entry into the Revised Scales of Pay, 2015.

(b) dearness allowance admissible at the rate which existed on July 01, 2013 appropriate to the basic pay referred to in sub-rule (2) (a) (i);

(3) "**Existing scale of pay**" means the Revised Scales of Pay, 2010;

(4) "**Revised Scales of Pay, 2015**" means the Revised Scales of Pay set out in column (4) in Schedule-I or in column (4) in Schedule-II as the case may be.

**3. Revised Scales of Pay, 2015:**

(1) Except as otherwise provided in sub-rule-(2), the existing scales of pay specified in column (2) of Schedule-I, shall be revised as specified in the corresponding entry in column (4) of the said schedule.

(2) in the case of any post on an existing scale of pay specified in column (2) of Schedule-I, a revised scale of pay other than the revised scale of pay specified in the corresponding entry in column (4) of Schedule-I is specified in column

(4) of Schedule-II, the revised scale of pay so specified in column (4) of Schedule-II shall apply.

**4. Date of Entitlement to the Monetary Benefit:**

No Government employee who enters into the Revised Scales of Pay, 2015 shall be entitled to any monetary benefit for any period prior to June 02, 2014.

**5. Fixation of pay in the Revised Scales of Pay of 2015:**

The pay of an employee in the Revised Scales of Pay, 2015, shall be fixed with effect from July 01, 2013.

**6. Principles of fixation of pay in the Revised Scales of Pay of 2015:**

Notwithstanding anything contained in the Fundamental Rules, the principles which govern the fixation of pay of a Government employee in the relevant pay scale in the Revised Scales of Pay 2015, shall be as follows:

(a) An amount representing Forty three percent (43%) of the Basic Pay referred to in Rule 2(2)(a)(i) above, be

added to the existing emoluments referred to in rule 2 above;

(b) After the existing emoluments are increased as required by clause (a), the pay shall be fixed in the Revised Scales of Pay 2015, at the stage immediately above the existing emoluments.

**Provided that**

(i) if the amount of the existing emoluments increased under clause (a) is less than the minimum of the Revised Scales of Pay, 2015, the pay shall be fixed at the minimum of that scale;

(ii) if the amount of the existing emoluments increased under clause (a) is more than the maximum of the Revised Scales of Pay, 2015, the pay shall be fixed at the maximum of that scale, the difference shall be treated as Personal Pay to be absorbed in future rises in pay. If it could not be absorbed, it shall be paid till the date of cessation of duties.

(c) The short fall if any, in the sum total of pay and other allowances in the Revised Scales of Pay, 2015 compared to the pay and other allowances in the existing scale shall be allowed as Personal Pay to be absorbed in future increases.

(d) (i) A Government employee who is on leave without leave salary on July 01, 2013, is entitled to get the pay fixed with effect from the date of entry into the Revised Scales of Pay, 2015 and he shall be entitled for monetary benefit from the date of assumption of duty or June 02, 2014, whichever is later.

(ii) A Government employee who is under suspension on July 01, 2013, is entitled to get his pay fixed in the Revised Scales of Pay, 2015 from the date of entry into the Revised Scales of Pay, 2015 based on the pay on the date preceding his suspension. However, he shall continue to draw subsistence allowance based on the existing scale of pay. In case of reinstatement after July 01, 2013, the monetary benefit of Revised Scales of Pay 2015, accrues with effect from June 02, 2014 or date of reinstatement whichever is later. His pay in Revised Scales of Pay, 2015 for the period of suspension shall be subject to final outcome of the decision on the period of suspension.

(e) Where an employee is covered by an order of stoppage of increments without cumulative effect on the date of entry into the Revised Scales of Pay 2015, during which the orders imposing the penalty of stoppage of increment is operative, his pay shall be fixed in the following manner:

(i) based on the actual pay drawn by him on the date of entry into the Revised Scales of Pay, 2015; and

(ii) based on the presumptive pay, that is, the pay which he would have drawn on the date of entry into the Revised Scales of Pay, 2015 but for stoppage of the increments. He shall draw the pay as fixed under clause (i) above based on the pay drawn by him on that date of entry into the Revised Scales of Pay, 2015 until the expiry of the period during which the order imposing the penalty of stoppage of increments is operative and the pay as fixed in clause (ii) above on the presumptive pay after the expiry of the period covered by the stoppage of increments.

(f) The principles of fixation of pay laid in this rule shall apply to substantive, officiating and temporary holders of Government posts.

**7. Date of next increment in the Revised Scales of Pay, 2015:**

The next increment of a Government employee whose pay in the Revised Scales of Pay of 2015 is fixed on July 01, 2013 in accordance with the principles specified in rule 6 shall be on the date on which he would have drawn his increment had he continued in the existing scale of pay.

**Provided that-**

(i) in the case of employee whose pay in the Revised Scales of Pay, 2015 is fixed on July 01, 2013 at the same stage as that fixed for another Government employee junior to him in the same cadre, and drawing pay at a lower stage than his pay in the existing scale of pay, prior to that date, the next increment shall be deemed to have accrued on the same date as admissible to his junior, if the date of increment of the junior is earlier;

(ii) in the case of Government employee who has reached maximum of the prerevised scale and has exhausted all the stagnation increments beyond the maximum of the time scale and stagnated for less than one year on July 01, 2013, the next increment shall be allowed on completion of one year from the date on which he has reached that stage;

(iii) in the case of Government employee who has reached maximum of the prerevised scale and has exhausted all the stagnation increments beyond the maximum of the scale and stagnated for more than one year on July 01, 2013, the next increment shall be allowed on July 01, 2013.

**8. Power to remove difficulties:**

